అన్నీ తగాదాలే

భమిడిపాటి కామేశ్వరరావు

తెలుగు-వ్యాకరణం; పద్యం-రాగం; పద్యం-అర్థం; వేషం;
తుక్కుముక్కల హాస్య చిక్కు

రు 1/-

పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

మొదటి ముద్రణం, నవంబరు 1946

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publishers
No. 4210/1946

హెచ్చరిక

కేవలం వినోదం నిమిత్తమైనాసరే, లేక సొమ్ము వసూలు చేసుకునే నిమిత్తమైనాసరే, ఈ ప్రహసనాలలో ఏదైనా సభ్యులెవరు ఆడదలుచిన ప్రతి సంఘం వారున్నూ, ముందుగానే, గ్రంథకర్తకి వ్రాసి లిఖితానుమతి పొందక పోవడం కాపీరైట్ చట్ట ప్రకారం ఒక నేరం గనుక, ఆసంగతి గమనించి లిఖితానుమతి పొంది తరువాతనే ఆడుకోవాలి.

భమిడిపాటి కామేశ్వర రావు
రాజమండ్రి

ఉపోద్ఘాతము

ఇది నాలుగు తగాదాల గురించిన వాదోపవాదములు గలది. 2-9-24 తేదీని, మెట్కాఫ్ వసతిగృహ వార్షికోత్సవ సందర్భంలో మ. రా. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారి అధ్యక్షత క్రింద రాజమండ్రి ఆర్ట్సు కాలేజీలో జరిగిన సభావేశంలో, ఇది ప్రదర్శించడం అయింది.

ఇందులో, పాలగుమ్మి వీరభద్రేశ్వరరావుగారు, బోడపాటి రాజగోపాలరావుగారు, రావూరి చిట్టిసుబ్రహ్మణ్యంగారు, దొడ్డిపట్ల కామేశ్వరరావుగారు, సెక్రటరీ గవరరాజుగారు, మరికొందరూ పాల్గొన్నారు.

అన్నీ తగాదాలే

తెలుగు - వ్యాకరణం

(రత్నశాస్త్రి యిల్లు. ఒకప్రక్క కృష్ణాజినం, రాగిచెంబు వగైరా. మరోపక్క వేప్పున తాళపత్ర గ్రంధాలు. ఒక గ్రంథం చదవడం అప్పుడే ముగించి, శాస్త్రిగారు ఆలోచనలో పడతారు.)

శాస్త్రి—(తనలో) ఏముందీ! వెనకటి కాలం కాదు, వెనకటి కథ గాదు. రోగాలకి మాత్రలు లేవు ఇప్పుడు. గజ్జికురుపేసినా సరే, ప్రతీవాడూ సీసా చీటీ పుచ్చుకుని బయల్దేరుతాడు. తగాదాలు పైసలు చేసుకునే వాళ్ళు లేరు; ప్రతివాడూ వకాల్తీ, దావా, డామేజీ అనేవాడే గాని చదువుల్లో అనుసరం వల్లెవేసే చవట ఎవ్వడూ కనపడ్డు, ప్రతివాడూ బి.ఎ.డి., యమ్.ఎ.డి. అంటూ యింగిలీషు. పోనీ పాఠాల పుస్తకాలు చూద్దాం అంటే, "మంగలి తల గొరుగును" అంటూ మొదట్లోనే క్షురాడికి వపనక్రియ బోధిస్తాయి. శరీరానికి బలంగాని, మనస్సుకి వికాసంగాని, ఆత్మకి శక్తిగాని వెనకటికి మల్లే లేవు. కూరలూ అవీ వెనకే బాగుండేవి. గాళుపులు వెనకేసినవే గొప్పవి. అప్పటి వర్షాలే వర్షాలు. పూర్వపు దీపావళి పండుగలాంటిది ఇటీవల ఒక్కటీ రాలేదు. వెనక చెడుగుడు ఎల్లా ఆడేవారూ! వెనక ఒక్కొక్కడికి ఎన్నెన్ని తెలివితేట లుండేవి! వెనకటి వాళ్ళు తిన్నట్టు ఇప్ప

టి రకాలు తినలేరు. వాళ్ళకి మల్లే నడవలేరు, కష్టపడలేరు, ఆ మాటకొస్తే ఏమీకూడా చెయ్యలేరు. ఆ తిండీ ఆ తిప్పలూ వెళ్ళాయి, ఆ తెలివీ ఆ తేటా నడిచాయి, ఆ నీతి ఆ జాతీ చచ్చాయి! యుగధర్మం! ఒకర్ననవలసిన పనేమిటి! అంతా యిల్లా పాడైపోతుందని పురాణాల్లో స్పష్టంగా వివరంగా రాసేశారు. ఆ రాతప్రకారం జరక్కుండా బ్రహ్మరుద్రులు చేయుగల్రా? అయ్యో! అద్దమైన గడ్డీ కరిచి, సకలమైన అనుభవములున్నూ అయిన మీదట తాము గ్రహించగలిగిన జీవిత విజ్ఞాంతరాలయొక్క రహస్యాలు ఇమిడిఉన్న జ్ఞానవిజ్ఞానాల్ని, అజ్ఞానులైన ఇప్పటివారికి శాశ్వతంగా ఆ దేవభాషలో పూర్వులు ఇచ్చిపోలేదూ! వాళ్ళకావ్యాలు ఇప్పటివారు చూడరుగదా! చదవరుగదా! చదవలేరుగదా! వినరుగదా! వినలేరుగదా! తప్పనిసరిగా వీళ్ళచేత చదివించే విద్యావిధానమేనా లేదుగదా! ఆ నాగరవాక్యాగరం చాలావరకు, నాటకాలంకారాలూ, గణితతర్కాలూ, నిఘంటు వైద్యాలూ కూడా, పద్యమయం గదా! అందు విస్తరింపబడని జ్ఞానభాగమున్నూ ముచ్చటింపబడని విషయమున్నూ ఉండబోవుగదా! వల్లనూ లినన్ని శాస్త్రాలూ విద్యలూ చెరుకుపానకంవంటి ఆ సంస్కృతంలో చిరస్థాయిగా ఆకారం దాల్చి ఉంటూండగా, ఏదో తెలుగంటూ దేవుళ్ళాడతారు కొందరూ! తెలుగులో ఏముందీ? మృత్తిక! తెలుగు వొత్తిపిప్పి, తేలిక— సంస్కృతంయొక్క బరువులో నాలుగోవంతేనా ఉండదు. అందుకనే నేను తెలుగు

పుస్తకం అనేది ఇల్లా చూడలేదు, ఎన్నడూ చూడను. ఇందు లో "బాగున్నా" యంటూన్న గ్రంథాలు, పూర్ణంగా తల్లిభాషలోని కావ్యనాటకాలంకారాలు జిహ్వాగ్రమం దున్నవారివే. తెలుగులో ఉన్న జీవం అంతా ఆ సంస్కృతాందే! తెలుగు రచనలో హాయిగా ఉండేపట్టులని జనం మెచ్చుకొని రొట్టెలు వేస్తూండే ఘట్టాలన్నీ, ఆ సంస్కృత సమాసాలు జటిలంగా ఉన్నవే. కాని, ఆరోజుకారోజు అన్నిటితోపాటు భాషకూడా తగులడి పోతోంది. ప్రతీవాడూ భాషతో కలగచేసుకోడమే. ఈ అచ్చురావడం మరీ ఫుట్టిమునక అయిపోయింది! ప్రతీవాడూ కవే! పాండిత్యం లేదు, పీన్నతలకాయూ లేదు! పాండిత్యం అంటే సంస్కృతంలో అన్నమాట, కడంవి పాండిత్యాలే కావు! ఒక పత్రిక తాలూకు స్వకీయ విలేఖరి ఒక ఆయన్ని ఎవర్నేనా పట్టుకొని పత్రికలో "పండితుడు" అని అచ్చుకొట్టిస్తే, ఆయన ఆక్షణాన్నించి పండితుడుగా మారిపోనా! "తెలుగు పండితుడు" అంటూంటారు, వారు నిజంగా, ఏ కొంతవరకో, సంస్కృత పండితులే. తెలుగులో—అసలు తెలుగేదీ పాండిత్యానికి! ఆపశంగా, ఏదోరాశాం అంటూండడం, హైసరమజ్జా అని అచ్చుపడుతూండడం! అచ్చుకి ఒంపేటప్పుడు, రచన, కాకితానికి ఒకవేపునే వ్రాయాలట. కాని, కొందరు పత్రికలు నడిపేవారు, ఒకవేపున రాసి ఉన్నదైతే చాలు, ఏమిటైనాసరే, అచ్చుకొట్టి పారేస్తారు! ఇక నెన్నిచిత్రాలు! కవిత్వం లేకుండానాటకాలుట, సంగీతంలేకుండా పద్యంట, పద్యంఛందస్సూ లేకుండా కవిత్వంట,

అర్థం తెలియకుండా కవిత్వంట! అయ్యయ్యో! ఏం జెప్పను! కా
ల్చుగు తినేస్తున్నారు, వీళ్ళ మొహం తీర్థానికెళ్ళా! తెలుగువాఙ్మ
యంట, దానికి కొన్ని కొత్తకొత్త అలంకారాలుట. అందు
లో నవలుట—చెవలన్నట్టు! ఇంగ్లీషు చక్కగా కల్పనలుంటా
యుట, సరికొత్తవేడివి ఇప్పటికి కాలుచాళ్ళు, వీళ్ళు ఏం కల్పించినా ఏ
డవగల్రు వీళ్ళ పిండాకూడూ నా సాహిత్యగ్రంథమూనా! ఇదివరకే
సర్వమూ వ్రాయబడి చక్కగా సంస్కృతంలో ఉంటూంటే
ఇహేముంది వ్రాయడానికి! మళ్ళీ వీళ్ళేదో వ్రాస్తూండడం
ఎందుకో నాకు బోధపడలేదు. కొందరు ఆ దివ్యభాషలోంచి
తర్జుమా చేశాం అంటూంటారు, పద్యానికి పద్యం, వచనానికి
వచనం, పుస్తకానికి పుస్తకాన్ని! ధ్వస్తం చెయ్యలేరు. ఆ సార
స్వం చచ్చిపోదుమాయినా రాదు. తెలుగు ముక్కలు వాడిస్తే,
సంస్కృతంలో ఉండే మజా కాస్తా అంతా పూర్తిగా దిగదుట, అం
దుచేత. కొందరు అసలుల్లో సమాసాలు అట్లానే ఉంచి ము,
మ్ము, న్ను, లు లాంటివి చివళ్ళకి తొడిగి తెనుగని పారేస్తారు
అది పద్యం కాకుండా వచనం కాకుండా, తెలుగు కాకుండా
సంస్కృతం కాకుండా పలుకుతున్నట్లాగ పరిణమిస్తూంటుంది.
పోనీ నిజంగా కొత్తవైతే ఊరుకోవచ్చు—కొన్ని కొత్తవి లాం
టివి గోకేవాళ్ళున్నా, వ్యాకరణం మార్చడం చేసి వీళ్ళ మొహం
యీడ్చా! ఆ నన్నయ్యా, అధర్వణుడూ, వాళ్ళూ, ఆ తెలుగువ్యా
కరణాన్ని సుబ్బరంగా నాగరంలో వ్రాసిపోలే, తెలుగులో రా
స్తే ఆట్టే విలవుండదనీ! సంస్కృతప్రాకృతాలకూ, వేదాధ్య

యనాదులకూ ఖనియై ఒప్పినటువంటి ఆయొక్క నన్నయ్య భట్టును ఆదిని ప్రాచీన చింతామణి మింగేసి, మరియితరమైన కవి గ్రోలీస్నీ, పైడిపాటి, అడిదం, కస్తూరి, గణపవరపు వారల నిఘంటువులు తినేసిన్నా కాకపోతే, తెలుగులో అసలు 'కవి' అనేవాడు జనించి ఉండునా? (కుడి పక్కకి చూచి) ఎవరో వస్తున్నాయి!

(సభాపతి వస్తాడు)

సభాపతిగారూ ఊరుకొన్నారు, సభాపతిగారూ ఏమంటారు? సభాపతీ! నడి, గడ్డం పెంచడమెందుకు, పెదవికింద కొంచెం ఉంచడమెందుకు, దొరవేషమెందుకు, [illegible] ఇరుగుపొరుగువేషగాండ్లకి [illegible]! ఇతర హిందువుల్ని ఎవరినైనా వీడు అరవ, వీడు పంజాబి, వీడు బంగాళీ బాబు. అని అనవాలు పట్టుకొన్నారు కాని, నన్ను తెలుగు ఆసామీనని చూచి పట్టడానికి కొంచెం [illegible] ప్రత్యేకాన్నైనా లాభంలేదు. తెలుగులో నూరింటికి [illegible]. ఒకడు బయల్దేరాడంటే అంతా ఆ నమూనా [illegible] వేస్తే, అంతా ఆ దారే; ఒకడు [illegible] వేస్తే, [illegible] అదే. దండకారణ్యానికి దగ్గిరవడంచేత [illegible] మించి ఉంటుంది. ఈ వ్యాపారం [illegible] చదువు, ఏమైనా, అంతే; ప్రతిదానికీ "ఎందుకూ? ఎందుకూ?" అంటూ [illegible] కారణాలడుగుతారు. అయినా గాని, నాకెందుకులే, నీ వేషం జోలి! నీకా బాల్యపు తిక్క వదిలిస్తే నువ్వే తిన్నగా పడతావు! వేషానికేమీ అనలేదు. కాని, భాష పాడుచెయ్యడానికి

బయలు దేరావు లేమిటి నువ్వుకూడాను !

స - మీ " ట " కారప్రయోగాన్ని బట్టి, మీరు ఏదో మోస్తరుగా విన్నారని తెలియబడుతోంది. ఈ భాషావ్యవహారం స్థిరపరచడానికి రాసి ఉన్నదాల్లో లేశమైనా మీ రెరుగరు. ఎరిగిఉంటే, పాడుచెయ్యడం పుణ్యం ఎవరు కట్టుకున్నారో గ్రహించి మరీ మాట్లాడి ఉందురు !

శా - సరిపోయింది ? ధ్వంసం చెయ్యడం మొదలెట్టింది నువ్వా! ఆ మాట నిన్ను అని పోతారని, ఇతరులమీద ఆ అక్షతలు ముందే వేస్తున్నావ్ ? అయితేనూ, పండితుల్ని పట్టుకొని దుఃఖ్ఖుతున్నావు లేమిటి, మొహంఎదటే, ఏమీ అక్షే పెట్ట కుండాను !

స - అందుకనే మీరు సత్యంచూడకుండా అభిప్రాయా లిస్తున్నారని చెప్పింది ! అసలు ముందు "పండితుడు" అంటే ఏమిటో నిర్వచించి, ఆతరవాత మరేమన్నా కానీండి. పండితుడికి నేను దాసోహం చేస్తాను.

శా - ఓసహోహో ! మతిగానీ పోతోందాఏమిటి నీకు, సభాపతీ ! ప్రతీదానికీ నిర్వచనం అంటూ కూచుంటే ఎల్లా ఏడుస్తుందీ ? పదాలయొక్క నిర్వచనాలు ఆయాశాస్త్ర సందర్భాల్నిబట్టి ఉంటాయి,పరాయిస్తాయి. గోరంతలు కొండంతలు చెయ్యరాదు. మా మూలుగా "పండితులు" అని మనం ఎవర్ని అంటామో నీకు తెలియనే తెలియదూ ? అధమం సంస్కృతంలో పంచ........

స - తెలుగులో మాట నే అడుగుతూన్నది !

శా - తెలుగులో మాటే నే చెబుతూన్నది ! ముందు, సంస్కృతంలో పంచ......

స - అక్కడికి ఆ పంచశిఖలూ ఎవరేనా తెలుగులో ధరిస్తే చాలదూ, ఆ ఒకర్ని తెలుగు పండితుడు అనడానికీ ?

శా - ఎడిసినట్టేఉంది, ఏడుపు. ముందు దేవభాషలో కావ్యాలు చదివి, కాస్తైనా వ్యాకరణం, అలంకారం గొణిగి, నాటకాంతం చూచి, అప్పుడు తెలుగులో పంచ......

స - మీరు చెప్పేది సంస్కృతాభ్యాసానికి. పైగా, అన్నింటికీ శిఖరప్రాయంగా ఆ నాటకాలు ఉద్భవించడం చేత నన్నూ, ఆనాటకాలు రాసినవాళ్లు తర్క-వ్యాకరణాలంకారాదులలో మునిగి తేలి ఉన్నవాళ్ళవడం చేతనున్నూ, చదివే వాడుకూడా ఆక్రమంగానే చదువుకోవాలి. కాని, తెలుగులో నాటకాంతం అన్నా నాటకప్రారంభం అన్నా విశేషం తేడా ఉండదు. మనం మాట్లాడేది ఆ చదువుకోడం ప్రశంస కాదుగా ?

శా - బాగా నేవచ్చింది, ఇలాంటి కుతర్కం ! నీతో మాట్లాడ భయం, ఎటపడ భయం. నీకు ప్రతీదీ తప్పే ! అల్లాయితే పంచ ..

స - ఉండవయ్యా, పంచాలేదు, ఉత్తరీయంలేదూ ! అదా ! తప్పులు కనపరచడమూ నీకు కోపంవస్తూ ! ఉన్నదిఉన్నట్టు చెప్పడమేనా, నువ్వింకా తిట్టడమన్నావ్ ! తప్పు అనేమాట నిర్వచించు. భాషలో తప్పు ఒప్పు నిర్ధరించగలవాడెవడు ?

“ఖతపులంతా తప్పులుపట్టుకునేవాళ్ళేను” అనుకునే వాళ్లా పండితులు !

శా - అనుకోను ! ఇల్లా వెక్కిరిస్తే మూలాల్లో తప్పులు పట్టుకుపెట్టుకోలేనా ? నీ అభిప్రాయం ఏమిటి ? ఎన్నితే ఎవరి [illegible]డను ? ఆ రెండింటికి ఏమి అక్కరకు వచ్చేని ? “ఏకోహిదోషో గుణసన్నిపాతే” అనలేదూ ! “ప్రబంధము నా జులగాలి, దాని లోగలగల నెరసులు గనుతురె, అపారమగు మంచిగల్ల, నిల్లగలు” అనలేదూ ! “కాళిదాస మయూరాది కవులకైన కల్గు తప్పులు [illegible], సహ్యములకు లేవె ! ” అంటాడూ అప్పకవి ?

స - అదా ! నేను పండితుణ్ణి కాను, [illegible] పదస్వరూపం, పదప్రయోగం, శాస్త్రం ముఖ్యంగా కలిగి సూత్రానుసారంగా నిగ్రహించటానికి [illegible] ఆంధ్రవాఙ్మయం వాయుకవేసి వెతికి [illegible]. [illegible] ఎన్నో దొరకలేదు. అనుసరిస్తాం [illegible] అనుసరించక పోవడంవల్ల వాటికి ఏకస్వరూపం [illegible] కొద్దిగా తప్పులు అవి చేయడంవల్ల తెలుస్తున్నా నేను [illegible], పండితుల [illegible] ఎడతెగని, [illegible] కవిత్వం చేసి, కవిత్వానికి [illegible]! ఇప్పటి గ్రంథకర్తల్లో ఉన్నారు ఒకటిరెండు పుస్తకాల్లో కృషి చేస్తున్నవాళ్లు. [illegible] తప్పులు ‘ఏకోహిదోషో’ అయితే ఇంకేం. నిక్షేపంలాగ ఎన్నాళ్లో అల్లా ఏమవ్వం, వేలవేలుగా ఉన్నాయి కర్మం. వాటిల్లో మహామహాగ్రంథాలు, మాకు అవశ్యంగా రాసిపారేశారు. ఆ తప్పులన్నీ వాళ్లు దిద్దుకోడం ఎప్పుడు ? అవి

రానీకుండా వాయుగ్రంధాలు రచించడం ఎప్పుడు ? ఇంకా ఇన్నేళ్ళొచ్చి చదువుకోక మున్నుకొట్టుగోనా, అన్నట్టు ! మనల్ని ఒకరు అఖాతంలో దింపుతూంటే, ఆమాట అనుకోడం తప్పా? వాఙ్మయంలో పర్వతాలుంటాయి, అఖాతాలూ ఉంటాయి. పర్వతాలమీదకెళ్ళి ఆనందించడం గురించి పాఠకులకి చెప్పడం విమర్శించేవాడిపని ఎల్లాగో, అల్లాగే అఖాతాల్లో వాళ్ళు పడిపోకుండా కాపాడ్డటంకూడా వాడిపనే. తప్పైతే తేనేం ? పెద్దవాళ్ళతప్పులు గణ్యతలోకి రావు, [illegible] సహిస్తాము. వాటిని తప్పులుకాపోతే, పోనీ, విశేషాలనండి. కనక, ఈ గ్రంథకర్తల నెత్తిమీదే ఇన్ని ఎగుడు దిగుడులు ఊగుతున్నాయి కాబట్టి, అంతకాకుండా, [illegible] రాసిన వ్యాకరణం అవతలెట్టి, ఉపయోగిస్తూన్న భాష పెరుగుతూన్నకొద్దీ గ్రంథస్థం చేస్తే చక్కగా ఉంటుంది.

శా - (తలగోక్కుని చెయ్యి కడుక్కుని, ఆచమనంచేసి) అయ్యాయొయ్యో, కర్మమా ! కలియుగాదిని నన్నయ్య ప్రా[illegible] కాదంటున్నావు, కళ్ళోతా కయ్యా !

న - ఏమీ పోవు ! నన్నయ్యే ఇప్పుడుంటే వెనక తను రాసింది కట్టిపెట్టి మరోదస్త్రం తీసి ఉండేవాడు. అంచేత ఇప్పుడు నన్నయ్యావద్దు, మరి చిన్నయ్యావద్దు !

శా - వ్యాకరణం అక్కర్లేకపోతే ఎల్లాగయ్యా ఏడవడం ప్రతీ వ్యాకరణం రాని చవటాగూడా, వ్యాకరణం వదిలేసి రాయానంటూ బయల్దేరుతాడు, వచ్చి మానేసినట్టూ !

స - బయల్దేరితే ఏం? మీకెందుకు కోపం? జీవభాషంటే మీకంత ఆగ్రహం యెందుకూ? ఎంతమందినేనా రాయనీండి!

శా - మాలమాదిగ అష్టాదశవర్ణాలవాళ్ళైనా?

స - ఆ!

శా - ఆ రాతలన్నీ నేను చదవనా?

స - ఎవరన్నారు? అవి చదివే వాళ్ళు వాళ్లకి ఉంటారు. రాయవద్దని అనడానికి మీ కెవరు?

శా - నేనా? పండితుణ్ణి! నోటికొచ్చినట్టు రాసేవాడికి వాతెట్టిస్తా. ఆ రాత నాశనం చేయిస్తా!

స - రాతల్లో దేశానికి కావలసినవి నిలుస్తాయి, అందుగా మనుష్యులకి. "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుష్యులోయ్!" అని కవి అన్నాడు. మనుష్యులకి అక్కరలేనివి నశిస్తాయి. కాబట్టి, మీరే భాషకు ప్రామాణిక్యం పెట్టుకుని పుట్టి లేదు. అందర్నీ ప్రయత్నించనీండి. ప్రయత్నానికేం? మనస్సైన మాటలాడిచ్చి, జన్మానికి శివరాత్రిలాగ చివరకి ఒక్కమాటైనా సరదాకో ఏదో ఒక సందర్భంలో నేనా 'ఆహా!' అని అనకోగలిగి ఉన్నవ్యక్తికి అభిరుచుంటేచాలు! రాయచ్చు! అల్లాచేస్తే, క్రమేపీ, ఈ అపారవాఙ్మయంలో విశేషపరిచయం పదాలతో గలిగిన ఆతను ఒకరు నయులుదేరి, కవిశబ్దం సార్థకం అయిపోయినవారి రచనల్లో ఉండే నిత్య ప్రయోగాలు చూసుకుని, వాటి ఆధారంతో లక్షణంగా వ్యాకరణం రాస్తాడు.

శా - అప్పుడెందుకు పడవనూ, ప్రతీ పనికిమాలినవాడూ

హద్దులేకుండా పుస్తకాలు రాసి తగులడ్డాక! అది రాయడం పూర్తి అయేటప్పటికి మళ్ళీ కొంత మార్పు మాట్లాడే మాటల్లో కలిసితే- కాకులలెఖ్ఖలోలాగ- ఆ వ్యాకరణాన్ని బట్టి వ్రాసింది కృతక భాష అయిపోదుమరి! చావొచ్చి పడిందయ్యా, వ్యాకరణం కాదుగాని! అందుకనే దివ్యాంశ సంభూతులైన ఆపాణినీ, పతంజలీ.........సరేకాని, వ్యాకరణం ఎందు కంటావ్, అసలూ!

స - వ్యాకరణం ఎందుకంటే, సజీవమైన భాషాస్వరూపాన్ని సమర్థించి, సకారణంగా సోదాహరణంగా నిర్ణయించడానికి; పదాలచరిత్రలో ఉండే మార్పు గ్రహించి, వాటి దారి సూచించ డానికీ; వెనక పదం ఎల్లా ఉండేదో గ్రహించుకోడానికి; అనగా, పూర్వగ్రంథాలు చదువుకోడం వీలుగా ఉండడా నికి; అన్యభాషవాళ్ళు ఈభాష నేర్చుకోడానికి;

శా - అల్లాయితే, వైయాకరణి తనకాలంలో ప్రచురమై ఉన్న అడ్డమైనచెత్తా చదవాలనా నీమాట? బాగుంది. జన సామాన్యం మూర్ఖులుగనక, వాడు శాసించి చేసిన వ్యాకర ణప్రకారం వీళ్ళు మాట్లాడడం నేర్చుకోవద్దూ!

స - ఇల్లా అసందర్భంగా భీష్మించుకుని కూచునేవాళ్ళు భాషని తాము పెంచాలేరు. ఇంకోళ్ని పెంచానివ్వరు.

శా - అలాగైతే సరాయేమిటి, బలుపో వాపో చూసుకో వద్దూ!

స - సజీవమై ఉందో లేదో చూసుకుంటే సరి.....

పెంచలేరు సరిగదా, పండితనామం తమరే జుట్టులో వాలని వారఊహ. అందుకనే, అందర్నీ రాయనియ్యద్దంటారు. నూటికి చదువురానివాళ్లు తొంభై పైగా ఉన్నారు. ఇంతమాత్రానికే, ప్రతీవాడూ చదువేనా అని కొందరు గోలెత్తుతున్నారు. ఇల్లా గోలెత్తేవాళ్లు ఇతర భాషల్లో లేకపోవడంవల్లే అవి పెరిగి కొమ్మెక్కాయి.

శా. - నగేలెస్తూ ! నాకు తెలియదూ ఈమాత్రం ! మూలసూత్రాలు వొదిలి లేచిపోని పరుగులెత్తమంటావ్ ? ఏమీ వ్యాకరణం లేకుండా ప్రతీవాడూ రాయవచ్చునన్నా, నీ వుపదేశం. అహాహా ! నూనాయన్న ! మూనాయన్న ! అప్పుడు ఒకడి మాట ఒకడికి బోధపడ్డంఎలాగ ?

స. - అక్కడే ఉంది మీబోట్లసరి ! వ్యాకరణాలు ఈరోజున చింపిపారేస్తే, మరెవ్వరికీ, భాష, బోధపడడం మానేస్తుందా ? పంచాంగాలుండకపోతే గ్రహణం పట్టడం ఆటంకం పడిపోతుందా ? భాషాభివృద్ధి సహజం ప్రపంచంలో చెవులొట్టుగుని విన్నప్రయోగాలతో, తెలుగు భాషాగ్రంథాలు కళ్లొట్టుగుని విన్నప్రయోగాలతో, ముందు తనకేమన్నా విశేషభావం ఉండి, అది నాప్రజకి అందిస్తాను అనుకునేవాణ్ణి ప్రతీవాణ్ణీ రాయనీండి. మీకు అక్కర్లేకపోతే ఊరుకోండి. ఒకరచన ఊళ్ళోవాళ్ళకి ఎవళ్ళకో తెలియడంలేదేమో అంటూ మీరుపూసుగొని రాకండి, వాళ్ళగుండెలన్నీ మీరుదూరి చూసినట్టు !

శా ! అల్లాఅయితే, మనిషికోవ్యాకరణమా ?

స - ఎవడేనా అఖండుడై, వాడిఆలోచన జనానికి అవసరమైందయితే, వాడిభాషజ్ఞానం నేర్చుకోవలసిన పనొచ్చి, వాడి నిమిత్తం ఓ వ్యాకరణం లేవదీయవలసివస్తుంది. అల్లా ప్రత్యేకవ్యక్తులకోసం పుట్టిన వ్యాకరణాలు ఇతరభాషల్లో ఉన్నాయి.

శా - ఎన్నటచెప్పు. అన్నాలొస్తే రావచ్చు! ఎవరేం జేస్తారు వస్తుంటేనూ? "పరిగూడదో" అన్నారు పెద్దలు. అంతమాత్రాన్ని ఆదర్శం ఎల్లాపోతుంది?

స - ఆదర్శం అంటే, ప్రపంచంలో లేదా? ప్రకృతిసంభవాలకి ఆదర్శం ఏమిటి? ఆదర్శం ఉపదర్శమూను!

శా - ఏమైనాసరేగాని, సూత్రాలుతూస్తున్నట్టు ఉంటే మానవులు వింటారు లేకపోతే దేవతలు ఆలకిస్తారు, తీసుకుడిచూసుకుని.

శా - మానవులు పిసిపించుగోక పోయినాసరే, అవ్యాకరణం కంటె కువ్యాకరణం నయం.

స - మరిసెలవ్, ఒకేమాటకి వాడించేవారు వేర్వేరుగా నిర్వచనం చెప్పేటప్పుడునూ, లేపోతేచోట్లకూడా ఆదర్శాలు అంటూ మొదలెట్టేటప్పుడున్నూ, అపూర్వభావతత్వాలు బయలుదేరినప్పుడున్నూ, వాదనలుకూడదు.

శా - అల్లాయితే సుబ్బరాయుడోయ్, వ్యాకరణం! నువ్వు శాసించు!

స - అబ్బ! అందుకు వ్యాకరణం అంటే అదిచెప్పలేదూ! పోనీలెండి. దీనికి అంతే మరి కేం నేను? సభాపాయిత్రం, ఆనందం సంగీతరావుగారు వచ్చారు మీరూ కూడా రండి.

వాదం అనేది మనతోనే ఉంటోంది ఎంచేతోకాని !

(అని కుడివేపుకి వెళ్ళిపోతాడు)

శా - చూద్దాం ! (నిష్క్రమిస్తాడు)

పద్యం - రాగం

[ఇంట్లో వీధిసావిడిలో బల్లదగ్గిర కూచుని భావరాజు కాగితాలు చూసుగుంటూ ఉంటాడు. ఇంకా కుర్చీలు ఉంటాయి. ఎడమవేపునుంచి వస్తూ, సంగీతరావు—]

సంగీత—ఏమండోయ్ !

భావ—(అటుచూసి) ఎవరదీ ! సంగీతరావ్

సంగీత—ఏయ్ !

భావ—రా,రా,రా,! (కుర్చీచూపించి) కూచో ! మంచి తీర్థం కావాలా ?

సంగీత—అక్కర్లేదు.

భావ—కాఫీ అయిందా ? ఊఁ, విశేషాలు ? ఇంకా నీకు ప్రమాణాలు ఏమన్నా దొరికాయా ? పద్యం అన్నా, రాగం అన్నా ఒకటేననీ !

సంగీత—ఓ! కోటి !

భావ—ప్రస్తుతం ఓటి చెప్పు !

సంగీత—ఆ మాటకొస్తే ప్రమాణాల ప్రాలుద్ధం నీకూ ! నాకేం ? జనవాక్యాన్ని అనుసరించిపోయే వాడికి ప్రమాణం

అదే గానరసం పశువులుకూడా తాగుతాయి. కాని గానార్థం మానవులకి తెలియదు. అంచేత జనం నాపక్షమే. ఆచారం ఊరికే ఏర్పడుతుందా ? రాగంతో కలిపి పద్యం యథాశక్తిగా పాడకపోతే పద్యం చప్పగా చచ్చి ఊరుకుంటుంది.

భావ—నువ్వు చెప్పే పద్యం అసలు అదివరకే చచ్చిపోయి ఉన్న బాపతేమో ?

సంగీత—కాదులేమరి ! నాకూ ప్రమాణా లున్నాయిలే !

భావ—ఓటి చెప్పు !

సంగీత—కుశలవులు వాల్మీకిరామాయణం——

భావ—అవును. అందులో తెలుగు పద్యాలా ఉంటా ?

సంగీత—భరతశాస్త్రంలోటా, మరి ! ......

భావ—శ్లోకంలో ఉండే అక్షరం ఒక్కొంటికి ఒకస్వరం చొప్పున నిర్ణయంచేసి, వేదంలోలాగ ఉదాత్త,......

సంగీత—అట్టెట్టె ! ఆగు. అంటే పాడమనేగా !

భావ—కాదు. అందులో స్వరం పాటవ్యాపారం కాదు; అర్థం పరిష్కరించడానికీనూ, అక్షరచ్యుతి నివారించడానికీనూ !

సంగీత—అల్లాయితే నాకింకా మంచిప్రమాణం ఉంది.

భావ—చెప్పు !

సంగీత—నాగొంతిక బాగుండదు.

భావ—ఛ! బొంగురూ, కీచూవగైరా లేదే! నిక్షేపంలా ఉంది. అయినా నీగొంతిగ బాగుపడడానికి మనం ప్రస్తుతం ఏంజేద్దాం ?

సంగీత—అదికాదోయ్! నాకు పాటరాదు. పైగా తగని సిగ్గు!

భావ—నీకు బోలెడు రావచ్చు, రాకపోవచ్చు. అందులో పాటకూడా ఉండవచ్చు. నీ పాటగొడవ ఎందుకిక్కడా? పోనీ, ఆ ఉన్నపద్యం గిరవటెట్టి జనానికి సుస్తీచేసేదాకా పాడెయ్, నీకళ్లు చల్లగా ఉంటాయి!

సంగీత—పాడను. నా కనుకూలించే ఒక మంచి ప్రమాణం పద్యరూపంలో ఉండిపోడం నాకు మాచెడ్డ చిక్కొచ్చింది. మంచి గాత్రంవాడొచ్చి అది పాడితే తప్ప ఆ పద్యానికి పూర్ణ జీవం ప్రకాశించదు. ప్రజ్వలించకపోతే ఏం అంటే, నావాదన నెగ్గదేమో అని భయం.

భావ—సరేగాని, పద్యంఅంటే నీ అర్థంఏమిటి?

సంగీత—చాల్లేస్తూ! నువ్వో సర్వజ్ఞుడివైనట్లు గీర్వాణం కబుర్లు చెప్పకు, ఎవడేనా నవ్విపోగల్డు! నీఅర్థం?

భావ—పాదాలుకలిగింది అని.

సంగీ—ఎందుకు?

భా—నడకవీలుకోసం.

సంగీత—ఎందుకు?

భావ—నడకెందుకు! నడవడానికే!

సంగీత—వచనంమాత్రం నడవదూ?

భావ—పద్యం నియమప్రకారం నడుస్తుంది. పద్యానికి తాళం పడుతుంది.

సంగీత—అదిగానమే పోవోయ్ !

భావ—రాగం కాదుగా ! పోనీ, నీ అర్థంఏమిటి పద్యం అంటే? నువ్వు వాడినట్టూటేగా, దానిఅర్థం నీకు తెలియద్దూ! పద్యశాస్త్రం యావత్తూ చూసి పద్యకోటికి జీవం లేదని కనిపెట్టిన జ్ఞానివి !

సంగీత—ఓ! పద్యాలుకూడా కడ్తాను.

భావ—ఎల్లాంటివి ? వాటిల్లో జీవం లేదని కనిపెట్టి మళ్ళీ అల్లాంటివే తయారుచేస్తున్నావా ?

సంగీత—"సూర్య్య డొకడు మీద సురరాజు లిద్దరు—దనకరద్వయాంబు తేటగీతి" (అని పాడి) హేం, రాదనే?

భావ—ఈపద్యం పేరు ?

సంగీత—లక్షణంగానే ఉంది. నీబోటిగాడికోసమే ఆపద్యం పేరు అందులోనే రాసిచ్చాడు కవి!

భావ—నీ లక్షణం గొప్పది. ఇంకా?

సంగీత—"కందము త్రిశరగణంబుల—నందముగా" (అని పాడతాడు)

భావ—అంటే ?

సంగీత—'అందముగా' అంటే 'చక్కగా'.

భావ—భేష్ ! బాగా అన్వయించావు 'గా'!! ఇక్కడి తోటి ౨౬ ఛందాల ప్రస్తారం అయిపోయింది. అల్లానే నువ్వుతీసిన రాగంతోటి ౭౨ స్వరాల ప్రస్తారం అయిపోయింది. అప్పుడవ్ గనక, నువ్వు రాగాలు సంజా

కుంటూ పద్యంలో ఉండే పదార్థం లగాయించు! నువ్వు ఒక్కడవ్ ఉన్నప్పుడు! అప్పుడేనా కాస్తంత తలుపులు బిడాయించి ఉండేటట్టుగా చూసుకుని, పద్యాల్ని నీరాగంతో నీచి త్రప్రకారం పాకంపట్టుగో! వద్దన్నవాణ్ణి మాటని పిల్చి మరీకొట్టు. కాని నాకుగాని, మరోడికిగాని పద్యం వినిపించవలిసివచ్చినప్పుడు ఎల్లా వినిపిస్తే అది అందుతుందో అల్లా వినిపించు. పోసీ, పాడు. అనుభవిస్తాను.

సంగీత — నేను పాడనేపాడను. ఆ అసంగం పొందడానికి నువ్వు నోచుగోలేదు. అసలు నాపద్యాలు వందలూ వేలూ అవడంతోటే అవి జీవించేనిమిత్తం నేనే వాటిని పాడితీరతాను. అందుకు నారాగం చాలకపోతే రససిద్ధి కలిగించే కంఠంగల వాణ్ణిగాని నా పద్యం ముట్టుగోనివ్వను. అల్లాంటివాడొచ్చి పాడినప్పటికీ నాపద్యం 'ఓమోస్తగుగా ఉంది' అని జనం చప్పరించి పారేస్తే, ఆ ఓమోస్తగా ఉండడం ఆ పాడువాకుడిది గాని నాపద్యానిది కాదంటాను. నాపద్యంలో లక్షసగుకు ఉందనిన్నీ, నేను అది పైకి అని చూపించలేననిన్నీ, దానికి శ్లాఘ ఏమాత్రం ఎవడు ఏంజేసి తెప్పించినా అది నాపద్యానిదే అనిన్నీ వాదిస్తాను. ఇంకా మంచికంఠం వాడొచ్చి ఇంకా బాగా పాడేసిఉంటే నాపద్యరత్నం ఇంకా బాగా ఉండేదను, ఆ ఇంకా బాగుండడానికి నిమిత్తమాత్రుడుగా ఉన్న మంచికంఠంవాడు పెట్టేరాగం నాపద్యంలోంచే బయల్దేరిందిగనక దానిమెప్పుకి మొదటి వారసత్వం నాదే అని దెబ్బలాడి లాక్కుంటాను. గొప్పకవులందరికీ

గానంకూడా రావాలి, నాకు బోలెడువచ్చును, అయితేం నాకు మంచికంఠం భగవంతుడు ప్రసాదించకపోడంవల్ల నేను తగ్గిఊరుకున్నాను, నాతప్పులేదు అంటాను. మంచిపాట రానివాణ్ణి రాగరహితంగా నాపద్యం కాదు, ఎవడి పద్యంకుడా పఠించనివ్వను. ఎవడేనా పఠిస్తూంటే కూచోను, కూచున్నా వినను, విన్నా శ్రద్ధగా యోగ్యంగా ఉందికదా అనుకుంటూవింటాను, ఆప్యాయంగా వినే ఇతరుల్ని చూసి కళ్ళు నిప్పెట్టుగుంటాను. పాముకికి పాట ఇష్టంట, నీకు లేదే! గానంలో ఎంత మాధుర్యం ఉంది? ఎంత రసం ఉంది?

భావ—ఒసేయి! ఇప్పుడు నువ్వు రసం అన్నావుగదా! ఆ రసంయొక్క స్వభావం ఏమిటో చెప్పు! అది కవితారసమా, గానరసమా, గానకవిత్వాల మిశ్రాయింపురసమా ?

సంగీత—నిమ్మకాయిరసంరా! లేకపోతే ఏమిటి నీ కుతర్కం! నేను 'రసం' అనే ఆ ముసిలిమాటంటే ఆట్టే ఖాతరీచెయ్యను. గొప్పగొప్పవాళ్ళ ఊహ—అందులో ముఖ్యంగా నాఊహ—ఏమిటంటే, పద్యంతో రాగం సజావుగా మిళావ్ చెయ్యవచ్చునని. అనగా, కవితాకన్య పల్లకీగా వెళ్ళి గానరాజు ఒళ్ళోపడి "నన్నేలుకోరా నాకోడిరాజా!" అని నిత్యమూ గోల పెడుతూ ఉంటుందని. గానంలో ఉండే హుషార్, మజా లాంటివి నీకు తట్టినట్టు లేదే! నీకు గానపరిచయం ఏమాత్రం ఉన్నా గానం వద్దంటావా?

భావ—నేను అనటంలేదు. గానం గొప్పదని అంతా ఒప్పు

గుంటారు. "ఎవరిగానం?" అంటే మాత్రం అన్నీ తగాదాలే. గానం సంగతీ, సంగతులూ వాళ్ళకా నీకు మరి తెలిసి ఉండవచ్చు. కాని, నేనేదో నిన్ను పొగడంత పెట్టినట్టూ, బాగుండదని నువ్వు బాధపడ్డట్టూ నటించి నువ్వు అష్టంపడి నీగానంమాత్రం మరి నామీద ప్రయోగించకు! నీ ద్వారా గానసంపుటి నాకు అక్కర్లేదు. ఆ మెళావ్ నువ్వు ఎల్లా చెయ్యగలవో చూద్దాం అంత నాకు కుతూహలం లేదు. నీదగ్గర ఉన్నవి మామూలు మాటలైతే, ఆమాటలు వినిపించు.

సంగీతం—మామూలు మాటలు కావురా !

భావ—కాకపోతే మరీ జాగ్రత్తగా, మరీ స్ఫుటంగా వినిపించు.

సంగీత—ఆ బోడిమాటలు ! బోడిగానా?

భావ—అవును.

సంగీత—ఒరేయ్! అలంకారాలూ, ఆభరణాలూ ఉంటే ఆనందం ఎక్కువవుతుం దని నేనంటే, అంతా బోడించమంటా వేం రా? ఆబోడిని బోడిగా ఉంచమంటావ్ !

భావ—భగవన్నామంయొక్క బోడితనంగురించి నీఅంత ఎవ్వడూ గ్రహించలేడు. తెలుగుపద్యాన్ని సుదామునం చూస్తూ అనాథస్థితిలో ఉందని గ్రహించి, దాన్ని పునిశ్శ్రీని చెయ్యడానికి నవరంలాంటి రాగం దానికి పెట్టి డాబు చేయించి నువ్వుగనక బాధపడుతున్నావు! నీ పరోపకారబుద్ధి మెచ్చతగ్గదే! కాని, నువ్వుచేసేపని మోసం గనక నేరంకిందికి వస్తుందేమో!

సంగీత—ఎక్కడేనా, ఉద్ధరించి బాగుచెయ్యడం నేరమా?

భావ—ఈ విషయంలో బాగుచేస్తున్నానని నువ్వు అనుకోడం మెచ్చతగ్గది కాదు. ఎందుకంటే, అసలు అది పాడుగా ఉంటుందని నువ్వు అంతకుముందే అనుకుని ఉన్నవాడవు గనక. అల్లా అనుకుని, అయిన పద్యానికీ కానిపద్యానికీ, అయిన రాగమూ కాని రాగమూ అయినదానికి తగిలించి, కలాయిపెట్టి, అల్లా చెయ్యకపోతే ద్రోహం జరుగుతుందనుకుని అల్లా చేసి ద్రోహంచేస్తూ, పద్యాలయొక్క స్వత్వం తద్వారా చంపి వాళ్ళకి సహజంగా ఉండే నాదసౌఖ్యం వగైరా పైకి రాకుండా చేసి, పైపెచ్చు నువ్వు వచ్చి చెడి చంపి చేసింది మహోపకారం అనుకుంటున్నావే!

స. గీత—ఏం అనవసరపు పేచీరా! పద్యం పాడకపోతే అందులో ఇహ నేం ఉంటుందిరా నా బొందా! అసలు పద్యం అనేది లేకపోయినా సరేగాదా చేసుకాని, ఉండడం పాడడం పోడం ఏమిటి? ఎవళ్ళో పాడటం చేతగాని గణాలు ఆ పాట అనాలి గాని, హాయిగా పాడుతూన్నావి సంగతులు గుప్పగలిగి, గవ్వల గుత్తికిమల్లే గలగలలాడే శారీరం ఉండి, పావురాయికిమల్లే పల్లీలు పోస్తూ, 'జా' మని శ్రుతిమోగుతూ, సన్నీ పాటకచేరీ అంత రాగం వచ్చినాపరే పాడక ఉచితమైన రాగం తీస్తూ తగుమాత్రంగా ఆలపిస్తే, అప్పుడు పద్యంయొక్క శోభ ఉంటుందోరీ? ఏం చెప్పను!

భావ—ఏపద్యం పాడకపోయినా ఏడిసినట్టే ఉంటుందా?

సంగీత—ఆ అక్షరాలా! ఏడుస్తూకూడా ఉంటుంది, మొహానైనా తుడుచుగోనట్టు!

భావ—తెలుగు సాహిత్యంలో ఏపద్యమైనా అంతేనా?

సంగీత—తెలుగే కాదు, ఏ భాషైనానాఅభిప్రాయం అంతే!

భావ—నిజమే! ఇతరభాషలు మనికి తెలియవు, వద్దు. మన భాషలో ఒక్కొక్క పద్యంలో గణాలతాలూకు శాస్త్రం మాత్రం మనికి లభిస్తుంది గాని, కవిత్వకళ కాగడావేసినా కనపడదు. అల్లాంటి పద్యం ఏకుపుగొట్టుపద్యం అన్న మాట. అందుచేత, అసలుపద్యం ఏకుపుగొట్టుపద్యం అయినా, చెప్పడపు రీతిఏకుపుగొట్టుగా ఉన్నా, ఉభయత్రా ఫలితం ఏడిసినట్టే ఉంటుంది. ఒకవేళ, ఏదేనా పద్యం చెప్పినప్పుడు ఏడిసినట్టు రాగం కలపగానే బాగుంటుంది అంటావా, ఆ బాగుండడం రాగానిది. అయితే, పద్యం గురించి మనవిషయం కదా, రాగం యొక్క బాగోగులు ఇప్పు డెందుకూ?

సంగీత—సరే లేవోయ్! నువ్వుప్రతీదీ ఇంగ్లీషుగొడ్డకింద వేస్తే ఎల్లాగా? నువ్వు ఎల్లాగైతేం మనకోసం పొట్టకూటికోసం ఇంగ్లీషు చదువుకున్నావ్ గదా అని, అంతులోనన్నీ తెలుగులోకి దింపుతే ఎల్లా ఏడుస్తుంది! శాస్త్రం, కళ అంటూ ప్రారంభించా వేమిటి? ఆంధ్రులికి అన్నీ ఒకటే. 'సర్వం జగన్నాధం'. మమేకం. పైగా నువ్వుమన తెలుగుభాషకుండేప్రత్యేక అఖండత్వం కని పెట్టినట్టు కనపడవే! ప్రపంచంలో ఏ ఇతరభాషా ఇంత మధురంగా ఉండదు. అందుకని ఇది పాడుకోడానికి పెట్టింది పేరు.

అరవల్ని చూడు.

భావ—అవును, నీవాదన అల్లాంటిదే! కాని, ప్రకటన అవుతూన్న భావం జీవితానికి అవసరం అయినప్పుడు, ఏ భాషలో ఆ భావం ఉందీ, స్వంతభాష కాకుండా మరో భాషలో లేదుగదా అని కనుక్కోడంగాని శంకించడంగాని తెలివితక్కువ. మంచిముక్క ఏభాషలో ఉన్నా మన్నించవలసిందే! నీకు అనుకూలించినచోట ఒక ఇంగ్లీషన్న మాటేమిటి ఏ ఎంగిలి భాషైనా సరే ఒప్పుకుంటావు. ప్రతికూలించేచోట ఇంగ్లీషు అరవం, అది వేరు ఇది వేరు అంటూ ఆరాలు తీస్తావు. కొందరు ఏ దేనా సరే సంస్కృతంలో ఉంటే గాని ప్రమాణంగా స్వీకరించరు. కాని, వాళ్ళు మెచ్చే సంస్కృతంలోనే ఒక శ్లోకం ఎవరిచేతో రాయించి మనం వాళ్ళదగ్గిరికి పట్టికెడితే, అది ప్రమాణంగా వాళ్ళే ఒప్పుకోరు. ఇష్టాయిష్టాల్నిబట్టి ఉంటుంది. ఎల్లా ఉన్నా—ముందు, బుద్ధి, తరవాత భాషా! నేను మన్ని గురించి కొన్ని విషయాలు నిన్నడుగుతూంటే, నే నేవో ఇంగ్లీషు ప్రమాణాలు తెలుసుక్కు సంధించానంటావేమిటి? శాస్త్రం, కళ అనేవి ఇంగ్లీషులోనేనా ఉంటా? వాటిని నిర్వచించి అవి మనికి లేవు అని మనం పరిష్కారం చెయ్యగలమా? ఆ భావాలు మనికి ఉండిఉండకపోతే మన భాషలో ఆపదాలు ఎందుకు ఉద్భవించాయి? పోనీ, మన భాషకి అఖండత్వం ఉందన్నావే! అది తప్పకుండా ఇతరులనేమాట. వాళ్ళకేం? డబ్బుభుక్కు కాకుండా ఉండేటప్పుడు మెప్పుకొరిపించడం మానవులకి స్వభావం. మనంకూడా అల్లాగే

అనుకోడం ఏం గొప్ప! తత్సంబంధాలుగాని, తర్జుమాలుగాని కాకుండా తెలుగులోఉన్న అపూర్వగ్రంథాలు వందలున్నా, మీరు వేలున్నాయనరా? చెప్పు. అన్నాంటిని ఉన్నమీదట భాషని ఇంకా పెంచడానికి చేసుకున్న భాషాంతరీకరణం గౌరవనీయం. లేకపోతే కక్కుర్తి. నేటి వరకు కక్కుర్తితర్జుమా మానిందా మనభాష! ఇక స్వతంత్రరచనలు బయలుదేరి, కావ్యాదులు ఉద్భవించడం ఎన్ని శతాబ్దాలకి! వేమనని ఇంగ్లీషులోకి పట్టి గెల్చారు. 'వసుచరిత్ర' సంస్కృతంలోకి తర్జుమాచేశారు హోరాయుడు అని శాస్త్రుల్లుగారు చెబుతుంటారు. 'కన్యాశుల్కం' 'రాజశేఖరచరిత్ర' కూడా అరవం వగైరాల్లోకి మార్చుకున్నారట. ఇట్లాంటివి మినహాయించి, ఇంతవరకూ తెలుగువాడే అన్యభాషల్లోకి అంపిన రచనలు లేకపోబట్టి, తెలుగుమాతృత్వంవల్ల తెలుగుగ్రంథాలు దేన్నైనా ఇంకోభాషవాడు పట్టిగెల్చిన వాళ్లకి చెప్పుకుంటున్నావా? అసిగాక నీ నాలుగళ్లు తెలుగులో పదజాలం సమృద్ధిగా పెంపొందే పట్టేలగా సాధ్యమూ ఇంగ్లీషుమాటలు టంకం పెట్టి గొప్పగ్రాస్తం! ఇహ, తెలుగుయొక్క అమృతత్వం ఏమిటీ? ఆప్పైని, భాష మధురం అన్నావ్! పదములల్ల ఎవరి భాష వాళ్లకి మధురంగా ఉంటుంది. న్యాయమే; ఉండాలి. పోనీ, అన్యభాషల వాళ్లకికూడా తెలుగుభాష మధురంగా వినిపించిందని ఒప్పుకుందాం. అటు ఉంటప్పుడు, భాషే మధురం అయినప్పుడు అతిమధురం, మహామధురం, అనిపించడానికి కారణత్వంలో రాగం సంప్రతిచేయ్యడం? ఎదేవా కలిసినప్పుడల్లా

పులకంమీద పప్పు అని మనం అనుకోవాలి. ఒక్కొక్క పప్పుకు సామ్యం కలవచ్చు, తిరుగు ఋణం కిందరావచ్చు. అందుచేత తెలుగు కవిత్వంయొక్క సహజగానం గమనించకుండా, పాడుకోడం అనేది తెలుగుయొక్క ప్రత్యేకవిశేషం అనుకోడంకంటె తెలుగుయొక్క ప్రత్యేకదౌర్భాగ్యం అని ఎంచడం మంచిది.

సంగీత—ఇదేమిట్రోయ్, మనగస్త్రాలు!

భావ—అదుగో మళ్లీ వెక్కిడలావేం ?

సంగీత—అబ్బ! ఉండవోయ్! నువ్వూ నీ వెళ్లు! మన శాస్త్రాలకి శాస్త్రంపెట్టి నాట్యమాడుస్తున్నావ్! రత్నశాస్త్రుల్లు బోధన స్తోత్రాలు చదవాలురా మరి! అంత గాక అఖిలక తెలుగులోకుడా నవచంద్రం ఓ అవిద్యాయి కాంభోజిలో పద్యం దని ఉంటేటగా! అందుకని పద్యాన్ని పాడితేరాని, పడితీరాలి!

భావ—అలాగా ప్రతీ తెలుగు వాడూ ముందు కాంభోజి నేర్చుకుని, తర్వాతేగాని పద్యం కూడదని పెట్టాలంటే చాలు! పడిపెట్టి ఉంచారా! అది ఒక అనుమాయి పనుపు గురించి కవిభావన. అందుచేత తెలుగుపద్యాలన్నీ పాడాలని ఏ పద్యంలో ఎక్కడుంది? 'కాంభోజి' అనే పదం ఆపద్యంలో ఉండడం వల్లగాన్నుకు, అదాన్నెన్నో సాంప్రదాయజ్ఞా అని కొందరు కాంభోజిలో ఎత్తుకుంటూంటారు!

సంగీత—అల్లాగయితే, పద్యాలు ఎందుకోయ్, పాడడాని

కాకపోతేనూ !

భావ—అనుకోడానికి, మననంచేసుకోడానికి, చెప్పుకోడానికి, స్వంతానికి ఎదేనాసరే చేసుకోడానికి, ఇతరులతో మాత్రం చెప్పడానికి !

సంగీత—చెప్పిఊరుకోడం కర్మమేమిటి ?

భావ—అక్కడ ఏ రాగంకుడా కవిచేత నిర్ణీతం కాలేదు గనక !

సంగీత—ఓరి వెఱ్ఱీ ! అదే నీ అజ్ఞానం, కవి ఆ స్వేచ్ఛ పాడుకునేవాడి కిచ్చాడు.

భావ—పదాల్ని గణాలనే సంకెళ్ళల్లో వేసి, రాగంలో స్వేచ్ఛ ఇవ్వడం అంటే ఏమిటి ? ఎంతవరకు ?

సంగీత—ఉచితమైనంతవరకు.

భావ—ఎవరికి ?

సంగీత—సభవారికి.

భావ—ఏ సభమాట నువ్వనేది ?

సంగీత—పండితపామరు లుండేది. పండితులకి ఎల్లానూ తెలుస్తుంది. పామరులికి తెలియకపోయినా చెవికి ఇంపుగానేనా ఉంటుంది.

భావ—తెలిపి హాయిఇచ్చేది కవిత్వం. రాగసంపుటీవల్ల అర్థం ఎక్కువకాకపోవడం అటుంచి, ఉన్న అర్థమేనా జీవించి పైకొస్తుందనేనా నీ ఊహ ?

సంగీత—రాకపోతే, ఏమోరా ! ఊరికే తద్దినపు మంత్రం

లాగా చెప్పడమా?

భావ—అబ్బే! వివాహమంత్రంలాగ దరువేసి పాడు.

సంగీత—కాదురా! ఊరికే ఉన్నదున్నట్టా!

"ఉప్పు కప్పురంబు నొక్కపోలిక నుండు
చూడ చూడ రుచుల జాడ వేరు" అంటూను!

భావ—కాక, ఉన్నది లేనట్టా!

"హుప్పు కప్పూర్బు హొక్కి ఫోల్కి-హైంతో
సూడసూడ రుస్సుల్ ఝూడాయేరు" అంటూను!

సంగీత—సంస్కృతంలో శ్లోకాలు పాడతారు.

భావ—రాగం కానటువంటి షణితిలో చదువుతారు.

సంగీత—నీది కుతర్కంరా. రసానికి అనుగుణంగా రాగా లున్నాయిట. తెలుగుపద్యాలు పాడవలసిందే!

భావ—నాదం బ్రహ్మం. గానం అనంతం. తెలుగు గానం అంతే. అట్లాంటిగానంలో ఉండగల రాగాలికి పట్టీరాసిన అనంతు డెవడూ? గానశాస్త్రాలన్నీ తణిఖీచెయ్యి. ఉచిత మైనచోట ఉచితరాగం అని ఉంటుంది ఎక్కడ వెతికినా! రసానుగుణరాగవిషయంలో ఏ ఇద్దరి అభిప్రాయాలూ ఏకీ భవించవనికూడా ఉంటుంది. కొందరు వీరం, శృంగారం, కరుణ, హాస్యం———వీట్లకి సంపూర్ణరాగాలనీ, వీరానికి షాడవాలనీ, శోకభయానకాలకి ఔడవాలనీ అంటారు, మరికొందరు...

సంగీత—ఏమిటి నువ్విప్పుడు మాట్లాడేది?

భావ—నువ్వేచెప్పిన 'రసానికి అనుగుణంగా రాగాలు'

అనే వాక్యానికి అర్థం.

సంగీత—అబ్బా! ఏమిటోయ్! ప్రతీదానికీ ఏదో తిప్పి కొస్తావు? భూపాలరాగం కోపం చూపించమిటోయ్!

భావ—భూపాలరాగం శాంతరసంలో పాడమని మా శాస్త్రంలో ఉంది. కొందరు కోపానికి వాడి పాడుపెట్టారు.

సంగీత—ఎన్నైనా చెప్పు! ప్రతిచోటా రాగం ఉండచ్చు!

భావ—ప్రతీ అప్పుడూ సాధ్యమూ కానిది పనికొస్తుందట. అదీ గాక, కోపాలకు రాగాల్లో కూడా ఆడ, మగ వివక్షత గురించున్నై,

సంగీత—అబ్బా! చాల్లా!

భావ—ఒకాయన రాగాల రంగులను గురించిన్నీ, ఒకాయన వాళ్ల రూపాలను గురించిన్నీ.

సంగీత—అబ్బ! ఉండవోయ్ సాదా! నీదంతా కాకిడంకి పరీక్షలా ఉంది! ఎక్కడోగాని! నువ్వు చెప్పిందాన్నిబట్టి మరో ప్రమాదం వస్తుంది. పద్యాన్ని ఉత్తవచనంలా చెప్పి పారెయ్యమంటున్నావు కదా, అల్లాయితే పద్యాలు ఎందుకు? మాటల్ని తీసికెళ్ళి కష్టపడి అతుకులెట్టి మార్చి బాధపడ్డం ఎందుకు? తెలిసిపోసి నియమాలుపెట్టుకుని రాస్తే వచ్చిన గొప్పేమిటి? 'నేనెంత కష్టపడి ఈమాటల్ని గణరూపంలో పడేసి మేకులు కొట్టానో చూశార్టండీ' అనడానికా? గణాలు తెలుసు గనక కవినని పేరుపెట్టుకోడానికా? వచనమే రాస్తే పేజీలు వదుల్తాయి. వచనంలో మాత్రం కవిత్వం ఉండకూడదూ? యతీ ప్రాసా నియమమీద మంచిభావాన్ని పాడుచెయ్యడం

ఎందుకు ?

భావ—వ్యాకరణ నియమిత గణాలవల్ల జనించే నడక లుంటాయి. గణాల్ని నియమంగా వాడొచ్చు గాని, వాట్ని నడిపించడం వేరు. మాటాడుకేకి చూసీ చూడడం తోటే నడిపించడం చేతకాదు. శాశ్వతత్వంపొందిన ప్రపంచ కవిత్వం పద్యరూపంలోనే నిల్చిఉంది. నడక అనేది వేదపురుషు డికి పాదాలు అని అందుకే అంటారు. సముద్రంలాంటి ప్రాచీనానుభవం పైకి తెచ్చే [illegible] కవికి నడక ఊతలాంటిది. కవిత్వమైనా పాడేపద్యాలకీ నడకకీ అనుకూలదాంపత్యం ఉంటుంది. అట్లాంటి పద్యాల్ని చదివి ఆనందాన్ని వేరుచేస్తే పద్యాలూ, నడకా కూడా జీవం [illegible] ఉంటాయి. యతీ, ప్రాసా పద్యరాగాన్ని [illegible] చిక్కు, గండం, వ్యాత్యాస. ఒకోసారి పద్యమైనా, గద్యమైనా సరే, చదివితే కాస్త రాసినా సరిగా [illegible] అనుకుంటాము. నిశానికూడా పాడుచేసేవాడు ఉంటాడు. మొన్నొకాయన పద్యం, రాగం అనేవి ఏమిటో చూడకుండానే పద్యం రాగంతో వ్యవహ రించదే అంటున్నారు. అట్లానే కొందరు గణాలువేసి పద్యాలు కట్టి [illegible] చేయవచ్చు. కాలక్రమాన్ని వాళ్లు వొత్తి గణాల్ని [illegible] గా మార్చారు. [illegible] అంటూ ఒకటి ఉంటే, అది [illegible] అహంకారించి తరువాత ఆపవాలే పద్యంలో సరిపోయేట్టు [illegible] పద్యం. ఒకొక్క కవి

ఆసక్తినిబట్టి పద్యరూపం వాడికి స్వాభావికం అయి పోతుంది. “కవిత్వంబులు నాకు చెందనివి యేమోయంటివా నాదుజిహ్వకు నైసర్గికకృత్య మింతియసుమీ” అనిధూర్జటి కాళహస్తీశ్వరుడితో అంటాడు. అల్లాంటివాళ్లు పద్యం చెప్పేప్పుడు అది వాళ్ళకి మామూలుగానే ఉంటుంది. మనం తెలుగుతప్ప మరేదో నేర్చుగుని తెలుగుభాషన తీర్పుచెప్పడం అధర్మం. తెలుగులో ఉన్న పద్య భాగం అంతా చూస్తే నడక ఎందుకో తెలుస్తుంది. ఇంక మంచిభావం పాడుచెయ్యడం అన్నావ్. ఆలోచన పైకి రావాలంటే సాధన ఉండాలి. ఆ సాధనసముదాయమే ఆ భావానికి భాష. ఆ సాధనమున్నా, చిత్తవృత్తిన్నీ మేళవించిన మీదట ఆ భావం పుడుతుంది. భావం పుట్టేటప్పుడే భాషలో పుడుతుంది. ఆ భాషలోనే ఆ భావం ప్రకటనఅయి జీవిస్తుంది. ఆ భాష పదం, స్వరం, రంగు, రాయి వగైరా ఏదేనా కావచ్చు. పదరూపంలో ఉన్న భావాన్ని ప్రకటించడానికి స్వరరూపంలో ఉన్న రాగం ఎందుకు పట్రావడం? ఒకపద్యంలో ఉండేభావం ఆపద్యమే చెబుతూంటుంది.

సంగీత—— మాచెడ్డ చిక్కుగా ఉందే నీతో! సమర్థుణ్ణి నీవు కవిత్వం పద్యరూపంలో చెప్పనిచ్చినట్టుగానే సమర్థుడైనవాణ్ణి పద్యం పాడనీ.

భావ——మహారాజులాగ! పద్యాన్ని పాటకి అనుకూలంగా చేసి చూపెట్టేవాడు కవిత్వ గానాల రహస్యాలు తెలిసినవాడు అయిఉంటాడు.

సంగీత—ఏమిటోయ్, ఆ చిదంబర రహస్యాలూ !

భావ—అవి అల్లాంటివే నిజంగా. అవి ఎవడి మట్టుకు వాడే గ్రహించుకోవాలి. పైకి అవి అందరికీ తెలిసినట్టే ఉంటాయి. కవికి కవితారహస్యాలు, గాయకుడికి గానరహస్యం తెలుస్తాయి. గానకవికి రెండూ తెలియడమే కాదు, గానకవిత్వాలు ఏకముఖంగా నడిచే స్థలాలుకూడా కనిపించి అనుభవంలోకి వస్తాయి. ఆశువుగా స్వంతపదాలూ, స్వంతస్వరాలూ కూర్చి పాడే వాగ్గేయకారకులు తమకుండే ఉభయకళాప్రావీణ్యం వల్ల ప్రజల్ని ఆకర్షిస్తారు.

సంగీత—అల్లాయితే, రత్నశాస్త్రుల్లు నాతో మరో మోస్తరుగా చెప్పాడేం ? సంగీతం సాహిత్యం ఒక్కటేను, ఎవరెంత మొత్తుకున్నా ఆ రెండూ విడవ్, ఆది నించీ అల్లానే వస్తోంది, కాబట్టి కంఠం బాగున్నవాడు పాడితేగాని కవిత్వాలు జీవించవన్నాడేం ? బిల్హణీయంలో నారాయణభట్టు అల్లానే పట్టడతాట్టగా ! శాస్త్రుల్లు ఏవో ప్రమాణాలు రాసిచ్చాడ్రా ! కాకితం ఎక్కడో పెట్టానూ ! (జేబు వెతికి) ఆఁ ఆఁ ఇదిగో !

భావ—రెండు సామాన్యంగా రెండే ! ఒకటి అవడం చివరకి ! "ఒకటి యక్షరవిలాసోల్లాసమున మించ, నొకటి తాళప్రౌఢి నుల్లసిల్ల" అని రామమూర్తికవి ప్రారంభిస్తాడూ ! ఏమిటాముక్కలు ! అను.

సంగీత—ఊఁ...(అని శ్రుతి చూసుకుంటాడు)

భావ—అందులో రాగం ఉందా ఏమిటోయ్, గొంతిగ

సాక్షిచేస్తున్నావ్ !

సంగీత—మరి లేకపోతే 'మ' అని ముందే ఎందుకు తగలేశాడోయ్ ? (అని ముఖం చిట్లిస్తాడు.)

భావ—ఓహ్, అదటోయ్! 'మ' అని ఉంటే నువ్వు 'మామ' అనుకుంటున్నావా ? బాగానే ఉంది. నిన్ననవలసిన పనిలేదు. అది తెలుగుకవులు అనాలోచితంగా పాటిస్తున్న ఆచారం. ఏ యితరభాషలోనూ ఈ ఆచారం ఉన్నట్టు కనపడదు. ఛందోజ్ఞానంలో కవులకుండే ప్రజ్ఞ ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా ఇతరులకి తెలియజేయాలని గావును! అట్లాంటి చిహ్నాలు ఛందస్సు తెలిసిన వాళ్ళకి అనవసరం, తెలియనివాళ్ళకి నిష్ప్రయోజనం. పైగా అటువంటి చిహ్నం కనపడడంతోటే నీబోటిగాడు తనదగ్గిర ఎంత జ్ఞానం ఉంటే అంతా తీసుకెళ్ళి దానిమీదికి 'ఉస్కో' కొలపడం, పాముకోడానికే అని వేశారని వాదించడం. పద్యం పేరేమిటో తెలిపే అక్షరాలు మొదట్లో పెట్టకుండా పద్యాలు ఇకనైనా ప్రకటిస్తారని మనం నమ్ముదాం. మూహంమీద పేరురాసి పంపించినట్టే ఉంటేనూ! తెలుగు చదువర్లలో చాలామందికి పద్యస్వరూపం అంటే ఆనవాలు తెలియదు గదా అని సాక్ష్యాంధ్రప్రపంచానికి అవిడున్నాయి! 'భైరవి' అని చెబుతూ భైరవి పాడినట్టే!!

సంగీత—అల్లాయితే నన్ను పాడ్దంటావా ఏమిటి?

భావ—ఆ ఆలోచన మాటల్లో ఉన్నట్టుంది. ఆ మాటలు చెప్పవోయ్ !

సంగీత—నే పాడకనూ నోట్లోంచి ఏ కూనురాగమో పెట్టి. నువ్వు ఈ మాటలు నూసి చెప్పు నాకూ ఆ చెప్పడం ఏమిటో విందాం.

భావ—(గీతం నూసి) ఇదా! 'సకలాభూపక తాళవృత్తగతులన్ సంగీత సాహిత్యనామక విద్యాయుగళంబు పల్కు చెలికన్ పాలింపజోడై' (అని చెబుతాడు.)

సంగీత—బస్! ఇదా చెప్పడం! దీనికీ స్వరం ఉంది. ఇదీ ఓ రాగమే!

భావ—నాదం లేదని ఎవ్వడూ అనడు. కాని, నియమిత స్వరాలు అధనం అయిడుంటేనే గాని తెలుగులో రాగం అనే జనించదని గానశాస్త్రం తెలిసినవాళ్ళంటారు.

సంగీత—జనించకపోతే ఏడిసినట్టుంటే.

భావ—ఏమిటి?

సంగీత—పద్యం.

భావ—అల్లాయితే ఆసంగతి రామరాజ భూషణుడికి 'వైర్ లెస్' కొట్టు, అంగారకుడులో ఉంటాడేమో, ఆగ్రహం ఇటీవల సాక్ష్యం సమీపంలోకి వచ్చిందిట, భూమికి.

సంగీత—పద్యం అంటే నీ చదవడం అన్నమాట.

భావ—ఏవిషయం? అర్థమా, భావమా, అన్వయమా, నడకా, ఊహా, విరుపా, ఊతనా, యాసా, నొక్కు, జారుపా, ఏమిటి పాడుగా ఉంటా?

సంగీత—అన్నీ బాగున్నాయికాని, నా కది పద్యం అని

తెలియడంలేదు.

భావ—అదా! అందుకని ఎవర్ని వేడవమన్నావ్! నువ్వు సర్వజ్ఞుడవనిన్నీ, అల్లాటినీకుకూడా అది బోధపడడం లేదనిన్నీ, నీ ఊహ అయిఉంటుంది. నీకు ఇది తెలియకపోవచ్చు,ఛందస్సు చూసేశావన్నావ్! "ఏరాగం విన్నా నాకు ఒకేమోస్తరుగా ఉంటుం" దని కొందరంటారు. వాళ్ళమాటపట్టుకుని రాగాల్లో తేడాలే లేవని నువ్వు సిద్ధాంతం చేస్తావా?

సంగీత—అబ్బ! చెయ్యనోయ్! నువ్వు ఇందాకా చెప్పిన వన్నీ ఉంచి, చిన్నం ఎత్తయినా నరే రాగంకూడా రంగరించవోయ్!

భావ—ఏరాగం? ఈ మాటలకిగల అర్థభావరసాలకి సరిపోయేది చెప్పు.

సంగీత—ఏడిసినట్టే ఉంది. ఏదైతేం? ఏదోవొకటి.

భావ—అయినా, లేనిరాగం తెచ్చి దీనికి తగిలించి, ఉన్న తాళం మానెయ్యనా?

సంగీత—అబ్బ!

భావ—పోనీ తాళంకూడా వెయ్యమన్నావా? అక్కడికి కీర్తన అవుతుంది!

సంగీత—చంపుకుతింటున్నావురా, బాబూ! ఏ ఆనంద భైరవో విడిచి పదునుగా ఆ ముక్కలు కలపమంటేనూ!

భావ—ఎల్లా కలపడం? ఈ పద్యం మత్తేభం! మత్తేభంనడక కవులు చెవికోసుకునే ఒకానొక నడక! ఆనందభైరవిరాగపు స్వరాల నడక మరోటి! వాటి నడకలకి

తాదాత్మ్యం లేదు. అయినా సరే వాటిని కలపమంటే, ఒక దాన్ని చెడగొట్టి రెండోదాన్ని కాపాడి కలపవచ్చు,—ఎవరట కలపనీ—నువ్వు తాళంకూడా గమనించవు గనక. దేన్ని ఉంచమన్నావ్, దేన్ని చంపమన్నావ్? సాధారణంగా రెండూ చస్తాయి!

సంగీత—ము త్తైభంసడక ఎల్లాఉంటుంది?

భావ—'సనస నసన నాసనాస నసనా నాసాస నానానసా' అంటూ స్వరాలపొడుగుతోనే సంబంధించి ఉంటుంది.

సంగీత—ఆనందభైరవి?

భావ—(ఆరోహణ అవరోహణలు చూపించి, ఆనందభైరవి పాడి) ఈరీతిగా స్వరాల స్థాయులతోకూడా సంబంధించి ఇది ఉంటుంది

సంగీత—అరి, నీతస్సలమండూ! పాడ్తావురా! కంఠం ఎత్తలేవుగావును. అసలు, అందుకని నీకులేని విద్య విద్యేకాదని బుజువుచేసి నిమిత్తం ఏదో మడతపేచీ వేసి, ఏదైనావాదం ఓటి లేవదీశావేమో అనుకున్నాను—రిసర్చ్ వాళ్ళు ఒక్కొక్కప్పుడు తనుకే గొప్పరావాలని లేవదీసినట్టు!

భావ—అనుకో! ఒకడు అనుకోకుండా కుడా ఇంకోడు ఎల్లా జాగరపడగల్డూ? సంగతి ఇది. ఇంకో లక్ష ఉంది.

సంగీత—నువ్వుచెప్పేది కొంత నచ్చింది కాని, కొద్దిగా, ఏమాత్రమేనా, ఒక్కపిసర రాగం ఉంటేగాని పద్యం విన్లేంరా ఒకవేళ రాగం శూన్యంచేసి ఎవడేనా చదివినప్పుడు వినడవు

ప్రారబ్ధం పడితే, సచేలస్నానం చెయ్యాలి. పోనీ ఒరే! నాట
కాల్లో పద్యాలుపాడే వాళ్లు నెట్టివేస్తే ?

భావ—'నాటకం' అనేమాట అన్నావ్ అంటే కొంప
తవ్వావ్ అన్నమాట! అన్యత్రారోపణ ప్రత్యక్షంగా
చూపించవలసిన నాటకరంగంమీద స్వత్వస్థాపన చేసే గానం
అభినయక్రియకి సుముఖంగా, విముఖంగా అనేది సమస్య. ఆ
దెబ్బతోటి మనం 'నాటక పద్యోచ్చారణ' అనే సుగో
ప్రవాహంలో పోవాలి. అదో గ్రంథం!

సంగీత—ఏమైనా సరేగాని, నాకు నచ్చలేదు పూర్తిగా.

భావ—నచ్చినవాడే అయిరి పోనీ! నీమనస్సుని సుబహా
మాటబెట్టి నచ్చగొట్టకు, నీకు పుణ్యం ఉంటుంది. కొంప
మునిగిం దేముంది! ఆలోచించు! అంతవరకు మన తెలుగు
పద్య కవిత్వానికి ఉచ్చారణాలో ప్రత్యేక జన్మ సిద్ధించదు.

సంగీత—ఏమోరా, అబ్బాయి, ఇదొక అభిరుచి జనానికి.
లోకం విధవిధాలు. కవనానికి గానం అలంకారం అన్నాగా!

భావ—ఎవరి కవనానికి ఏరకం గానంమాటు నువ్వు చేసేటప్పుడు కవితా
లంకృతీ గానాలంకృతీ కూడా చూసి, సిద్ధాంతం చెయ్యవలసిం
దని నిన్ను మళ్ళీ కోరుతున్నాను. ఉభయతారకం చేస్తావని
బయల్దేరి ఉభయభ్రష్టత్వం చెయ్యకూడదుగా!

సంగీత—సరేలే. దయుంచు. మళ్ళీ కలుద్దాం.

(వెళ్ళిపోతారు)

పద్యం - అర్థం

[ఆనందం, శేషూ, ఒకబల్లకి ఎడాపెడా కుర్చీలమీద ఉంటారు]

ఆ—నువ్వు ఒక్క వాసని తిడుతున్నావుట!

శే—ఎవర్ని? ఎవడాఅన్నవాడు?

ఆ—కవిత్వాలు విమర్శిస్తున్నావుట!

శే—అంటే తిట్టడంఅనా! పోనీ. అయితే నీ కేం?

ఆ—నా కవిత్వం ఎదో నువ్వు చెప్పేస్తున్నావుటగా!

శే—నువ్వు కవిత్వం చేశావా?

ఆ—నీకు తెలియనట్టే అక్కడికి. నా పద్యాలు ఉదహరించావుట.

శే—నీపద్యాలు నేను ఉదాహరించినమాట నిజం. కాని అవి కవిత్వంకిందకి వస్తాయని నేను అనుకోలేను.

ఆ—అయినా సరే, వాటినిగురించి మాట్లాడ్డానికి నువ్వు ఎవడవ్? నీ కేం ఉన్నాయి హక్కు?

శే—నువ్వు న్యాయమున్నవాడే!

ఆ—పోనీ, నాల్లాంటి హక్కు ఉన్నప్పుడు కాస్త సాటితెలుగువాణ్ణి పొగిడి పెద్దవాణ్ణి చేసి కీర్తి తెప్పించాలిగాని నిరసించుకుంటారా ఎక్కడేనా?

శే—నేను నీ పద్యాల్ని గురించి ప్రసంగించాను గాని నిన్ను గురించి కాదు. అనవసరంగా నువ్వు పూసుకురావడం ఎందుకు?

ఆ—బిడ్డకి అన్యాయం జరుగుతూంటే చూసి చూసి ఊరు

కోలేక!

శే—ఏమిటి ఆ అన్యాయం? ఫలానా అనిపించుకుని జీవించే దిక్కులేని బిడ్డల్ని మొదట్టుగుచి గెంటి జనసముద్రంలోకి తొయ్యడం ఎందుకూ? వెనకాలే బయల్దేరడం ఎందుకు?

అ—ఆ పద్యాలన్నీ కలిపి వాట్ని 'భావకవిత్వం' కింకి వస్తాయని టూకు వేస్తున్నప్పుట నవ్వు?

శే—రామరామ! వాట్ని! వాట్నిదీ ఉత్తదీనూ! ఆపద్యాల్ని 'కవిత్వం'అని టూకు వేస్తూన్నది నువ్వు. వాటి 'భావం'గనక ఏమిటో నాకు బోధపడితే తక్షణం ఆ టూకు నేను ప్రారంభిస్తాను.

అ—సరి సరి ఇదోటా! నీకు ఇంతా చేసి ఆ పద్యాలు తెలియనేలే దన్న మాట!

శే—భస్తే! (అని తల కదిపి చెయ్యి ఊపుతాడు.)

అ—(కొంచెం చిరునవ్వుతో) అల్లాంటప్పుడు నువ్వు నోరు మూసుకోడం ప్రశస్త మేమో, మన్లో మనమాట! అజ్ఞానంలో ఉండి అల్లా ఉన్నట్టు తెలిసింతరవాతకుడా, తనఅజ్ఞానం గురించి అల్లరిచేసుకునేవా డుంటాడా, సినిమాలో "చెప్పు!" లాగ?

శే—ఎన్ని మాసిగలేనాసరి పడి, ఎంత అప్రతిష్ఠకే నానరే దోసిడట్టి, ని మాటల్లోఉన్న సంగతి గ్రహించి తద్వారా తరించవచ్చని!

అ—అయితే ఆక్షేపణ ఎందుకూ?

శే—తెలియలేదని చెప్పడం ఆక్షేపణకాదు.

ఆ కోట్లాది జనంలో నువ్వు ఒకడవ్. నీకు ఒక్కడికే తెలి యలేదని నే ఏడవనా?

శే—పోనీ వద్దులే!

ఆ—అసలు నా కవిత్వం బంగారం.

శే—నాకి చెప్పాలి, నీదో దాందో!

ఆ - గుర్రంలా కదంతొక్కరకం, నా పద్యం.

శే—నీకే తెలియాలి గుర్రమో మరోటో! నాకు తలా తోకా తెలియలేదు.

ఆ—అయితే, ఓపని చెయ్యాలి, చేస్తాను, నాసామ్ము ఎంత మంది తిన్నారు కారూ!

శే—మొదట్లో! తరవాత నువ్వు వాళ్లనే తినేశావేమో! ఇప్పుడు సొమ్ముసంగతి ఎందుకు? ఇదా అర్థం?

ఆ—ఓ సఘుంటువు కొని నీకు దానంచేసుగుంటే నీకు అర్థం తెలుస్తుందేమో అని.

శే—ఎక్కడి కక్కడికే! పోనీ ఇల్లావారెయ్ సఘుంటువు, దక్షిణ అక్కర్లేకుండా దానం పట్టేస్తాను!

ఆ—నీకు సరిగ్గా చూసుగోడం తెలియదేమో?

శే—నే నేదో తంటాలుపడతానులేస్తూ.

ఆ—అమ్మో! ఎంతాసీ! ఇదా ఎత్తూ!

శే—ఇదా ఎత్తూ, దాటుగుపోడానికి! గంటసేపు ఇతరపన్లు కట్టిపెట్టి ఈపద్యాలు పుచ్చుగుని కూచ్చున్నాను. నీదయవల్ల మాటలు తెలిశాయి. తెలియక ఏంజేస్తాయి? "పరిపరి వీలు క

ద్బుర హర క్షణనుడు'' "స్వాంతన స్థిత బిడౌజ'' వగైరాలగురించి కంటె నీ పద్యాల్లో మాటలకు ఎక్కువ నిఘంటువులు కోరవు. కాని వీట్ల భావం ఏమిటో తెలియదు కాక. 'దీనిభావ మేమి తిరుమలేశ' అనే పాడుపుస్తక పద్యాలైనా పెంద్రాళ్లే తేలాయి గాని, ఇవి తోడూ పెనూ తేలకుండా వచ్చాయి. సతీకి 'గో త్రాణనూమేకయూ !' అన్నట్టుంది.

ఆ—అసలు ఈపద్యాల్లో చూడవలసింది భావము, అర్థం కాదు. నేను రస కవిని.

శే—ఏ పద్యాల్లోనైనా అంతే. మాటలకి అర్థాలద్వారా భావం కలగాలి. "అర్థనశంబున నమునను భావంబు'' అనేది నమ్మవ్? 'భావసంగతి గతుపట్టు రసము'.

ఆ—నమ్మనగాను. అయితేం? నువ్వు, 'తెలియమాడను' అని కూచున్నావుగా! నా గ్రంథాలు, ని గ్రంథం న నెంజె య్యావు? నీకు ఊహ నే నిక్కట్టి చెప్పిస్తున్నా! అనుగాహ నకి ఉగ్గత పడవాలి. కవి సమయాలూ సంప్రదాయాలు తెలి యాలి.

శే—తెలుసును.

ఆ—ఇష్టం ఉండాలి. రసికత్వం ఉండాలి. అనూహను కూడ దు. ఇన్ని సరిగ్గా ఉన్నా భావం తెలియకపోతే, ఈ కవిత్వా నికి ఇన్ని నీళ్లు వదులుకో.

శే—తిలోదకమా? అబ్బే! అప్పుడే? ఉండు. వెంకాగాం దూ ఆలోచించనీమరి! నువ్వనేది బాగానే ఉంది. నాకు భావం

ఆస్వాదించే శక్తి లేకపోకూడదూ? కావచ్చును నీశక్తి ఎక్కువ. నాభావుకుశక్తి తక్కువ కావచ్చును!

ఆ—కావచ్చేమిటి, చూశావ్! నువ్వు ఇంకా కొన్నేళ్లు తంటాలుపడితేగాని ఈకవిత్వపు అంతస్థుకి ఎగబ్రాకవ్. అల్లా ఎగిరాతేగాని నీ కిది తెలియదు.

శే—కాని, నీలో కొన్ని తికమకలు ఉండి ఉండవచ్చు. నీ ఆలోచనలోనూ, నీ రచనలోనూ...

ఆ—గ్రహింపు లేదని తెగేసి ఒప్పుకుంటూ, పైపెచ్చు తప్పులుచూపా ఎంచకుమరి! నాలాంటివాడి అఖండాలోచనకి తప్పులు టూ ఉండడమూ నీలాంటివాళ్లు ఎంచడమూనా? దశ, కర్మ!

శే—ఏ ఆలోచన స్పష్టంగా ఉండదేమో!

ఆ—ఉండకేం!

శే—సక్రమంగానూ సంక్షిప్తంగానూ ఉండదేమో!

ఆ—ఉండకేం!

శే—సమగ్రంగాదేమో!

ఆ—కాకేం?

శే—అన్నీ సరిగ్గా ఉంటే, ఎవడికో ఓడికేనా, ఎప్పుడో ఏదు బోధపడితీరాలి ఎప్పుడైనాసరే. కాని, నీ ఆలోచనని పూర్తిగా బయటపెట్టేరచన కాదేమో నువ్వు వ్రాయించానికి పాటేస్తూ న్నది?

ఆ—నీకు వెంటనే బోధపడితేగాని ఒకరచనలో సరియైన

ఆలోచనే లేదన్న మాటా?

శే—ఎంత నెర్పిగా మాట అడావ్?

ఆ—నీకు చేతకాదా? నేర్పుగోవాలా?

శే—ఎల్లా గ్రహించావ్?

ఆ—ఈకవిత్వాన్ని నువ్వు 'భావకవిత్వం', 'అభావకవిత్వం', 'ముభావకవిత్వం' అన్లేదూ! ఇంకా తేలిగ్గా 'బావకవిత్వం' అనికూడా అన్నావుట! అక్కకి బావ ఏమవుతాడో తెలుసా?

శే—అమ్మకి నాన్నలాగే అవుతాడు! అన్నీ నువ్వే అనుకుంటున్నావు. ప. వచ్చే వార్తల్లో ఉండే అసంస్కారాలు చూసుకోడమే కష్టంగదా, పైగా నువ్వు వెళ్ళి సంగతులు కనుక్కుని అసందర్భాలు పెంచుగోడం ఎందుకు? నాకు తెలియంది ప్రతీదీ కవిత్వం కాదు అనుకునే మూర్ఖత్వంలో నేను ఇంకా పడలేను. నాకు తెలియకపోతే, ప్రాజ్ఞులు, దోషజ్ఞులు, అనుభవజ్ఞులు, రసజ్ఞులు ఉన్నారుగా! నిఘంటువులు ఉన్నాయిగా! పలు ముఖాలా చూసి ఎక్కడా సాయం దొరక్కపోతే ఏమవుతుందోగాని ఈలోపల తొందరపడి ప్రతీదీ కొట్టిపారెయ్యను. కవిత్వకళకి ఉన్న ప్రత్యేకలక్షణం ఒకటి గమనించాలి. మనకి దాని సారస్యం గ్రహించేపాటి తాఖతు లేకపోయినా అందులో మాటలకి అర్థాలంటూ తగులడిఉంటాయిగనక, సాహిత్యంలో మాటలకి లోకంలో సిద్ధించిన అర్థాలు నిల్చిఉంటాయిగనక, ఎల్లానో అవి సంపాదించి, మనం కూడా, కవియొక్క హృదయగర్భంలో ప్రవేశించలేకపోతే అదేపోయె, అధమం

సముఖానికైనా వెళ్ళిపడచ్చు. ఇల్లా వెళ్ళిపడడం గానంలోనూ చిత్ర రచనలోనూ శిల్పంలోనూ అంతగా వీల్లేదు. ఒక వేళ ఒకకవి రచించిన పద్యంయొక్క జీవసారస్యాలు గ్రహించినవాళ్లు భూగోళంమీద లేరనుకుందాం. పోనీ కవి ఉంటాడు. అతనికైనా తన కవిత్వపుమర్మాలు కొంతవరకైనా తెలిసి ఉండవ్? ఇప్పుడు నేను నిన్ను మొహమాటపెడితే నీ పద్యానికి నువ్వు అర్థం చెప్పవ్?

ఆ—అసలు అర్థాలు చెబుతూకూచోడం నేను ఒప్పను. కవిత్వం ఆనంది. చాలతే ఏకలాటుగా ఆనందించాలిగాని, దాన్ని ముక్కముక్కలు చేస్తే దాని సొగసే పోతుంది. కవిత్వాన్ని చెక్కలు చేసేవాళ్ళు, దాన్ని రక్షించి వదిలేసేవ వచనమో పట్టు గుంటే మంచి దనుకుంటాను.

శే—నేను ఆస్వాదనలో ప్రథమదశగురించి మాట్లాడుతున్నాను, నువ్వు చరమదశగురించి చెబుతున్నావ్! ఆస్వాదన కూడా తెలిసినవాడవు నువ్వొక్కడవేనా?

ఆ—నా వయస్సు చిన్నదైనా నా హృదయం అఘాతం.

శే—అందరికీ అంతే.

ఆ—నా హృదయం మరీనూ. ఒక్కొక్కప్పుడు మిక్కిలి పరవశంగా, ఒకవిధమైన ఆనందంగా, చెప్ప వీల్లేని ఒకానొక మోహ్నరుగా, నా మనస్సు అయిపోతుంది. అప్పుడు అమాంతంగా ఈ ప్రకృతిలో సశరీరంగా లీనంఅయిపోవాలని నాకుఉంటుంది. మళ్లీ పద్యం పూర్తిచెయ్యడంగోల ఉండబట్టి ఆగిపోతూంటాను.

శ్రీ—ఒకవేళ నీకు ఏదేనా స్త్రీయేమో వినంతా? హృదయగమనై ఆగిపోకూడదూ?

ఆ—సద్గురుప్రాయులు అల్లాంటివేళల్లో శ్లోకాన్ని రచిస్తారు. కాని, నేను అట్టి సమయాల్లో షెల్లీ, కీట్సు లాగ అయిపోతాను.

శ్రీ—వాళ్ళెవరు?

ఆ—నాకున్నట్లేనే చిన్నతనంలో...

శ్రీ—వాళ్ళకి నీకున్నట్లే నువ్వు అనుకుంటున్నావా? నీకున్నట్లే వాళ్ళు వెనక అనుకునేవారా?

ఆ—సరిగ్గా నాకున్నట్లే వాళ్ళు అనుకునేవారు పూర్వం!

శ్రీ—వాళ్ళతో అన్నీ అన్నీ సామ్యం తెచ్చుకోడం నీకు శ్రేయస్కరం కాదు. నువ్వు నేనన్నట్టు, చిన్నతనపు లక్షణం ఉంటేనరా కవిత్వరచనకి?

ఆ—నీ పోటికి గాను కాకుండా ఉంటేనా! అప్పుడు నా మనస్సులో జరిగే పరివర్తనాలు అసలు మాటల్లో అనడానికి వీలే ఉండదు.

శ్రీ—పోనీ నువ్వు ఊరుకున్నావుగనక నా! ఊరుకోడానికి వీలుండదుగానను!

ఆ—అంత బ్రహ్మానందదాయకమైన ఆ నా చిత్తవృత్తిని నేనొక్కణ్ణే అనుభవించి ఊరుకుని పైకి అనకుండా ఉండడంఅనేది చాలా అక్రమంగా ఉంటుందేమో అని భయం. అందుచేత యథాశక్తిగా మాటల్లో అది చెబుతూంటాను. నీఅంత తెలియనివాడికి అది బోధించడం అసాధ్యం.

శే—నువ్విది రాసింది తెలిసినవాడికా? నువ్వు పండితకవివా? పోనీ నాచన సోముడవే, గణపవరపు వేంకటకవివే! ఏ పండితుడికీ ఇది తెలియదే! కొరుకుపడదే! ఇది బోధపడితేనే పండితుగావును నీ ఉద్దేశంలో! లేకపోతే పండితుడు కాడంటావు తీరిపోతుంది! నీ హృదయం సమీపించడానికి ఎంత పండితుడై వెళ్లాలో కదా! నువ్విచ్చే పదాలు ఛేదించి అర్థంచూసుకుని అవి సంపుటీచేసుకో గలవాడికి భావం పుట్టాలా అక్కర్లేదా, నీకు ముందు పుట్టి ఉండడం నిజమేఅయితే? స్పష్టభావం ఏదీ ఇతరులకు నీమాటల వల్ల పుట్టకూడదు అని రాసిఉండవు కద!

ఆ—నే చెప్పదలిచింది ఆ ముక్క ల్లోనే చెప్పేశాను! అవి స్పష్టంగానే ఉన్నాయి.

శే—నువ్వు చెప్పదలిచిందానికీ చెప్పగలిగిందానికీ తేడా ఉందేమో? చెప్పినవాళ్లో లోట్లూ సమస్యలూమాత్రం స్పష్టంగా ఉన్నాయి.

ఆ—మెచ్చుకోవలిసొస్తుందేమో అని భయపడే వాళ్ల మాట అల్లానే ఉంటుంది.

శే—నీమాటలు జనాన్ని దగ్గిరికి లాక్కోవాలి.

ఆ—అవసరంలవాళ్లు నావటి హృదయంగలవాళ్లు అవాలి.

శే—అచ్చంగా నీ వంటి హృదయం నీకే ఉంటుంది. దేశ కాలాలకి అక్రమణ గమనాలు ఉండడంచేత ప్రకృతిలో, నాటకపు సంగీతానికిలాగ "వన్సుమోర్" ఉండవ్!! నీ మాటలు బతికున్న మనుష్యులకి రావు. అందుకని ముందు మానవహృదయం

ఏమిటో చూడు.

ఆ—మానవులసంగతి నాకెందుకు ? నా ఆనందంకోసం నేను రాసుగున్నాను, రాసుకుంటాను. కోకిల ఆనందం కోకిల పాడుకుంటుంది.

శే—కాకి ఆనందం కాకి కూసుగుంటుంది. కాని ఎవరికేనా చెవినిగాని పడితే 'హుష్' అంటారు. నీయిష్టం వచ్చింది రాసి అట్టేపెట్టుగోక, అది నువ్వు ప్రచురించా వెందుకూ, ఇతరమానవులకోసం కాకపోతే ?

ఆ—నాయిష్టం; సకాలీనుల్లో ఎవరేనా మెచ్చుకోగలరేమో చూద్దాం పోనీ అని.

శే—'పోనీ' అంటే ?

ఆ—అంటేనా? "ఏ కృతి రచియించిరేని సమకాలము వారలు మెచ్చరేకదా" అని ఎరుగుదువు.

శే—మంచి కవిత్వంకూడా సమకాలంవాళ్లు మెచ్చకపోవచ్చు. అందుచేత విలోమంగా, సమకాలం వాళ్ళు మెచ్చుకోడానికిగాని, మరోటి చెయ్యడానికిగాని వీలు లేని స్థితిలో ఉండేదల్లా మంచికవిత్వం అనా నీ సిద్ధాంతం? మెప్పుఉండదని తెలిసి అచ్చెందుకు వేశావ్? అచ్చు పడిందల్లా శాశ్వతం అవుతుందని గావును నీఊహ. మానవహృదయాల్ని పట్టుగుని నిలవాలిగాని ఏదేనా, కాగితాన్నీ తాటాకునీ పట్టుగుకాదు. వేదం ఆదినించీ ప్రెస్సులోంచా వస్తా? ప్రపంచంలో కసిగల జనం ఉంటారు. దేనికేనా రచనకి విలవఉండి అది వాళ్లని ఆకర్షిస్తే, వాళ్లు

కంఠపాఠంచేసి దాన్ని నిలబెడతారు.

ఆ—అర్థం తెలియకపోయినా వేసంకంఠతా పట్టడంలేదూ కొందరూ, అల్లానే నా కవిత్వం పడతారు.

శే—తమకి అర్థం తెలియకపోయినా అర్థం తెలిసినవాళ్లు మానవరూపంలోకూడా కనిపిస్తూండడంవల్లా, అసలు దానికి అర్థంఅంటూ ఒకటి ఉండితీరడంవల్లా,తమ అల్పప్రజ్ఞల్తో ఆ అర్థం అవగాహన చేసుగోడానికి జీవితాలు చాలవేమో అనేభయం వల్లా, కొందరు కంఠతా నేనా పడుతున్నారు.

ఆ—ఎవరో గట్టివాళ్లుండి నా కవిత్వం అంతే చేస్తారు. "విపులా చ పృథ్వీ" అన్నాడు భవభూతి.

శే—భవభూతి అన్నమాట ప్రతీఆషాఢభూతీకూడా అనడం మొదలెడితే, నువ్వుమాత్రం ఒప్పుగుంటావా? అతడు ఎందుకు, ఏసందర్భంలో, ఏరీతిగా అన్నాడూ?

ఆ—నీవి మొండివాదనగాని, నువ్వనేమాట్ ఏమిటీ?

శే—నువ్వురాసేది తెలిసేటట్టు, తెలియడానికి, తెలుసుగుని మరీరాస్తే బాగుంటుందని.

ఆ— అయ్యో మూర్ఖుడా! తెలిసేటట్టు ప్రతీ పనికిమాలిన తెలుగువాడూ రాయగలడు. వెయ్యేళ్ళనించి తెలుగులో ఎంత మంది తెలిసేటట్టు రాయడంలేదుగనక! నేవచ్చేదాకా ఒక్క పీనుక్కైనా ఇలారాయడం చేతయిందీ? కవిత్వంఅంటే అనేక రకాలది ఉంటుంది. కవిత్వం అనేమాటకి అర్థం పిరాయిస్తూ ఉంటుంది. ఈకవిత్వంలో సంగతి, వస్తువు, పదార్థం ఫలానాఅని

ఇదమిత్థం అని కవికే తెలియదు, కాని గొప్పభావం లోపల ఉంటుంది. "ఏమి టేమిటి ?" అంటూ చెప్పవంటు ప్రశ్నలు ఈ కవిత్వంలోనూ వెయ్యకూడదు, గానంలోనూ వెయ్య కూడదు.

శే—అందులో ఒకగొప్పభావం ఉంటుందా ? లేక, ఉంది అని మనం ముందే అనుకోవాలా ? అల్లా అనుకుంటే, భావం లేంది ఏదీ ? అభావమూ ?

ఆ—ఇటూ అటూగుడానూ ! ఇక నే తెలుసు కోడం గురించా ? నేను రచనసమయంలో సమాధిలో ఉంటాను.

శే—ఇప్పుడు స్పష్టార్థం ఇస్తున్నాయి నీ మాటలు ! సత్క్షే పంలా ఉంటూ సమాధికర్మంఏమిటి నీకు ?

ఆ—"ఏకాగ్రత" అన్న మాట. అప్పుడు నేను తన్మయత్వం చెంది ఉంటాను. గొప్పగొప్ప రవీంద్రాదులు అంతా అంతే. నా కప్పుడు మానవులు జ్ఞప్తికి రారు. ఏం పదాలు పడ్డాయో, పడలేదో నాకూ తెలియదు. ఏదో పద్యం చక్కా వస్తుంది. రచించి పారేస్తాను ; బస్.

శే—అల్లాఅయితే, నీ అపూర్వోద్రేకంతో కూడిన నీ ఉత్కృష్టభావన చల్లారి, నీ అఖండాలోచనతో మిళితమై, నీ విస్మృతతన్మయత్వంలాంటిది ఇతరులకి కలిగించడానికి వీలైన సక్రమభావపరంపర జనించి, ఉచితభాషలో గడ్డకట్టి వెలిసే వరకూ ఆగకుండానే నీ రచన ప్రారంభిస్తావా ఏమిటి ?

ఆ—ఓ. తక్షణం. అప్పుడే కవిత్వం వేడివేడిగా ఉండడం.

అసలు నా కవిత్వం శృంగారదేకప్రముఖ్య, రసధార. అందుకని దాన్ని వేరే తెలుగుమాటల్లో పెట్టలేం. ఇంకో భాషలోకి దాన్ని తర్జుమా చెయ్యడం అసాధ్యం.

శే—బాగా నేడు. అర్థమై అపూర్వస్త్రీగా తర్జుమా తద్దినం! స్వభావవాళ్ళల్లో పెద్దలకిగనక ఇది అభేద్యంగా ఉంటే, తర్జుమా తవాయి కలియుగంలో రాకపోవచ్చు.

ఆ—ఏమో, వచ్చినాసరే, మానినాసరే. రాయడం అవతల గిరవాటెయ్యడం నా పని. అర్థజ్ఞానం లేని వాళ్లు దాన్ని హేళనచేస్తారు నాకు లెక్కలేదు.

శే—అందుక నేనా ఇతరుల్ని అంత కసుక్కుని, నన్నంత అడిగావు ?

ఆ—అందుకు కాదు మనుష్యులికి మాత్సర్యాలు ఎంతవరకుంటాయో చూద్దాం అని. హేళనకి హద్దుండాలి. నా కవిత్వం విని, కిక్కురుమనకుండా నోరెత్తకుండా ఆగిపోవడం చేస్తే, కొందరు జనానికి లోపల ఎంతోంత దుర్ధ. వాళ్ళే అడ్డదిడ్డపు ప్రశ్నలు దీన్ని గురించి. పౌరుషం ఉంటే తమరుకూడా ఇల్లాంటిది రాసుకోగూడదూ ? నువ్వు చెప్పగలిగితే ఇల్లాంటికవిత్వం చెప్పు చూస్తానూ !

శే—నేనా? శాస్త్రం చెప్పనట్టుంది. నాతరమా! నూటికో వెయ్యికో నీబోటివాడు ఉండచ్చు.

ఆ—అంత అపరూపమైంది నేను చెప్పకూడదనా,నీ వాదం?

శే—రామ రామ ! అపరూపం కానిదికుడా చెప్పమనే !

తెలిసింతరవాతగాని అది అపరూపమో సామాన్యమో తెలియదు! ప్రతీ పుంతా తొక్కి-చూడ వలిసిందే. అదో పుంత!

ఆ—నేను భాషకి సేవచెయ్యడం నీకు అయిష్టము '

శే—భాష ఏ ఒక్కడిసొమ్మూ కాదు. ప్రతీ మనిషీ భాష వాడతాడు. మామూలుగా మాట్టాడ్డంలోనే కొందరు 'ఆహా!' అనేటట్టు మాట్టాడతారు. అది భాషాసేవ కాదా? ఎదేనా కాగితంమీద రాసింతరవాతా ఏమిటి కవిత్వం అవడం? పత్రికకి రాసినవాళ్ళు మాత్రమేనా భాషాసేవ చేస్తూన్నది? రాయనక్కర్లేదు. భాష ఆడడం వాడడం అసలైన భాషాసేవ. అది జనం అంతా చేస్తున్నారు. వాళ్ళు కష్టపడి ఆర్జించింది నొల్లుకుని కవి తందే అంటున్నాను. భాష సముద్రం లాంటిది. సముద్రంలో అట్టడుగున పడిపోకుండా పైపైకి తేలగలిగిన మంద్రపర్వతంలాంటిదాన్ని ఆధారంగా చేసుగుని సంగతి సంగర్భాల్ని కవ్వంగా చేసుగుని నాలికలనే తాళ్ళతో, జనం అంతా కలిసి మథనంచెయ్యగా చెయ్యగా బయల్దేరే హాలాహలాన్ని లయకర్తకి వదిలేసి అమృతాన్ని మాత్రం తనకి చేతయినంత పట్టి నిలిపేవాణ్ణి కవిఅంటారు. కవి తనజీవితం అంతా ప్రజలు ఆడేమాటలు విని, తన ఆలోచన అంతా ఆ పదాలల్లో చేస్తే, తన భావాన్ని జనహృదయాలకి వీలైనంత తక్కువశ్రమతో పాకించవచ్చు. కవి ప్రతిభగలవాడుగనక, ప్రజలభాష నిమిషంలో పట్టగలడు. కాని, కవి వాడినభాష యావత్తూ ప్రజలకందరికీ అబ్బడంఅనేది ఓపట్టాన్ని ఉండదు. ఒకవేళ ఆ కవి

అఖండుడైతే అబ్బవచ్చు. అప్పుడేనా విశేషకాలం పడుతుంది. అందుకని భాషా సేవగురించి ప్రసంగంలో ఒకవ్యక్తి చెయ్య గలిగినపని మాత్రమే చెప్పడం అవసరం! అందులో, నీ భాష వింతభాషకూడానూ!

ఆ—నాకు మామూలు సందర్భాలు తగుల్తూంటే నేను మామూలు భాషలో రాసేసి ఉండేవాణ్ణి. నాకు తారసిల్లేవన్నీ వింతసందర్భాలూ కొత్తసంఘటనలూనూ! వీట్టికి కవిసమ యాలూ భాషాకడా వింతగా ఉండాలి మరి, నేనేం జెయ్యను?

శే—సందర్భాలూ సంఘటనలూ ఎంత వింత రకంవేనా కావచ్చు. అవి, పైకి చెప్పగలిగిన వ్యక్తి వ్యక్తికీ వేరు వేరుగాకుడా ఉండచ్చు. కాని ఎల్లాంటి పరిస్థితుల్లో నేనా సరే, ఎవడైనా ఒకమానవుడు, అనగా శిలావిగ్రహం కానివాడు, తన భాష వాడు, ఎట్లా ఎట్లా ఆలోచించిఉండేవాడో అట్లా ఆలో చించి అప్పటి చిత్తవృత్తిని మాటల్లో బంధించేవాడే కవి. అందుచేతే, ఎప్పుడో పూర్వం ఒక్కొక్కకవి రాయుగా నిల్చి మనదాకా వచ్చిన పదాలవల్ల మనకి జనించేభావం మన మనస్సులోకుడా అనాదినించీ వాసంచేసిఉంటూ, అప్పుడు కవిచేత నిద్దట్లోంచి లేపకొట్టబడ్డట్టు కనిపిస్తుంది. నీకు వింత భాష బయల్దేరడానికి కారణం నీ స్వాంతపైత్యం అయి ఉంటుంది. స్వాంతపైత్యం స్వాంతానికి ఖర్చుపెట్టుగోడం మంచిది గాని, దేశంమీద రుద్దడం ధర్మమా?

ఆ—ఏమిటి నీమాటలూ? కుమిలిపోయిన హృదయంతో

మానవజీవితంయొక్క పునాదుల్లోంచి పైకంటా ఉండే ప్రణయాది రహస్యాలు వెల్లగించి...

శే—ఒప్పుగున్నాం !

ఆ—నా సున్నితమైన మనస్సులో వాటిని భరించలేక...

శే—కావచ్చు !!

ఆ—మనస్సు విప్పి...

శే—విప్పి చెప్పాలనుకుని, భాషతో దాన్ని తాళం వేసేస్తున్నావ్. "ప్రకటయు గూఢయునునగు సరస్వతి" అన్నవాళ్ళిద్దర్నీ కూడా ఏమంటావో తెలియదు. నీ తరం దాటించిరవాత ఎవళ్ళైనా ఏదేనా భావం తమరిదని ప్రకటిస్తే అదికూడా నీ పద్యాల గర్భంలో ఉందని పేచీకూడా పెడతావేమో !

ఆ—అన్నట్టు జ్ఞాపకం వచ్చింది. నేను ముందు ముందు శతాబ్దాల జనంకోసమే రాస్తూంటా !

శే—ఈమాట బాగుంది. వ్యాకరణాలూ నిఘంటువులూ ఎదురుగుండా పెట్టుకుని కొందరు కవిత్వం చెబుతారు. వాళ్లు రానేని గతించినవాళ్లకోసం. నువ్వు ముందుముందువాళ్లకోసం రాయి. "మనం మాట్లాడుకునేగి ఓ తాటాకుగ్రంథంమీద రాసి పారేశామంటే ఓ రెండువందల యేళ్లయేసరికి ఓ టాబా కోపనిషత్ అవుతుంద" అన్న గిరీశం మాటలు నీకు శరణ్యం గావును! బతికున్న కవులు కొందరైనా అట్లా వెనకాముందూ చూడగలవాళ్ళున్నారు నయమే. కాని, బతికున్నవాళ్ళ కోసం కూడా రాయడం ధర్మం. ఒకరోజులో ప్రపంచం బోలెడు

సాగిపోతోంది. నిన్నటిదే ఈవేళ అక్కర్లేదు. ముందుముందు వాళ్ళకి మనమాటలు దిగమడుపుకేనా పనికిరాకపోవచ్చు. బతికున్న వాళ్ళల్లో కొందరేనా హర్షిస్తే వాక్కు సఫలం అనుకోడంలో ద్రోహం లేదు.

ఆ—ఇంత మీమాంసలో పడితే నువ్వు దమ్మిడీ యెత్తు రాయలేకుండాపోతావు చివరికి, జాగ్రత్త! నా కవిత్వం ప్రకృతిని అనుసరించి ఉంటుంది.

శే—అంటే !

ఆ—ప్రకృతికి అర్థంఏమిటి ? ప్రపంచానికి అర్థంఏమిటి ? జీవితానికి అర్థం ఏమిటి ? ఏదో ఉంటుంది, ఉండితీరాలి, మనం చెప్పలేం ! అల్లానే నా కవిత్వంకూడానూ! ఇదీ, ఒక మిథ్య. పురుషుడికిమల్లే ఇదీ అవాఙ్మానసగోచరం !

శే—అగమ్యగోచరం ! అల్లానే కానీ. ఎవరిఇష్టం వారిది. నీ యందుండే మమకారంకొద్దీ ఇంత అనవలిసొచ్చింది.

ఆ—అర్థం అయో కాకో, తిట్టడానికో దీవించడానికో, ఎందుకైతేం నువ్వుకొంతసేపు నా మాటలుపుచ్చుకుని కూచోడమే నాజన్మకి సార్థకం ! నీవంటివాళ్ళు మరినలుగురు నామాటల్లో అర్థంలేదని గోలచేసినకొద్దీ నాకు సుఖం. ఎల్లాఅయితేం, నా మాటలకి ఒకవిధమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. అంతేగా ఎవరు కోరుకున్నా !

శే—నిందాస్తుతులు నీకున మంగనక నమస్కారం. అయినా, నీ మాటలున్న కాగితం పట్టుకుని ప్రతీవాడూ నీ దగ్గిరికి

రాదుకదా!

ఆ—వచ్చినా లాభంలేదు.

శే—మనిషిమనిషికీ గిరకీ నువ్వూ వెళ్ళలేవుకదా!

ఆ—వెళ్ళను!-నా కేంపనీ!

శే—ఈ మాటలఅర్థం ఏమిటి అని నిన్ను, కూడదని తెలిసీ, అడిగాను. ఒక వేళనువ్వు చెప్పగలిగి ఉన్నా అది ఒప్పుకోక పోయే వాణ్ణే. ఎందుచేతంటే, చెప్పదలచింది ఆముక్కలు చెప్పాలిగాని నువ్వుకాదు. నువైతే, అందులో లేనిపదాలు కొన్ని సర్దడం, ఈ పదాలుచూసినప్పుడు పండితుడైనవాడికికూడా స్ఫురించని కమామీషులు కొన్ని జొప్పడం లాంటి గారడీలుచేసి ఏదో అర్థంతియ్యొచ్చు.

ఆ—అసలునేను పద్యం పాడేసరికి నన్ను అర్థమే అడగరు.

శే—క్షమించు. పద్యంలో ఉండగల కవిత్వానికి, అగమ్యత్వం మొదటిపూత! రాగాలుతియ్యడం రెండోపూత!! సగం వినపడి కడంసగం వినిపించకుండా మింగెయ్యడం మూడో పూత!!! పూతమెరుగులు కవిత్వంకింద కి రావు. ఎల్లానో జనాన్ని ఆకర్షించడంకాదు నీ పని; ఆకర్షణ సక్రమంగానూ, సవ్యంగానూ ఉండాలి. పాత్రప్రతిష్ఠచేసి ఆకర్షించు. మొదట్లే నువ్వు అతీతుడవని బయల్దేరకు.

ఆ—జనం అంతా మూర్ఖులు. నే నేంచెయ్యను?

శే—మూర్ఖుల్ని ప్రేమించు. వాళ్లని పాడలగొట్టకు. ఎవర్ని ఉద్దేశించి రాస్తావో వాళ్ల సంగతి గమనించు. వాళ్లభా

షవాడు. వాళ్ల అంతస్థులో చేరు.

ఆ—పోదూ! నేను కవిని. కవిత్వం చెబుతాను.

శే—నువ్వు మాటలు చెప్పు. అవి వెళ్ళి జనాన్ని ఆకర్షించే టట్టు చూడు. అప్పుడు అవి కవిత్వం అని జనం అంటే, నువ్వు కూడా అనుకో. కాలమే కవిత్వాన్ని నిర్ణయిస్తుంది.

ఆ—మన తెలివి అవతలవాడికి ఏమీ తెలియదు అనడం లోనే ఉంటోంది.

శే—ఎక్కడున్నా సరే, అసలుండేను పోతాను.

(అని నిష్క్రమిస్తాడు. తెర.)

వే ష ం త గా దా

[సభనిమిత్తం సరంజాం అయి ఉంటుంది. వేదిక. దానిమీద అధ్యక్షుల వారికి ఒక కుర్చీ. బల్ల. దానిమీద నల్లగుడ్డ. రెండు దీపపు స్టాండులు. ఎదట చాపలూ, తివాసీలూ, బెంచీలూ, కర్రకుర్చీలూ వగైరా. జనం కూర్చునిఉంటారు. కొందరు వస్తూంటారు. శేషు, ఆనందం, సభాపతి, భావరాజు, రత్న శాస్త్రివగైరాలు వారిలో నాయకులు. ఉపన్యాసకుడైన బల వంతరావు వస్తాడు. కార్యదర్శి ఆయన్ని, నమస్కరించి, ఒక కుర్చీ చూపెట్టి గౌరవిస్తాడు. సంగీతరావు దర్జాగా వస్తాడు.]

ఆనం: రావోయ్, రా. (అని తనపక్క ఖాళీచేస్తాడు).

సంగీ: (వెళ్ళి అక్కడ కూచుంటాడు).

శాస్త్రి : కార్యదర్శిగారూ! అధ్యక్షులు, బసలోంచి బయల్దేరిన ట్లేనా?

కార్య : చిత్తం ఏం అల్లా అడిగారు? అది తెలియకపోం కంటె వారే యిుంచొస్తారు.

శాస్త్రి : ఏమీ లేదు, వచ్చింతరవాత జరగవలసిన లాంఛనాలూ దానాదీనా సభ ప్రారంభించే సరికి ఆలస్యం అయిపోతుందేమోనని.

సంగీ : కాదు

శాస్త్రి : ఏడిసినట్టే ఉంది. ఈ సభకి ఈ రోజున ఫలానా వారు అధ్యక్షత వహించాలని ఉపపాదించడం వగైరాలు జరక్కుండానే అధ్యక్షుడు వెళ్ళి కుర్చీలో కూచుంటాడా?

సంగీ : సర్వమూ యిుందే స్థిరపడిపోయి నవరసరావుగారు అధ్యక్షుడు అని అందరికీ తెలిసే ఉన్నప్పుడు ఆయన ఇల్లా వస్తూనే అల్లా వెళ్ళి కుర్చీలో కూర్చోవచ్చులెండి. తమరు ఊరుకోండి. తమకు "ఎట్టికెట్టు" తెలియదు.

శాస్త్రి : ఏమో! ఆ వెధవటికెక్కట్టు నాకు తెలియదు.

[కారు చప్పుడు వినబడుతుంది. కారు ఆగినట్టవుతుంది. అధ్యక్షుడైన నవరసరావుగారు వస్తూంటే కార్యదర్శి వగైరాలు ఎదురుకోలు ఇస్తారు. ఆయన చిరునవ్వుతో వెళ్ళి గబగబా వేదిక ఎక్కి అగ్రాసనాధిపత్యం వహిస్తారు. కార్యదర్శి ఆయన మెళ్ళో దండవెయ్యగానే ఆయన దాన్ని ముళ్ళకంచె తీసేసినట్టు తీసి బల్లమీద పెడతాడు. అందరూ చప్పట్లుకొడతారు.

నవరసరావుగారు ఒకసోడా తీసుకుంటారు. తరవాత ఆయన తనఎదట బల్లమీద పెట్టిఉన్న కాగితపుముక్క తీసి, సులోచనాలు తుడిచి, పెట్టుకుని, చూసి, సకిలించి, లేచి]

నవ: కార్యక్రమములో, అనగా ఈ ప్రణాళికలో, మొదటి అంశము దైవప్రార్థన.

[అని చెప్పి కూర్చుంటారు. కార్యదర్శి సంగీతరావు కేసి చూసి తల ఎగరేస్తాడు. సంగీతరావు వేదిక సరసకి వెళ్ళి నిలబడి, కళ్ళు మూసుకుని, చేతులు జోడించి, గొంతిక సర్దుకుంటాడు.]

శాస్త్రి; అంతా లేచి నిలబడడం ధర్మం మరి.

[ఎవడో ఒకడు అల్లా పైకి అనేసినతరవాత బాగుండదని చెప్పేసి కొందరు లేచీ, కొందరు సగం లేచీ, చాటువాళ్ళు కూర్చునీ, కొందరు పక్కవాళ్ళని పట్టుకు వేళ్ళాడీ ఎల్లానో ఇబ్బంది పడుతారు.]

సంగీ: "నిటలాక్షుం డిపు డెత్తివచ్చినను రానీ..."

[అనేది పూర్వకల్యాణిలో పాడబోగా నలుగురూ పకాలుమంటారు.]

శాస్త్రి: (సంగీతరావుదగ్గిర కెళ్ళి అతడిచెవులో, తెలుగుని ప్రార్థనేమిటి నీమొహం? దేవుడికి తెలుగురాదు. సంస్కృతాన్నికానీ!

సంగీ: (కొంచెం కోపం నటించి) "వృక్షాగ్రవాసీ...న చ పక్షిరాజీ..."

[అనేది ప్రారంభించినా అందరూ గోలగానే వర్తిస్తారు. సంగీతరావుకి చాలా కోపంవస్తుంది.]

సవ: (కలుగచేసుకోకపోతే బాగుండదని) కార్యదర్శిగారూ! ఇదంతయు మున్ముందే నిష్కర్ష చేసి యుండవలసినదే!

ఆనం: 'జనగణమన' పాడవోయ్!

శేషు; అందులో "ఆంధ్ర" అనేమాటగాని, కృష్ణా గోదావరీల స్మరణగాని లేదు, కనక వద్దు.

భావ: 'వందేమాతరం' పాడండి.

శాస్త్రి: దేవుణ్ణిగురించి అయితే 'వందేపితరం' పాడాలి

భా: 'పితరం' అంటే మాత్రలు చెడతాయి.

శాస్త్రి: 'మాతరం' అంటే గోత్రాలు విడతాయి.

సవ: (కొంచెం తీవ్రంగా) అయ్యా! ఇదె నా శాసన! సంగీతరావుగారూ! తమరు తమచిత్తమునకు వచ్చిన దైవప్రార్థన మాకు చేసి పెట్టుము.

సంగీ: చిత్తం. కాని, శృతి లేదు గనక నేను పాడతే పాడను, క్షమించాలి.

కార్య: పోనీ నువ్వే రావోయ్! ఆనందం!

శేషు: చచ్చాం! ఆనందం వస్తే అతని పదసంపుటికి అర్థం బోధపడదు.

శాస్త్రి: దేవుడికి గానంతోపాటు అదీ బోధపడి తీరుతుంది.

సవ: ఆర్యులారా! ఇట్టి పరిస్థితులలో నేను ఏదైనా చర్య తీసికొనవలయు.

భా.: (గబగబా వచ్చి) "జయ జయ జగన్నాథ! జగజ్జనన స్థితిసంహారకర! సనాతన! శాశ్వత! విశ్వతోముఖ! నిర్వికల్ప! నిరాకార! అదిగ్దేశకాలవ్యవచ్ఛేధనీయ! ఆదిమధ్యాంతశూన్య! అవ్యయ! అవాప్తసకలకామ్య! అనంత! అద్వితీయ! నిరస్తసమస్తోపాధిక సచ్చిదానందస్వరూప! నమస్తే నమస్తే నమః".

[అని లయ లేకుండా పాడతాడు, అంతా కూచుంటారు.]

నవ: లేచి కాగితం చూస్తూ) తరువాత విషయము అధ్యక్షుని ప్రారంభోపన్యాసము.

[అని చదివి, కొంచెం మొగమాటం అభినయించి, చిరునవ్వు నవ్వి, బల్లమీది స్టాండు కొంచెం జరిపి మళ్లీ అసలుచోట పెట్టి దండలు కట్టుగుని]

నవ: సభ్యులారా! ప్రస్తుతపరిస్థితులలో నేటిదినము ఈపురమున మీ సంఘముతరఫున ఈ సభ ఇంత జయప్రదముగ జరుగుట మిక్కిలి గొప్పసంగతి.

శాస్త్రి: అప్పుడే!

నవ: ఈ సంఘకార్యదర్శి నన్నిచ్చటకు ఆహ్వాన మొనర్చుటలో నాయెడ చూపిన ఆదరణయు, నాకు చేసిన మర్యాదయు (జేబుల్లో చేతులు) ఎంతయు శ్లాఘాపాత్రములు. యువకులింతపట్టుదల చూపుచుండ వెనుకంజవేయుట పిరికితనమని నేను నా అధిపత్యమునకు పల్లె యంటినిగాని వేరొండుకాదు. (సులోచనాలు తీసి కుడిచేత్తో పట్టుగుని) ఇదివరలో ఈ కుర్చీ అలంకరించు చుండెడివారు అపార ప్రజ్ఞావంతులు, అగణిత శే

ముషీ ధురంధరులు. వారి మేధకును నా మేధకును హస్తిమశ కాంతరము కలదు. ఆ కారణమును బురస్కరించుకొని సిరాశ చెందుట మానవధర్మ విరుద్ధమని యోజించి, ఉన్నతకరముల తో కరములతో, కార్యసానుకూలము చేయవచ్చునుగదా య ని నచ్చితిని. చాలమంది అభ్యర్థులు తమ ప్రారంభోపన్యాస ము అంత్యమున చేయుదురు; అనగా వారు మొదట నేమి యు చెప్పక, అంతయును చివరకు దాచి యిచ్చెదము అని వాగ్దానము చేయుదురు. అట్లు చేయుటవలన రెండులాభములు గలవు.

సంగీ: (శాస్త్రితో మెల్లిగా) అట్లు చేయడంవల్ల ఒకలాభం తినెయ్యడం. రెండో దేమిటీ?

నవ: అయ్యా! "ఎట్టికెట్టు" లేనిచే, నేను చెప్పజాలను.

శాస్త్రి—(సంగీతరావుతో) అయిందా! నీకుమాత్రం ఎక్కడేడిసింది ఆ టికెట్టు?

నవ—మొదటి దేది యన, ప్రస్తుతవిషయములో లోగడ తనకు ఏవిధమైన తయారీ లేకపోయినను, అప్పట్లో ఇతర ప్రసంగములు వినుచుండుట తటస్థించును కాబట్టి కొండొకచో అవి తెలిసినచో వానిలోకి ఘాటుభావములకు విరుగుడు పెట్టియు, క్రూరభావములను దుస్సియు, ఖండభావములను పూరించియు, సమధాతు విమర్శ చెయ్యవచ్చు. రెండవ దేద యన ఒకవేళ ఇతరులమాటలు జాగ్రత్తగ వినినను అవగాహన కానిపక్షమున, తనఅభిప్రాయము వారియభిప్రాయముతో నేకీ

భరించె ననియు, ఆ అభిప్రాయము [illegible] వారికి కలుగు సభ్యులకు తెల్లమే [illegible], [illegible] వారల ఏకరువు పెట్టుట చర్విత చర్వణ [illegible] సభ చాలింప వచ్చును.

శేషు—అవును. ఆ [illegible] ఉపన్యాసాలు తెలియవ్ ?

నన—అట్టి కారణము [illegible] కొనపోయి నను మాతో [illegible] బలవంత రావుగారి [illegible] మానవుల దళుకొత్తుచున్న [illegible] మరి యుతర కారణములవలన [illegible] విరమించి, మి చి, బలవంతరావు [illegible] 'వేషం' [illegible] విషయమును గురించి, తమడు ఉపన్యాస [illegible] కోరు చున్నాడు.

[అని నవనరావు [illegible] లోచనాలు నుదుటిమీద పెట్టుకో [illegible]. ఆయన సోడా తాగుతాడు. [illegible] వస్తాడు.]

బల—మిస్టర్ ప్రెసిడెంట్.

కొందరు—తెలుగు, [illegible], [illegible] స్పీచ్.

శాస్త్రి—శాంస్కృ [illegible], సంస్కృ [illegible].

ఆనం—హారా హుష్ షార్ !

బల—లేడీస్ ? అండ్, జె——

సవ—(లేచి ఉపన్యాసకునితో) ఆగు డాగుకు. ఏమయ్యా కార్యదర్శిగారూ ?

కార్య—(వస్తూ) చిత్తం.

సవ—ముందు వారితో ఉపన్యాసం ఆంధ్రంబుననే యని ఏర్పాటుగ చెప్పకపోతిరా?

కార్య—చెప్పానండి. చెప్తే వారు అప్పుడప్పుడు మాత్రం ఆంగ్లపదాలూ, ఆంగ్లఇడియాలూ ఆంగ్లసంప్రదాయాలూ అప్రయత్నంగా దొర్లుతాయేమో గాని, ఆంధ్రాన్నే ప్రసంగిస్తానన్నారు. దానికేమండి, ఆమాత్రం అడ్డమైనవాళ్లకీ దొర్లుతున్నాయి అనేశాను. కాని వారు తోడుతూ మజ్జిగపోసుగున్నట్టు మొదణ్ణించీ ఇల్లా చేస్తారని నేను అనుకోలేదు.

సభా—అల్లాయితే ఈ సంగతి వోటుకి పెట్టండి.

సవ—మీ రిక్కడకు వచ్చి అదేటిదో తీర్మానపూర్వకముగా మున్ముందు శ్రుతపరపుడు.

సభా—ఇవేమన్నా కోర్టు కెక్కుతాయనా మీ భయం ? పోనీ అల్లానే చేస్తాను.

"బలవంతరావుగారు 'వేషం' అనే విషయం గురించి తెలుగులో ఉపన్యసించాలని ఈ సభవారి ప్రార్థన."

[illegible]—ఈ [illegible] నేను బలపరుస్తున్నాను.

—ఎవరికైనా [illegible] ఉన్నదా ? లేక ఈ మాట [illegible]ట్టు [illegible] మునిచి ఓటుసరికం బట్టునగునా!

సంగీ—కొద్దిగా సవరణ అవసరమండి. 'తెలుగులో' అనే

మాటకి పూర్వం- 'అర్థ భావ గనములు జారనీయకుండా ఉచిత
మైన సంగీతము కలుపుతూ' అనే ముక్కలు చేర్చాలి.

శాస్త్రి—మరో సవరణ మిక్కిలి అవసరం. 'తెలుగులో'
అనేపదానికి వామభాగమందు "గ్రామ్య తెలుగు కానట్టి"
అనేమాటలు వెయ్యాలి.

శేషు—"అగమ్య, అస్పష్ట, అనర్థ పదాల నింపియుం
తని" అనే షరతు "తెలుగులో" అనే మాటమీద పెట్టాలి.

భావ—అయ్యా! అందరికీ నమస్కారాలు. కొత్త సంద
ర్భం మనకి ఘటిల్లినప్పుడు దాన్ని అవగాహన చేసుకోడం
మన ధర్మం. మనస్వంత ప్రత్యేక విశేషాభిరుచులకి కొత్త సంద
ర్భం అనుకూలమా ప్రతికూలమా అని మొదట్లోనే బెదిరి
బేజారై పోవడం అజ్ఞానం. ఒకవిషయంలో మనకి ఉండగల
శాస్త్రజ్ఞానమూ పట్టింగెళ్ళి మనకి సంబంధం లేని ప్రతీకొత్త
సందర్భంలోనూ మనకుమనకి తోయ్యడంగాని, తత్ప్రకారమే
ఆ కొత్తసందర్భంయావత్తూ నడవాలని పట్టుపట్టడంగాని చాదస్తం.
ఎవరో ఉపన్యసించ రమ్మనడ మేమిటి, ఓట్లేమిటి! ప్రతీదానికీ
ఓటే సాధనమా? ఒకానొకసభ ఒకరోజున జరపడమా,
ఆపడమా అనేది ఓటుకి పెట్టారు, బాగుంది. ఒకాయన తనకి
అప్పట్లో ఆకలి అవుతోందా లేదా అనే విషయం కడంవాళ్ళు
ఓటుకి పెట్టాలని కూచున్నాడు. ఒక పండితుడు ఒకానొకదినం
బుధవారమా గురువారమా ఓటుకి పెడితేగాని ఆగ్రహాలు
వస్తాయన్నాడు. వ్యాపారం అల్లా రాసీయక మాకు ఇష్టం

అయితే అసలు చెప్పవలసింది చెప్పలేకపోతే ప్రయో జనం లేదు. చోటుకూడా కత్రిపిడిసూత్రాలు సంఘటించటం ఎందుకు కనక, [illegible] జనాన్ని సాగనంపండి.

కార్య—(కన్నీళ్లు బొట్టు తెచ్చి కళ్లలు ఒత్తుకుంటాడు.)

నవ—మీరు చెప్పింది బాగానే ఉన్నది అబ్బా! ఇప్పుడు స్పష్టీకరించడం ఎందుకు? కన్నీళ్లూ! తృటికాల [illegible]! [illegible] మానునో ఏ తెలుగువారూ ?

కార్య—ఎలాగా అయినా ఉద్యాపించేయండీ! మిగిలిపోతే ఇంకెన్ని ఉంటాయో ?

నవ—సరేలెండి. అయితే కానివ్వండి. ఏదేమో ఇంచుకంత దైవం "మా తల్లియున్నప్పుడే" చెప్పక గడ్డుమైన నేటివారిని మనలేరు.

[అని కూర్చుంటాడు. సోడా తాగుతాడు.]

ఆంగ్ల—భాష్యకర్తలు, సభ్యులారా ! మీరు నాభాషగురించి తగాదా పడుతున్నారు. మీ కార్యదర్శిగారు నన్ను ఆహ్వానించుట ఇంగ్లీషులోనే జరిపినందున నేను తెలుగులోనే అంగీకరించాను. ఆయన అప్పుడే బోరపడి ఇప్పటి ప్రసంగం ఆంగ్లంలో చేస్తారేమో అని భ్రమించాను. ఒకతెలుగువాడు సాటితెలుగు వాడికి తనభావం ఇంగ్లీషులో చెప్పవలసిరావడం తెలుగువాళ్ళ అసమర్థతగాని తెలుగుభాష దౌర్బల్యంగాని కాదు. తమభాషని తమరే వాడక ప్రపంచభాషల్లోకల్లా తెలుగుభాషే మిక్కిలి

గొప్పదని, ఇతరులు — అంటే తెలుగు తెలుసుకోవలసిన అవ-
సరం లేనివాళ్లు — అంటున్నారు. మనం ఇంగ్లీషులో సంభా-
షించడం తప్పు. తెలుగువాళ్ళు [illegible] సంభాషణం
కాదు! నాకు [illegible] శాస్త్రీయ [illegible] నా
తెలుగులోనే నేను చెప్పగలను. చెబుతాను.

భా — [illegible].

శాస్త్రి — సరేకానీ, ఇంతా 'వేషం' మీద ఉన్నారా?
నోటికి వచ్చిందల్లా చెప్పడమూ?

బా — అక్కర్లా శాస్త్రిగారూ. నేను భాషను గురించి అన్నాను.
భాష అనేది భావం దాచే సాధనం అనుకుంటే నా 'వేషం'
[illegible] హద్దులు దాటదు. భావం ఆ తర్వాత, వేషం
ప్రత్యక్షం! ప్రకృతి భగవంతుడి వేషం. కానీ, 'వేషం' అనేది
మనం సాధారణంగా మనుష్యుల దుస్తులూ, మనుష్యుల అలం-
కారాలూ, మనుష్యుల ఆభరణాలూ లాంటి వాటికేగాని
ప్రకృతిలోని [illegible] వాడం.

సంగీ — చాలా [illegible] ఉంది.

శాస్త్రి — వేషం ఆ మాట [illegible] పడ్డాడు.

బల — వేషం అనే మాటకి వాడకం [illegible] ఉంది.
'పిడివేషాలు నా దగ్గిరా?', 'ఇట్టే వెర్రివెర్రివేషాలు వేస్తున్నావు దితక
పోడిచేను' 'వేషం మట్టుకి దర్జాగా ఉంది' -లాంటి వాటిల్లో.
వీటిల్లో 'వేషం' అనే మాటకి అలంకారం, టక్కరితనం లాంటి
అర్థాలు స్ఫురిస్తాయి. అయితే 'వెధవ వేషాలు' అనేమాట
కూడా ఉంది.

శాస్త్రి—ఎంత ప్రాబల్యం వచ్చిపడిందిరా దేవుడా! అన్నీ అప విత్రవు కూతలేనూ.

సభా—ఇంకా సంస్కృతంగా ఉంటేగాని ఆయనికి నచ్చదండి.

సవ—అయ్యా! ఈమాటు అసభ్యముగను, ఆటంకముగను వర్తించెడివారిని పంపివైచెద.

(అని కూచుని సోడా తాగుతాడు)

బల—కాని 'దొంగవేషాలు' అనే మాటకూడా ఉంది. అంత మాత్రాన్ని వేషం దొంగతనం ఒక్కటే అని మనం నమ్మకూడదు. ఎంచేతంటే దొంగాడు వేషం వేసుకోకపోవచ్చు, వేషం వేసుకున్న వాడు దొంగాడు కానక్కర్లేదు. వేషం అంటే అందరూ ఎరుగున్న దొంగతనం.

"పగలెల్ల నాటల భ్రమయించుచును, సందుగొందులెల్ల నెటింగికొనుచు, రేలు కన్నగాండ్రకూచు నగిళ్లు ప్రవేశించి..." అని సూరన్న చెప్పింనాల్లోకూడా ఆ తేడా కనపడుతోంది ఎటొచ్చీ అల్లాంటి దొంగతనాలు రాత్రెల్లే అంటాడు సూరన్న నేటి కాలంలో కూడా "ఈనోజున పగటివేళే వేషంలో వచ్చి అన్యుడలాగ మీాకు కనిపిస్తాను నన్ను పోల్చండి" అని ముందే జనానికి నోటీసిచ్చి, అల్లా వచ్చి, ఎవరు ఎంత కన్నెట్టుగుని పగటి వేళ ప్రయత్నించినాకూడా గుర్తింపబడకుండా వర్తించిన సున్నం వీరయ్యగారిని మనం ఎరుగుదుం. అయితే సూరన్న...

ఆనం—అయ్యా! అధ్యక్షులవారు క్షమించాలి. ఒక చిన్న మనవి.

(బలవంతరావు కేసి తిరిగి) సూరన్న ఏమంటాడో పేరన్న ఏమన బోతాడో మాకక్కర్లేదండీ! మీరేమంటారో అదే కానీం డి. వారూ వీరూ చెప్పేసినదాంతో రచనలు కొట్టిపారేసినట్టు మీ ఉపన్యాసం దంచకండి మరి ?

బల—ఎవ రామాట్టాడుతూన్నదీ ?

శేషు—ఆనందంగా రండి. ।ఈయన కవిత్వంచేసేటప్పుడు తప్పకడంఅప్పుడు భావం బోధపడేలాగే వ్యవహరిస్తారు.

ఆనం—వీరు శేషుగారండి. ఈయన రాసిందీ చేసిందీలేను గాని ఉండడమే జరిగితే తప్పకుండా బోధపడుతుంది.

నవ: (లేచి) క్షమించవలె. పానకములో పుడకలక్కైవడి అడ్డువచ్చువారిమీద చర్యతీసుగొనక మరి ఆగ లేను. (బలవంతరావుతో) కానిండు.

[అని కూచుని సోడా తాగుతాడు.]

బల—ప్రస్తుతవిషయానికి సంబంధించిన పూర్వరచనలు తెలుసుకోడం నేరంకాదు సరిగదా తెలుసుకోకపోడం ద్రోహం. ఏమి ఉండేసిందో తెలిసి నప్పుడుగాని మనుష్యులకి ఇక ఏం ఉండాలో తెలియదు. పూర్వుల అనుభవం దూరంగా తోసి స్వాతంత్రయత్నంమీదే ఆధారపడే మానవుడు తనజీవితం అంతా తనబుద్ధిబలం వెచ్చించి వెయ్యేళ్లకిందట స్పష్టంగా గుర్తింపబడి రూపం తాల్చి ఉన్నసంగతే నేడు కని పెట్టడం దేవు డిచ్చిన బుద్ధిని సద్వినియోగం చెయ్యడంకిందికిరాదు. కాబట్టి క్షమించాలి. 'వేషం' అనేమాట ఇంకా ఇతరపద ప్రయోగాల

లలో ఉంది. పగటి వేషం, భాను వేషం, పంతులపటాణీ వేషం, నాటక వేషం, వేషం వేసినవాడు ...అబ్బ!! ఒకటా, అసలు ఎవడో ముందు మనకు తెలిసినవాడే ఓ మనిషి బుద్ధిపూర్వకంగా ఇంకోడు లాగ మనకి కనపడినప్పుడు, ఆ సమయంలో ఆ స్థలంలో జనాన్ని - వీలైనంత మందిని - బోల్తాగొట్టగలిగితే ఆ ఒకడు వేషం వెయ్యగల డన్నమాట. ఇన్ని జీవితాల్లోనూ ఒకర వేషం ఇంకోరిది కాకపోడంవల్లే పాత్రల యొక్క అవసరం కలిగింది. కాని, వట్టి బాహ్యానే ఉండే వేషమున్నంత మాత్రాన అన్యత్వం సరూపణ కాదు.

శాస్త్రి—(ఆసనం దిగి నిల్చుని) సరే. మీకు నాటకాల బాతురోయ్

నవ—(లేచి) ఎవరంది ?

శాస్త్రి—నేనే అండీ. మూలాన్నించి ఎదో చెప్తున్నాను. తరవాత జ్ఞాపకం రాదేమో అని. ఇక పైని వేటు.

నవ—రహస్యం బా! మీమును వింటిమే! సరి నిశ్శబ్దముగ మాత్ర ముండుడు. (హనుమంతరావుతో) మీరు కానియ్యండి.

(అని కూచుని సోడా తాగుతాడు).

బా—ఆంతర్యంలో కూడా అన్యత్వాన్ని సాధించుకున్నప్పుడు గాని వేషధారణకి సార్థకత లేదు! తనమనస్సూ తనస్వత్వం తాత్కాలికంగా చంపేసుకుని, అన్యమైన ఒకానొక కల్పితపాత్ర యొక్క మనస్సూ, స్వత్వం, వేషం, భాషా తెలుసుకుని అనుభవించి తెచ్చి తనమీద పెట్టుకుని, అంతటితో ఆగక, అప్పు

ట్లో ఉండే శ్రోతల్నీ ప్రేక్షకుల్నీ - "మనం అనుభవించుతూన్నది మనం ఎరుగుండగా ఇక్కడఉన్న ఫలానా వేషధారి అవస్థా, లేక కేవలకల్పితంఅయి ఉన్న ఇతని ఫలానాపాత్రయొక్క అవస్థా అని మిథ్యలో నింపి జీవితంగా తోచే మిథ్యాత్వం అందరికీ చిటికెలో తమాషాగా బోధపడగలగడంలోనే నాటకం యొక్క సార్థకత ముఖ్యంగా ఉంది. అలాగా నటించడం మహా కార్యం.

శాస్త్రి—నాటకాల్లో తిరగడమా?

రావు—వేషాలు వేసేవాళ్ళలో పాత్రలో లీనమైపోయినవాళ్ళూ, పాత్రే అయిపోయి వేషాలేసేవాళ్ళూ ఉంటారు. కాని, ఎక్కువ విభాగం తను పాత్రేనా ఎంత చమత్కారంగా ఉన్నా తాను తానే అనే సముచితనం కలిగి ఉంటారు. సముచితనం మనస్సులో ఉంచుకోగా. నటించడానికి మానవుడు వెళ్ళేసే వెళ్ళడు. నటనాలయానికి వెళ్ళే వాళ్ళు కొందరు కొంటె నటులే తరువాత్లో పడు చేసేవాళ్ళు అంత ఉన్నారు. కాని, నా ప్రసంగం వ్యక్తుల గురించి కాదు. కొందరి నటులకి ఇంకా అంతర్యంసంగతి తెలియలేదు మనుష్యుల్ని ఆసక్తిగా మారినీ లేకుండా తన స్వత్వాన్ని స్థాపించి తనవ్యక్తిత్వాన్ని సిద్ధాంతీకరించే గానాన్ని — (అదీ మళ్ళీ పావలారకం) —వదల్లేని నటులున్నారు. 'వేషం' అనేపదానికి అర్థం కొందరి చమ్కీకోటు దగి వారిహృదయంలో ప్రవేశించలేదు. అంతర్యం మార్పుతో దానికి మానవుడి మనస్సు పెట్టిపుట్టింది. అంతర్యంలో మార్పులేకుండా ఊరికే బహిర్వేషం వెయ్యడం దొంగవేషం వెయ్యడం.

సభా—సభవారిమీద తృ చాలా వేషాలు ప్రయోగిస్తున్నారు.

నవ—ఎవరది ?

శేషు—వారు సభాపతిగారు.

నవ—నిజమే ?

సభా—కాక పోడం ఏమిటి ? నేనే సభాపతిని.

నవ—కార్యదర్శి గారూ ! ఇదియూ మీ వేషము ? మీ కుట్రయేను.

శాస్త్రి—అధ్యక్షుడుకూడా 'వేషం'లో పడ్డాడు.

నవ—మీరు అసలు సభాపతిని వేరే ఉంచుకొని నన్ను కుర్చీ మాత్రునిచేసి ఇక్కడ నియమించితిరా ? అట్టిచో నేనేగెదం (అని వెళ్లబోతాడు.)

చాలామంది : రామరామా ! అది ఆయన పేరండీ !

నవ—(ఆగి, నవ్వుతూ) అటులనా ? రూఢియే ?

శాస్త్రి—అవునో కాదో టికెట్టు చూపెట్టమనండి.

సభా—లేకపోతే ఓటుకి పెట్టండి, తమదయ.

బల—ఆగ్రహిస్తే కార్యంలేదు. దయచెయ్యాలి.

శాస్త్రి—దయచెయ్యడంఅంటే ?

బల—(నవరసరావుతో) భుక్తం తమదేగా కూచోండి.

నవ—సరేత్వరగా తెమల్చుడు. ఇది ఇటులనే యేమ్చు చుండును.

[అని మళ్ళీ కుర్చీఅలంకరించి సోడా తాగుతాడు. అంతా చప్పట్లుకొడతారు.]

బల—జీవితంలో దిగంబరమత సిద్ధాంతులు ఏకొందరో ఉన్నా, చాలామంది మానవులు ఏదో వేషం వేసుకునే ఉంటారు. ఆవేషం దేశకాలపాత్రల స్థితి గతి వైపరీత్య స్వభావ అవశ్యాలబట్టి ఉంటుంది. నాటకరంగంమీదికి పాత్ర ఏదో విశేష వేషంలో వెళ్ళాలా అక్కర్లేదా అనేది తంటా విషయమే. ఏదో కొత్తగా ఉండే వేషం భాషా అక్కర్లేదనే వాడు జ్ఞాని,—'తస్యకార్యం న విద్యతే'. కొంత అదనపు వేషంతో అక్కడ నిలబడితేగాని మామూలుగానేనా ప్రేక్షకులకి అనిపించదనిన్నీ, జీవితంలో మామూలుగా ఉండే వేషంతోమాత్రమే రంగంమీద సిద్ధం అయితే, ఆ దృశ్యం, విశేషభావనాశక్తిలేని జనానికి పేలవంగా ఉండి పట్టివ్వదనిన్నీ, అన్యత్వస్ఫురణకీ తరతమ భావసర్గయానికీ విశేష వేషం దోహదం అనిన్నీ, కొందరు జ్ఞానుల విశ్వాసం. అందువల్ల, పాత్రయొక్క వయస్సుని బట్టి (—బాల్యావస్థలల్ని అనుసరించి), పాత్రయొక్క తాఖతును, బట్టి(—వర్ణ ఆశ్రమ ఉద్యోగధర్మాల్ని అనుసరించి), పాత్రయొక్క పరిస్థితుల్ని బట్టి (—ఆపాత్ర ఉన్నది గృహమా, ఆరామమా, దుర్గమా, ఆస్థానమా, అంతఃపురమా, అరణ్యమా, యుద్ధ రంగమా, ఘంటాపథమా అనేదాన్ని అనుసరించి), పాత్రయొక్క కాలాన్ని బట్టి (—అదిభూతకాలం అయి ఉంటే, అది తేలితే ఆకాల భాగాన్ని గురించి వర్తమానకాలంలో జనానికి తెలిసినదాన్ని అనుసరించి), పాత్ర ఎవరిసమక్షంలో అభిన

యింపబడుతోందో ఆసభవారి విజ్ఞాన ఔన్నత్య అభిరుచుల్ని
[illegible], నాటకం ఆడి వేయాలంటూ ఉంటే వారి కృషిఫలితో ఫ
సలుపు [illegible] కళాభిలాషా వారి సత్యస్థాన ప్రియత్వమూ వారి
[illegible]. నాటకాల ఆడేవారి కిరాయి [illegible] స్థితిని సమాజం
కాక [illegible], ఉంటుంది, ఉండాలి. [illegible], ఆయనా వే
[illegible] సమకాలికులకి స్ఫురింప చేయ [illegible]
[illegible], ఆనాటి [illegible] బులం తెచ్చిన [illegible]
[illegible] ఆ అసలుగ [illegible] [illegible] రు!
[illegible] విస్తారం అనడంవల్ల నాటకవే [illegible] రం
[illegible]. [illegible] ఏమీ [illegible] లేదు చాలా [illegible]
గం [illegible] పురాణనాటకాలు. పురాణనాటకాలు [illegible] లో సమ
[illegible]. నూతన పాత్రసృష్టి అవసరం లేదు. "ఈ
నాటకములో వచ్చుపాత్రలు అతి [illegible] క పెట్టేసరికి కాలసినం
[illegible] వాళ్ళ పేర్లు [illegible]
తాయి. [illegible] వస్తువులభించే [illegible] ప్రయత్నం [illegible].
ఇక్కడ పేర్లుమాత్రం మొదటే దొరుకుతాయి, నాటకరపు
వస్తువులు పుట్టనే పుట్టవ్. కథాకల్పనా [illegible] అవసరంలేదు.
బాగుండకపోతే, [illegible] అల్లాడుంది సన్మానంజెయ్యమన్నారు
అనడానికి వీలుంది. మన దేవుళ్లు స్వయంగా నాటకరంగంమీా
దికి వెలిసి పావలాతో మనకి మోక్షం ఇచ్చేస్తారు. దొరికిన
కాడికి అదిమనం ఇంటికి పట్టుకుపోడమే తరవాయి అనే నమ్మ

కంతో నాటకానికి ఎగదే అంధజనాన్ని విరివిగా ఆకర్షించ
వచ్చు. నేటి కాలపు సంగతులతో నాటకం అయితే పీఠంట
వెళ్ళే అడ్డమైన వాడూ దాని యొక్క యోగ్యతాయోగ్యతలు
తరిచి చూసి విలవకట్టేస్తాడుగానీ, పీఠైనంత [illegible] కథ [illegible]
లదీ, కాలవిషయంలో అస్పష్టంగా ఉండేదీ, దేవుళ్ళుడే
దీ [illegible] అయితే ఎన్ని అసంబద్ధాలు అందులో [illegible]
'వాళ్ళు [illegible] హిందువులవాళ్ళు కదా, ఈ ప్రాచీన [illegible] టలోనే, [illegible]
[illegible] ళ్ళు ఎందుకు ఉండి ఉండకూడదూ!' 'వాళ్ళు ఇదాన్ని భూతాలు
కదా, [illegible] ఎలెక్ట్రిక్ లైట్లూ [illegible]
వాళ్ళమాత్రం ఎ [illegible] చేసి ఉం [illegible] దగ్గరా!' 'ఓ. కే
ఇంగ్లీషు వచ్చినప్పుడు దేవేంద్రుడు [illegible] హిప్ హిప్ హు
ర్రేలాంటి ఇంగ్లీషు ఎందుకు ఎరుగున్న వాడుగా ఉండకూడదూ!'
లాంటి సమర్థనల్లో ఎల్లాంటివిచిక్కైనా నీడ గొట్టుకోవచ్చు!
అదీగాక, నేటిసందర్భాలు పట్టిగెళ్ళి వాళ్ళకి ముడెట్టి అప్ప
ట్లో వాళ్ళకిమాత్రం ఈ సమస్యలు ఎందుకు ఉండిఉండకూడదూ
అనివాది చవచ్చు. ఘన పరిమాణమూ [illegible] వాక్పట్ట
లూగల మనుష్యులు పాత్రలుగా రంగంమీదకి వచ్చిపోయే
పురాణనాటకాలు బహుళ్లరంతరవాత ఆ పురాణపాత్రల వేషాల
చిక్కు తటస్థించింది. చారిత్రక నాటకాల్లో శిల్పిపాత్ర
పదరచనల సహాయ్యంవల్ల వేషంయొక్క పరిణామ వర్ణ రూ
పాలు జ్ఞానులు స్థిరపడుచుగోవచ్చు. సాంఘిక నాటకాల్లో
మరీ స్పష్టంగా వేషనిర్ణయం జరగవచ్చు. పురాణపాత్రల వేషమే

తగాదా. వాళ్ళ వేషాలు పురాణనాటక కారులు ఎరుగున రేమోంకాని చెప్పరు. 'అంతట బ్రహ్మ ప్రవేశించును' అంటారు అంతే. ఏ తిట్లక్కో సిద్ధమై నటులే ఏదో ఏడుస్తారు. పురాణపాత్రలు ఆంధ్రనాటకపాత్రలుగా మారిపోడంలో నలిగి క్షుణ్ణంఅయిపోడం జరిగిందని తెలిసిన పండితులు బాధపడి చెబుతూంటారు. జనరంజకత్వం- ఒక్కొక్కప్పుడు అపసవ్యమైన రకం- మనస్సులో పెట్టుగుని, నాటక కారుడో, నాటకంఆడించేవాడో నటుడో, మాట లందించేవాడో తెలిసో తెలియకో ఆ పుణ్యం కట్టుగుని ఉంటా డనుకుందాం. ఆ పాత్రలు సగపాలు దేవుళ్ళు, ఇమిటేషన్ దేవుళ్ళు, ఇప్పటి జపాన్ ఠనుసులాంటి చౌకబారు దేవుళ్ళు, దేవుళ్ళలాంటి మనుష్యులు, మనుష్యుల్లాంటి దేవుళ్ళు, శుద్ధ పచ్చి మనుష్య మాత్రులు - ఈరకం అయితే వాళ్ల పతనంగురించి ఎవరైనా దుఃఖించడం అనవసరం. ఆ మాత్రం కష్టాలు ఎవరికేనా వస్తాయి. ఋషుల్నిగురించైనా చింతిల్లడం అనవసరమే - ఎటొచ్చీ వాళ్లకి కాస్త జపతపారగడ్డలూ నాటి కంపుతప్ప ఇతరబాధ లేదు. మరీపెద్ద దేవుళ్ళకి గారీకష్టాలొచ్చాయి. ముఖ్యంగా బ్రహ్మ విష్ణు శివుళ్ళు, వీళ్ల భార్యలు, నారదుడు. బ్రహ్మాదులు వరాలివ్వడంతప్ప ఇతరత్రా ఏమీ ఎరగని అమాయికులే. అయితేం, వీళ్ళం లాక్కొచ్చి నాటకకారులు వీళ్ళ వేషం వేయించితీరతారు. సాటిమానవుడి హృదయంగాని, స్వంత హృదయంగాని మానవుడికి బోధపడదే, వీళ్ళహృదయం నాటకకారు

కికి ఎల్లా తెలిసిందీ అంటే ఏమో తెలిస్తే తెలియవచ్చు. ఆదర్శంగా పెట్టుగుని ఆరాధించుగునేనిమిత్తం సామాన్య బుద్ధికి అతీతమైన సంకల్పాలతో ఉత్తమ లక్షణసముదాయాలకి మూర్తులుగా దేవుళ్ళని మానవులు భావనలో సృష్టించుగుంటారు. దైవసంపద గాని అసురసంపదగాని మానసిక లక్షణసన్నివేశమేగాని స్థూలశరీర సంబంధి కాదు.

శాస్త్రి—ఓరిబాబో! పురాణనాటకాలు కూడవంటావా?

నవ—తమకు తరుణము ఇచ్చినప్పుడే తమరు మాట్లాడుడు.

సభా—వీరు తమకి తరుణం ఇచ్చినప్పుడుమాత్రంతప్ప కడం ప్రతీఅప్పుడూ మాట్లాడకుండా ఎంతమాత్రం ఉండలేరు.

నవ—అయినయెడ చర్యతీసుకొనుట రూఢి.

శాస్త్రి—తమరు ఏం తీసుగున్నా సరే. బద్ధుణ్ణి.

[నవరసరావుగారు సోడా తీసుగుంటాడు.]

బల—అయ్యా దేవుళ్ళనుగురించిన ఊహలు శిలారూపంగాని చిత్రరూపంగాని ధరించి విగ్రహాలుగా గాని బొమ్మలు గాగాని మారి సంకుచితంఅయినా అవి వ్యాగ్రహితం అవడంచేత మానవుల మన్ననకి పాత్రం అవుతూనే ఉన్నాయి. కాని, ఒక మనిషి—వాడికి ఎన్నిరాగాలొచ్చినాసరే — దేవుడిరూపంలో వచ్చానంటూ మాట్లాడ్డం మొదలెడితే నవ్వులాటే. అతిపవిత్ర విషయం ఆచరణలోకి దింపగా అతిఅపవిత్రంగా పరిణమించడం ఇదే. అసమర్థులైన నటులు దేవపాత్రధారణం చెయ్యగా చూసి మోసపడి నేను ఇట్లాఅంటున్నానని తమరు

మోసపోవద్దు. వెయ్యవలసిన వేషం నుకే గొప్ప దేవుడిది అయి కొద్దీ అందుకే మరీ నటేశ్వరుడుగాని అసలు అంగీకరించడు. అందుకనే కొత్తవాళ్ళకీ, పాటారాక మాటా ఖణిగీబిణిగీ చెప్పలేని వాళ్ళకీ, ఏదో వేషం సరదా వాళ్ళకీ, అసలువాళ్ళు దగా చేయ్యగా పూచీ గడిపేటంతుకూ వచ్చేటి గ్రామ్యత్ములకీ అవి సద్దుతారు. ఆఖరికి దేవుళ్ళ వేషాలికికూడా నప్పుప్పుల్ని తేవలిసొస్తే చచ్చే యెత్తువస్తుంది. నాటకాలు ఆడించే వాళ్ళు అటూరు అయితే మహాత్మరంగానూ ఆచరణీయంగానూ ఉన్న పురాణగాథ నాగ్ జపనిసితంలియు పింటుగ గనక చాన్నా విసర్జించుకో నక్కర్లేదు. ఎందుకంటే కథ సృష్టించడం అంటే మజాకా కాదుగనక నున్నా, మనం సృష్టించేకథలు ఎల్లాఉంటాయో మనకి తెలుసు గనక నున్నా. కాని పేర్లు మాత్రం పురాణాలలోవి ఎత్తుగుని, వాటిని గురించి జనబాహుళ్యంలో ఎంతమాత్రమూ ప్రచారంలో లేని తిరుమకలు ఆ పేర్లతో జతపరిచి సంగిరం చెయ్యడం అధర్మం. మార్పులు అవసరమే. దేనికేనా ఓదారీ, ఓ తెన్నూ, ఓపద్దూ, ఓసంప్రదాయమూ, ఓక్రమమూ, ఓఅనుసంధానమూ, ఓసేర్పూ, ఓకూర్పూ, ఓసంవాడి తనమూ. ఓబోధనత్వమూ ఉండాలి.

పురాణబ్రహ్మ చతుర్ముఖుడు, వారిజాసనుడు, సృష్టికర్త, వేదమూర్తి...ఇల్లాగా భాషింపబడ్డవాడు. నాటకబ్రహ్మ సాధారణంగా యంత్రబ్రహ్మ. ఒక్కొక్కప్పుడు తలకాయలుమాత్రం నాలుగుంటాయి. ఒకసారి ఆ పెట్టుడు తలకాయలు వేష

ధారి చెవులు మూసెయ్యడంవల్ల అతడికి ప్రాంప్టింగ్ అందక, ఆ బ్రహ్మ ఒక్క మాటకూడా ఆడలేకపోయాడు — వీడి వేదాలు బంగారంగానూ! ఒకసారి ఒక నాటకహిరణ్యకశిపుడు పెద్దవచనం చదివి బ్రహ్మని వరాలు కోరుకోగా, బ్రహ్మ కనుసంజ్ఞలు చేసిచేసి, "సరే ఇచ్చితిని" అని తన పార్టు కాస్తా అనక, వింగ్ లో వాళ్లకి వినపడేలాగు "నాకు పార్టు రాదు. నేను రైల్లో ఇప్పుడే వచ్చాను" అని హిరణ్యకశిపుడితో అన్నాడు. పురాణవిష్ణువు, లోకస్థితికరుడు, సర్వవ్యాపి, అవతారధారి, శేషశయనుడు,...ఇల్లాగ్గా ఊహింపబడ్డవాడు. నాటకవిష్ణువు ఏ ఒకటి రెండు లక్షణాలో కలవాడైనచ్చి ఊరుకోక మామూలుమనుష్యులకంటె హీనంగా ప్రసంగిస్తాడు. ఎంత సంగీతం వచ్చిన నటుడైనా అదేరకం. పురాణశివుడు అర్ధనారీశ్వరుడు, అనిలాక్షుడు, మంగళకరుడు, లోకసంహారి, తాండవమూర్తి...ఈలాగ సంకల్పించుకోబడ్డవాడు. మనసాప్యదృష్యుడు అని మహాకవి అభిప్రాయం. నాటకశివుడు త్రిశూలం గాని చందమామ గాని పాముగాని, దోరికిన పరికరాలతో డబ్లీపన్నాగడ్డంతో తయారు. 'శివశివా! నీ కెంత గతి పట్టిందిరా!' అని ప్రేక్షకులూ శ్రోతలూ అనుకునేటట్టుగా నాటకశివుడు సంభాషణవగైరాలు చేసి, తాండవం వగైరాలులేకుండానే పారిపోతాడు. పురాణఇంద్రుడే అసలుఒక అసందర్భపు కల్పన. ఆయనమీాద ఎప్పుడూ విశ్వాసరాహిత్యమే. ఆయనపదవికి ఎప్పుడూ భయమే. ఆయనకెప్పుడూ ఉల్లాసీదాభయమే. ఇతరులసిష్ఠ చెడగొట్టాలని ఆయన ఎప్పుడూ

స్త్రీలని పంపడమే. నాటకఇంద్రుడు ఎప్పుడూ సభ చెయ్యడమే. మామూలుసంగతులు ఎప్పుడూ ఇతరుల్ని అడగడమే. భాగ రాయుడుగనక వారికోర్టులో ఎప్పుడూ బోగంఆటే. వీత్తె నంతపచ్చిగా ఆ మేళం జొనపడంనిమిత్తమే కొన్ని నాటకాల్లో ఆ కోర్టు.నాటకఇంద్రుడు అయిదారు రాగాలు అనడం వచ్చిన వాడున్నూ చమ్కీ వేషం(—పువ్వులంగోసవా—కళ్ళనిమిత్తం) తొడుక్కున్నవాడున్నూ అయితేనవ్వు తెప్పించను. ఇంపు రాణనారదుడు. ఈయన ఒక గొప్పకల్పన. "అధ్యాత్మవేదియుం గృపాళువునైన నారదుండు—పారదరుచి దేహుడు—అతుల భాగ్యోదయుఁడు-అపార దయామతి—వివేక విశారదుండు-ప్రాచీన బర్హికి ఆత్మతత్త్వ ముపదేశించినవాడు— ఈశ్వరదత్తమై బ్రహ్మాభివ్యంజకములైన సప్తస్వరంబులు తమయంతన మ్రోయుచున్న వీణాలాపనరతిం జేసి నారాయణకథాగానంబు సేయువాడు- భగవంతుండగు నారదుండు" అని పోతన్న (—వ్యాసుడు) పొగిడిన భాగవతోత్తముడు, భక్తశిఖామణి. నకనారదుడు పరమ పాపిష్టి రకం. వాడివేషం—బొంబాయిబాపతుగావును— తలంతా బాగానున్నగా గవ్వమెరుగు వచ్చేలాగు డెక్కించిఉండడం, వెనక్కి నిగిడే పిలక ఉండడం—అది అచ్చంగా గుచిగి పళ్ళంగాఉన్న గంగాబొండం అనిపించడం! పాంకోళ్ళు—వాయించని చిడతలు —చేతులో తీగలులేనివీణ (—పోతన్న రాసినదాన్నిబట్టి నారదుడు. నారదుడుధరించే మహతి వాసంతట అదే విష్ణుకీర్తనలు మోగుతుంది గనక

కొందరునటులు ఆసంగతి గ్రహించి తమ కర్రకి తీగెలు లాగేసిఉంటారు), తీగెలున్నా చేత్తో ముట్టుగోరు; ముట్టుగున్నా ఒకచేత్తోనే శల్లకిందులా వాయింపు. నాటకనారదుడు 'అగ్గిపెట్టెగాడు'ట. అందుకనే మాటలు వినిపించనిపాట పాడుతూ పాడుపన్లు చేస్తూంటాడు. పాడతాడని మనం క్షమించాలి. నాటకనారదుడు దేవుడూకాడు, ఋషీకాడు, మనుషీకాడు, మంచి రాక్షసుడూకాడు—ఒకటోరకమైన లుచ్చా. అటువంటి వాణ్ణి, పట్టుబడితే, మామూలుగా తన్ని పాతరేస్తారు. విశ్వప్రపంచమూ సత్యాధారం అనిన్నీ, సత్యం తెలియడంవల్ల కలహాలు ఎక్కువే అనిన్నీ సూచించడానికి పురాణనారదుడు కల్పింపబడి ఉండవచ్చు. రాగాలు మనకి లంచంగా ఇవ్వలేని నారదుణ్ణి నాటకంలో చూస్తే ఆపాత్ర ఎంత అపాత్రం అయిపోయిందో తెలుస్తుంది. ఇక లోకమాతలుగా ఊహించుకోబడ్డ లక్ష్మి, సరస్వతి, పార్వతులు. ఎవరో మాతలు ఆ రూపాల పేర్లెట్టుకుని కనిపించినప్పుడు దేవత్వస్ఫురణ ప్రేక్షకులకి అవుతుంది అనుకోడం హాస్యాస్పదం.

ఆనం—లేకపోతే మగళ్ళు ఏమిటి ఆడవేషం వెయ్యడం? భ్రుకుంసుల్ని బాగు వెనకేసుగొస్తున్నావుసు !

బల—వెనకేసుకురాను. భయపడకండి. అయితే, కళలో శాసనంచెయ్యడం సాహసం అనిమాత్రం అంటాను. ఎంచేతంటే వ్యర్థం. భ్రుకుంసులైనా శోకరసం ఒప్పించడంలో ప్రచారం లేని ఆ రోజుల్లోనే విశేషఖ్యాతి గాంచిన కీ. శే. జగ్గరాజుగార్ని

ఎరుగుదుం. నేను శృంగారం ఒలికించుతూన్న నరసింహారావు గార్ని ఎరుగుదుం. అభుకుంసుల్ని మించిన నటీమణులు రంగంమీద ఉన్నారేమో వెతగాలి.

మొత్తుకి, పురాణంలో ఉన్నంతవరకు అల్లాంటి పాత్రలు జనంయొక్క భావనలో ఉండేవారు తీరిపోయేరు. వాళ్లని నలుగురి ఎదటికీ మనిషివేషాల్లో ఈడ్చి వాళ్లచేత నిత్యాకృత్యాపు సంగతులు మాట్లాడించే సరికి, వెంటచాలా గొప్పవాడని పేరు మోగిపోడంచేత వాడి దర్శనభాషణలు జన్మతారకం అనుకుని వాణ్ణే ఆహ్వానించగా వాడు నోరు విప్పేసరికి "ఛెసె! పీనుగ్రా" అనిపించేట్టు, నవ్వులాటగా తయారయింది. నాటకదేవుళ్లు పరిహాసానికి అనుకూలం అయిన సరుకుగా మారడం జరిగింది. ఇది మంఠోద్ధరణమూ మోక్షప్రాప్తా ?

సం—అది భావనలేనివాళ్ళ దెబ్బలాట.

బల—ఇతరులు తమభావనలో అట్లా అనుకుని తీరాలి అని మీరు కోపపడితే, మేం భయపడి అట్లానే అనుకోవలసివస్తుంది. అది కాదు పనివాడితనం. అదే ఇతరులకి అట్లా అనిపించాలి.

సంగీ—పోదూ ! పాట తిన్నగా పాడితేసరి ! వేషంలో ఏముందీ! మాటల్లో ఏముంది,నటుడు సంగీతం తియ్యడంలో ఉంది.

బల—నాటకాలు గొప్పవైనప్పుడుగాని గొప్పనటులు పుట్టరు. ముందు నాటకకారుడూ, తరవాత నాటకాలూ, తరవాత నటులూ, అదీ క్రమం! ఏమైనా, దేవతలు తమకు ఏయేవేషంలో ప్రత్యక్షం అయ్యారో ఆయొక్కవయినం, ప్రబంధకవుల్లాగ, నాటక

కారులు చెప్పడం నయం. మానవ పాత్రలవల్ల ప్రత్యక్షంలో సాధించడానికి వీలులేనంత అఖండం అయిన కార్యాలు నాటకకారుడి దృష్టిలో ఉండి దేవుళ్ళని రంగంమీదకి 'సమను' చెయ్యడం అతనికి తప్పనిసరి అయితే, ఆ నాటకకారుడు, ఆయా దేవుణ్ణి ఒకలిస్ట కనపడమని తక్షణం అతడు అంతర్ధానం కావడానికి సెలవు ఇవ్వడమో, మాటలు పెట్టకుండా మొగ్గులాగ కనపడేటట్టు చేసి శాస్త్రప్పట్లో తెరవేయించి ఊగకోపడమో, అశరీరుణ్ణిచేసి కంఠధ్వని పరోక్షంనించి వినపడేటట్టు చెయ్యడమో అవలంబిస్తే, కొంతవరకు పరిహాసం కట్టచ్చు.

శాస్త్రి—నాటకం అంటే విలాసం, వినోదం. 'వేషం' అంటూ పెట్టి ఏమిటి ఊహాంగావూ?

నవ—ఆగుడు. శేముడు త్వరలో ముగింపుడు.

బల—నాటకం వినోదమే, నాటకంరాస్తే గొప్పే. చూస్తే తమాషాయే. కాని వేస్తే నీచం అని కొందరి వాదన. అనవసరపు అల్పరాగప్రజ్ఞనే పరమావధిగా పెట్టుకుని సాధారణ ఆంధ్రనటుడు ఎందుకూ బొందనివాడు అయాడు. నీచమైనా పెద్దవాళ్ళు వేషాలు వేశారుగదా! రాముడు వనంలో వేషం. సీత అగ్నిసాక్షి వేషం రావణుడు సన్యాసివేషం, పాండవులు విరాటరాజుఇంటో వేషం. సతి పార్వతివేషం పార్వతిపెళ్ళికి అచ్చరలవేషం. విష్ణువు మత్స్యకూర్మాదివేషాలు. కృష్ణుడే వేషం. పైగా ఆ కృష్ణుడి మాయవేషాలు అనంతం, అని వింటాం.

వేషంచూడ్డం విలాసంకావచ్చు, వినోదంకావచ్చు, వేషం

వెయ్యడం అంతకంటె ఎక్కువదే. ఒక్కొక్క వేషం సజీవంగా ముందు వ్రాసినవాడిచేతా, తరవాత వేసినవాడిచేతా ఒప్పించబడితే, అదినిజంగా మహోత్కృష్టం. అట్టివేషం ఒక్కొక్కటి నూరుగురి మనుష్యుల స్వభావలేశాల్ని లోపల ఇముడ్చుగుని ఉంటుంది. ఆవేషంవంటివాడు ఏ ఒక్కడూ ప్రకృతిలో దొరక్కపోవచ్చుగాని, ప్రకృతిలోవంటి మానవుల లక్షణాలు ఆ వేషంలో చాలాదొరుకుతాయి. అట్టివేషాలుగల ఒక్క నాటకంతో చాలామంది మనుష్యుల్ని మనం గ్రహిస్తాం. అట్లాంటి నాటకాలు చాలా చూస్తే మనకి ప్రపంచంలో మానవుల ఆనందాలూ క్షోభలూ వేడుకగా బోధపడతాయి—ఎదటజరుగుతూన్నది అబద్ధంఅవడం చేత వేడుక, మన మనస్సుకి నాటడం వల్ల బోధ. అనగా.ఒక్క జన్మలో అనేకజన్మల వృత్తాంతాలు మనికి తెలుస్తాయి. అట్టినాటకాలుచాలా వ్రాస్తే, మనస్సుమనం ఈజన్మలోనే అనేక ఇతరజన్మలు ఎత్తినట్టు. అట్టినాటకాలు చాలా వేస్తే,మనస్సుతోనేకాకుండా శరీరతః కూడా అనేక ఇతరజన్మలు మనం ఎత్తవలిసిరావడంవల్ల మరీజన్మసాఫల్యం. తనవేషం తనభాషా తనసర్వాం వదలడంలో మమకారం విడిచి, తనేకనిపించకపోడంలో అహంకారం చంపేసుగుని, రాజూ మంత్రీ బంటూ లాంటివేషం ఏదేనాసరే వేసి సర్వభూతసమత్వం స్థాపించి, తనే ఒక కల్పితపాత్ర అవస్థగురించి ఏడిచి నవ్వి ముత్తుగోడంలో ఆత్మవత్ సర్వభూతాని ఋజువుచేసి, తన నాశనంవల్ల ఏదోకల్పితపాత్రకి జీవం పొయ్యగల త్యాగి నటుడే! ఆదే మానవ జీవిత పరమావధి

ఈ రహస్యంలోనే మానవుల నాటకప్రీతికి కారణంకూడా ఉంది. హృద్దేశంలో వేంచేసి, చరాచరాల్లో నిండి, నాటకం ఆడిస్తు న్నాడో ఆడుతున్నాడోగాని, ఆ దివ్యనటుడు అందర్నీ రక్షించు నుగాక! నమస్కారం.

శాస్త్రి—అయితే ప్రతీనాటకవుపాడూ ఇంతే?

బల—ఆ, సంగతి తెలిసిన ప్రతీవాడూ!

శాస్త్రి—అయ్యా! అధ్యక్షులవారు! రెండుముక్కలు నా డొక్కలో నున్నవి. అవిక్కడ కక్కెద. లెక్కకు మిక్కిలియై, బంగరక్కరములతో చెక్కుట కిక్కవై, పెక్కు టక్కుటిక్కులు గలిగి, మిక్కుటమ్మైన మక్కువ గలిగి, చక్కని చక్కెరముక్క లును, అక్కడక్కడ ఉక్కుచెక్కులవంటియు ...

సభ—అయ్యా! చాలును. దిక్కులు పిక్కటిల్లుచున్నవి.

శాస్త్రి—వేరు దిక్కుల కొన్ని డొక్క వాలికలుచేయు నవియు ...

భావ—మహాప్రభో! ఆగండి! మీరు రసేమా చేమిటి?

శాస్త్రి—నాకల్లాంటి గొప్పప్రమాణాలు ఉన్నాయి. అయిన ఇప్పుడు చెప్పింది శుద్ధశ్రోత.

సభ—మీరు అంతటితో ఆగుడీ! ఇంకను మాటాడెడివారు న్నవారా? ఎవరును లేరని యనుకొనెద. తరువాతవిషయము— 'అగ్రాసనాధిపతి- అంత్యోపన్యాసము'

[కొంచెం దగ్గి, గొంతిక ఝాడించి సులోచనాలు ముక్కు మీదికి తీసి]

సభ్యులారా ; చాలా కాలాతీతమైనది. ప్రప్రథమమున మీకు నేను చేసియున్న వాగ్దానము నుపసంహారము చేసివైచికొనవలసి వచ్చుచున్నది గదా యని బెట్టువగచెద. జరిగినదానిలోని సారస్యము ను గ్రహించుకొంటకై, యద్దానిని మీకే వీడెద. ఉపన్యాసకులు గోరంతలు కొండంతలు చేసినారు. అసలు ఇది తగాదాయే కాదు. గ్రహింపనలయునుగాని, ఏదియు తగాదా కాదు. ఉచితనాటకము చక్కగవ్రాసి, ఉచితనటులు రమ్యముగ నద్దానిని జదివి, ఉచితవేషములు సుందరముగ ధరించి, ఉచిత రంగముపై లీలగ నెక్కి, ఉచితాభినయమును రమణీయముగ నెరపి, ఉచితరాగ మద్దానితో కోమలముగ మేళవించి, ఉచిత రస ముప్పతిల్లచేయునెడ, ఉచితముగ నుండునని నా సముచితాభిప్రాయము. సభ ఇంతటితో సరి.

[అని కూచుని సోడా తాగుతాడు. అంతా చప్పట్లు కొడతారు.]

భావ—అప్పుడు మేం అంతా ఉచితంగా విని ఉచితంగా చూస్తాం

కార్య—ఆర్యులారా! నేటి కార్యక్రమం ఇంత జయప్రదంగా జరిపి, ఇంత ఉచితంగా ముగింపజేసిన శ్రీ శ్రీ నవరసరావుగారికిన్నీ, నేడు ఉపన్యసించిన బలవంతరావుగారికిన్నీ శ్రమకోర్చి దయచేసిన సభ్యులకున్నూ, అనేక శతసహస్ర వందనాలు. నమస్కారం.

సమాప్తము.

తుక్కుముక్కల హక్కుచిక్కు

మా నవరసపురంలోకల్లా మా సమాజం సమోన్నాజ్ఞానదీపం. దీన్లో అల్పు లుండరని తెలయడానికి దీన్ని అతీతాంధ్ర సమాజం అన్నారు. ఇందులో ప్రతిసభ్యుడూ విద్యలో అయితేను, లేక చేవిద్యలో అయితేను, ఉద్దండుడే. నిర్వాహకవ వర్గంలో పసిపిల్లకోసం తొమ్మండుగురునే ఉంచారు. పిల్లంతా పిడుగులే. అధ్యక్షుడూ, ఉపాధ్యక్షుడూ, అతిజన, మహాజన, తర్జన, భర్జన, గోరోజన, నిరంజనులూ-అన్నట్టు నేనూనూ! తమదగ్గిర అగ్గం ఎందుకు, కార్యదర్శిని నేనే! మంత్రిత్వం నాదే-చెప్పకపోడమేం! అయ్యో! మాతొమ్మండుగుర్నీ నవనిధులన్నా, నవగ్రహాలన్నా కుడా లోపమే గాని పాపంలేదు, ఏమనుకున్నారో! విలాసం, వినోదం, కాలక్షేపం, ఆటలూ, ఆరగింపూ, భోగమూ ఇవిమాత్రం వినయపూర్వకంగా సమాజాదర్శాలుగా పెట్టుగుని, ఇవి సాధించుకోడంలో అవుతూండే ఖర్చుకి ఎంతమాత్రమూ వెనుతియ్యని యథాశక్తిస్వార్థత్యాగంచేస్తూ, చుట్టుపట్ల ఉండే ఆంధ్రమూర్ఖుల్ని (మా సమాజంలో సభ్యులు కానటువంటి ఏ కొన్ని రకాలో తప్ప తక్కిన అందర్నీ అన్నమాట !) జ్ఞానవంతుల్నిగా చెయ్యడానికి అంతా కంకణం కడితేగాని లాభం ఉండదని ఉరమగలవాళ్ళచేత ఉపన్యాసా లిప్పించడంలో మా దేశసేవ ప్రకటించుకుంటూ, మేం తంటాలు పడుతూంటాము. గతించిన వార్షికోత్సవానికి సమావేశం

జరపడానికి మేంజేసిన ఆలోచనా, పడ్డపాట్లూ, అష్టాల్నీ స మ్మార్గం చెయ్యడానికి (—ఇది సమ్మార్గయుగం అన్నారు పెద్దలు !) మేం వెచ్చించిన బుద్ధీ 'జయప్రదం' గా (అనగా మ రోళ్ళకీ ఇంకోళ్ళకీ జయం ప్రసాదించే రకంగా) సమావేశం జరిగిన వార్త ప్రకటన చెయ్యడంలో మేం పడ్డ జాగర్తా అయినాసరే చివరకి మా కొచ్చిన నిష్ఫూర్యమూ, ఈ సంగతులు కొంచెం మన విచేస్తాను ! గమనించి న్యాయం విచారించండి పుణ్యానికి పోతే పాపం ఎదురవడం అన్నా, డబ్బెట్టి తద్దినం కొనుక్కోడంఅన్నా ఏడిచిపోతాడని అసర్వుడికి చేసిన సత్కారణం తస్కరణంగా పరిణమించడమన్నా, ఇదవునో కాదో చిత్తగించండి !

వార్షికోత్సవదినం వారంరోజు లుందనగా ప్రణాళికాలోచన గురించి వాహకులం సమావేశంఅయినాం. తర్జనభర్జనలుతప్ప తక్కిన ఏ సంగురూ వాజరయారు. అధ్యక్షుడే కుర్చీ'తీసుకు న్నాను.' దీర్ఘచర్చ నడిచింది. ప్రతీ తఖిసీలూ సమగ్రంగా తల పోశాం. శక్తిసామర్థ్యమూ కొలుచుగున్నాం. వీలూ సాలూ గుర్తించుగున్నాం. అగమ్యాలకీ అసాధ్యాలకీ నీళ్లు వొదులు కున్నాం.

అ—వార్షికోత్సవం వచ్చేఆదివారం వీలేమో !

గో—అసలు వచ్చే శుక్రవారం గావునుగా, ఆ రోజే పెటండి.

నే—శుక్రవారం అయితే అంతా రారు - బహిరంగసభకి !

గో—అంతా ఎవరూ ? అసలు బహిరంగసభ ఎందుకూ

అని నా ప్రశ్న.

ఉ—సరిసరి. మన సంస్థ వెల్లడి నిమిత్తం సభ చేసుకోవద్దూ! ఘోషణ అనేది ఈ రోజుల్లో ఎంతేనా అవసరం. ఘోషణ వల్లే పోషణజరగడం!

మ—మనకి ఘోషణ ఎందుకూ?

ఉ—మనం చేస్తూండే దేశసేవ మూర్ఖజనానికికూడా బోధ పడగలందులకు.

గో— మన పన్లవల్ల తెలుస్తూనే ఉంటుంది కదా?

అ—నిశ్చయంగా! ఆ పన్లన్నీ తిన్నగా తెలియనివాళ్ళలో కూడా ప్రచారంచేసి ప్రచలనం కలిగిస్తే ప్రశస్తం కదా!

గో—తెలిసేటట్లు ఒక్క డప్పు వెయిస్తే చాలేమో, టూకీగా వదుల్తుంది!

అ—డప్పు మరీ కఠోరంగా ఉంటుంది. బహిరంగసభే నాజూకురకమైన డప్పు.

ని—జనానికోసం చేసినపన్లు జనానికి తెలియకుండా ఎల్లా ఉంటాయీ? డప్పు ఏమనీ?

అ—అబ్బ, కొన్నికొన్ని ఉండవచ్చునండీ! అల్లా అంటారేమిటీ! మనం అంతా ఈ సమాజం ఉద్యోగపదవుల్లో ఉండడమూ, వ్యవహరిస్తూండడమూ ఇదంతా ప్రజాబాహుళ్యంలో ప్రకటనకావడం అనేది మనకి ఉత్తరోత్తరా శ్రేయస్కరం అవునంటారా? కాదంటారా?

ని—అయితేకావచ్చు కాని మనం జనానికి చేసిందేముందీ?

అ—ఈ దార్ని వెళ్లే గొప్పగొప్ప వక్తల్నీ, కవుల్నీ ఆపి, గంభీరోపన్యాసా లిప్పించలేదా, కావ్యపఠనాలు చేయించలేదా!

ని—ఇప్పించాం, చేయించాం! మనం చేసిందేముందీ?

అ—ఓయి వెర్రివాడా, అప్పుడు మన పేరు ఎంతమందికి తెలిసిందయ్యా మరీ! మన యాజమాన్యంకింద అవన్నీ జరగనివ్వడంలో మనం ఎంత ఔదార్యం కనపరిచామో, చూడవేమయ్యా? మన ఆసరా లేకపోతే ఉపన్యాసపు ముక్కలూ పద్యం ముక్కలూ ఎప్పుడేనా మూచూస్తాడా? అయ్యా బహిరంగసభ తప్పకుండా ఉండాలి. ఓటుకి పెట్టమంటారా?

ని—అవసరం లేదంటున్నది నే నొక్కణ్ణేగా! ఓటెందుకూ? మీదే జయం.

అ—ఇది స్థిరపడ్డది గనక, మరి అధ్యక్షుడు ఎవరూ అనేది ఆలోచిందాం. ఆంగ్లభాషలో ఉన్న "పలితకేశాల్ని మన్నన చెయ్యవలెను" అనే సామెతని బట్టి, ఒకసారి ఒక తాతని పిలిచాం ఆయన మన్ను గురించి వణుకుతూ ఒకటోరకంగా [illegible], జనం వినుపించుకోక గోలగానే ఉండిపోయారు. మనకి పెద్ద విరాళం ఇవ్వకపోతాడా అనుకుని మరోసారి ఒక ధనికుణ్ణి అధ్యక్షుడుగా తెస్తే అతగాడు ప్రయాణంఖర్చుకూడా మనదగ్గిర వసూలు చేసుకుపోయాడేగాని గవ్వైనా మనకి రాల్చలేదు. ఇంకోసారి, ఎదురుకోలు సన్నాహానికి రెండుమూడు వందలుకూడా తగలేసి, ఒక మహాధికార్ని పిలవగా, వాడు మన సమాజానికి సెంటు భూమైనా రుద్రభూముల పక్కనేనా మంజూరు చెయ్యలేదు.

వేరే ఒకసారి, ఒక పండితుణ్ణి పిలవగా, ఆ ఘటం మన్నీ ఊర్నీ కలియగట్టి హాడలతిట్టి, ఎవణ్ణీ నోరెత్తకుండా నొక్కేసి, చక్కా పోయాడాయన. అందుకని, మనం ఈ విషయం బాగా ఆలోచించాలి.

ని—అన్ని అధ్యక్షలక్షణాలూ మీలోనే ఉన్నాయిగనక, మీరే అంతరంగంలో ఉన్నట్టే బహిరంగంలో కూడా అధ్యక్షుడుగా ఉండరాదూ ఆ పూటా ?

అ—మీరు ఇష్టులుగనక అల్లా అన్నారు. కాని బాగుంటుందా మరి ! లోకానికి వెరవద్దూ ?

ని—మూర్ఖలోకానికి జ్ఞానబృందం వెరవవలసిన పనేమిటీ?

గో—పోనీ, మన సమావేశ అధ్యక్షపదవికి- ప్రజ్ఞలూ, బిరుదులూ, యోగ్యతాపత్రాలూ గుదిగుచ్చి అభ్యర్థుల్ని దరఖాస్తులు పంపుగోమంటే బాగుంటుంది. చిన్న దరఖాస్తుఫీజు కుడా పెట్టచ్చు.

అ—మీరు వికటంగా మాట్లాడకండి.

గో—నేనట్లా మాట్లాడవలిసిన పరిస్థితులు మీరు కల్పించకండి- క్షమించి !

అ—ఇప్పుడు విషయం ఏమిటంటే, బహిరంగసభాధ్యక్షుణ్ణిగా ఎవర్ని పిలిస్తే మనకి లాభమూ అని ?

గో—అదేనండి నేచెబుతూన్న దీనూ !

నే—నాదొక మనవి. మన్ని ఏకకుండా, ఉభయుఖర్చులూ అతడే పెట్టుగుని, గొప్ప ప్రభుత్వోద్యోగంలో వెనకఉండం

చేత ఘాటుగా విమర్శించడం మానుకుని, ఇప్పుడు విరమణంలో ఉన్న వారిని వెతికి, రాసి ఒప్పించి, మీతో చెబుతాను. పేరు వొదిలిపెట్టి తీర్మానం రాయండి.

అ—సరి. మరి కార్యక్రమం నిర్ణయిద్దాం.

మ—సమావేశానికి 'ఓపెనరు' కూడా ఉండద్దూ?

అ—అంత అవసరం లేదండి.

మ—అదేమిటండీ అల్లా సెలవిస్తారూ! 'ఓపెనరు' మామూలు సోడాబుడ్డికే అవసరం అయినప్పుడు, సమావేశానికి అవసరం కాకపోవడమేమిటి!

అ—ఈ మధ్య అదో ఫాషన్ అయినా, లేకుండాకూడా బోలెడు సభలు జరిగాయి. మీరు ఊరుకుందురూ! అధ్యక్షుడు దొరకడమే దుర్ఘటం అవుతూంటే, మరో ఘటంకూడా దొరుకుతాడు ఓపెనరుగా!

మ—అల్లాఅయితే సరే, పోనీ కొట్టెయ్యండి, ఎల్లానోఅల్లా!

అ—ఉహూ కార్యక్రమానికేనా ఏముందీ! నిరుటి కార్యక్రమం దగ్గిర పెట్టుకోవడమున్నూ, అప్పటిఅసందర్భ ప్రమేయాలు ఏమన్నా ఉంటే విసర్జించి తాజావి ఏమన్నా అవసరంఅయితే తగిలించి గ్రంథం నడపడమున్నూ.

ఇంతలో అర్జెంటుగా"నలుగురు రాజుల" దగ్గిర్నించి అధ్యక్షుడికి ఆహ్వానం రాగా ఆయనా, సంభావనలో ఎన్నడూ పాల్గొనక కాఫీమాత్రం గొంటూండే అతిజనుడూ వెళ్ళిపోయారు. తక్కినఅయిదుగురం ఉన్నాం. 'కోరం' రెండే! చాలా

తోగా సమాజశ్రేత్యాలు నెరవేరడానికి 'కోరం' ఒకటిగా ఉంటేనే నయం అనేటువంటి తీర్మానం ఒకటి గోకించడా ముందట పట్టడదాం అనుకుని, అధ్యక్షుడు తను అనవసరం అయిపోయూనని ఇనవుతాడేమో అని మళ్ళీ అనుకుని ప్రతిపాదన సంహరించుకుని 'కోరం' రెండుగా లోగడ నిర్ణయింపించాను. అధ్యక్షుడు వెళ్ళిపోడంతోటే ఉపాధ్యక్షుడు కుర్చీ అలంకరించాడు —ఇంత మొహంచేసుకుని !

ఉ—సరే. గ గజా చూడండి. మొదట ప్రార్థన. 'జన గణమన......'

ని—తెలుగువాళ్ల ప్రార్థనగా మరోటి ఉంటే నయమేమో!

గో—లక్ష ఉన్నాయి. ఉంటేం, తెలుగువాళ్ళందరికీ భర్జించేది తెలుగుంగో నిమిత్తంలేనిదే అనే సిద్ధాంతం మనం మరిచి పోకూడదు.

ఉ—పోనిస్తురూ, గుంటం శేరిగా, అదే కానిత్తాం. అయిన్దానికీ కాన్దానికీ మూర్పెంకుకూ ?

ని—పోనీ, ఎక్కడేనా అందులో 'ఆంధ్ర' రానీండి. వ్యక్తిన్ని బట్టిగదా సంఘం !

గే—అబ్బ ! సంఘంకోసం వ్యక్తి పోతేమండీ ? అదీకాక, పాడేవాళ్ళకి ఇప్పుడు కొత్తఅలవాటు ఎల్లా అవుతుందీ ! బాగా పాడితే ముక్కలు ఎవైతేం ?

ఉ—అది సరే. అల్లానే ఉంచుదాం. తరవాత అధ్యక్ష ప్రారంభోపన్యాసం. సరే. పిదప కార్యదర్శి నివేదిక.

నే—సరే, తయారుచేస్తాను.

ని—తెలుగులోనేనాండి ?

నే—సరిసరి. మనం తెలుగువాళ్ళమని అమోఘుని సంగా ఉండడానికోసమేనా అది ఆంగ్లంలో ఉండడం కర్తవ్యం కదండీ! అప్పుడుగాని నివేదికకి తగ్గ దర్జా, తగ్గ గాంభీర్యమూ ఉండప్ - అని మీరే అంటారు రేపు.

ని—మూర్ఖజనానికి తెలియద్దూ !

నే—ఒక్ఖముక్క తెలియకూడదు.

ని—మరి సభ ఎందుకూ ?

నే—ఇందులో ఏదో ఉందిగోయ్ అని మూర్ఖులు భయపడే టట్టు భాష ఉన్నప్పుడే మూర్ఖులు దణ్ణంపెట్టి ఒప్పుగునేది, తెలుసా ! అందుకని, ఇంగ్లీషునివేదిక ప్రశస్తం. సంస్కృత నివేదిక కుడా పనిజరుగుతుందిగాని ఇప్పుడు కష్టం. తేటతెలుగుని మూడు ముక్కల్లో సంగతి ఇదీ అనిచెప్పండి. 'ఛీత్', ఇదేట్రా' అంటాడు సభకొచ్చిన ప్రతిమూర్ఖుడూనూ !.

ని—అయితే మనసంగతి వెల్లడవడం ఎల్లా ?

నే—మన సంగతియొక్క వయినాలు వెల్లడవవుకాని మన సంగతి ఏదో గభీరమైంది ఉందని వెలడవుతుందిగా !

ని—చిత్తం. మీయిష్టం. నివేదిక యావత్తూ పదిహేను నిమిషాల్లో అయిపోతుందా !

నే—ఇంగ్లీషులో పది నిముషాలే చాలు— నా ఇంగ్లీషు తమకి చెప్పాలా !

ని—తరవాత సభ ముగియచ్చుగా, మరేముంటుందీ !

నే—ముగియచ్చు. కాని కార్యక్రమం ఇంతే అయితే జనం దండిగా రారు. అసలే రారేమో !

ని—అనేక అనవసర జనం ఎందుకూ రావడం ? ఇష్టులు వస్తారు. చాలదా ?

నే—బహిరంగ సభ అని పేరెట్టినా, అంతరంగికులు మాత్రమే అక్కడికి వచ్చి, ఆ వచ్చినవాళ్లుకూడా చెప్పుల్లో కాళ్లెట్టుగుని కూచుంటే, అధ్యక్షుడు నీళ్ళుకారిపోతాడు, సభ 'జయప్రదం'గా అయిందని పత్రికకి పంపడానికేనా వీలుండదు.

మ—ఏదో ఆకర్షణ ఉంటేగాని అంతా రారు. బాలాదిగా అంతా వస్తేనే శోభ. లేకపోతే దాగుడుమూచ్చి లాడినట్టుంటుంది.

ని—'అందరూ విచ్చేయ ప్రార్థితులు' అందాం.

మ—అన్నాసరే రారు. వచ్చినవాళ్ళుకూడా, అధ్యక్షుడు ఎల్లాఉంటాడో చూసేసి, పలుపుల్తో కట్టిపెట్టినాసరే అక్కుండా తెంపుగుని పారిపోతారు.

ని—'జనం' అంటే మీా ఉద్దేశం ఏమిటీ ?

నే—ఉద్యోగులూ, ఆంగ్లోపాసకులూ, విద్యార్థులూ, విద్యార్థినులూ, పిల్లలూ తల్లులూ, కుంకుమమ్మలూ బోడెమ్మలూ- వీరూ బస్తీలలో సభాజనం ! ఆంగ్లశూన్యులు విస్తారం పల్లెలలో సోద్దెంచూడొచ్చే జనం !

ని—వీరందరినీ మన భవనాభరణలోకి ఆకర్షించే నిమిత్తం మనకి నిమిత్తంలేని కార్యక్రమం ఇంకా ఉండాలంటారా?

నే—ముఖ్యంగా ఉండాలి!

ని—మన వ్యవహారాలు చూసుకోడానికీ మన బాధ్యతలు ఎంతవరకూ నిర్వహించామో నివేదించడానికీ వీరందర్నీ పోగు చెయ్యడం ఎందుకూ? పత్రాలు పలుకుపులు చాలవూ?

నే—మీకు ఆంధ్రాభిమానం లేనట్టుందే! అడ్డంగా వాదిస్తూన్నారూ?

ఉ—కొన్నికొన్ని ఆకర్షణాలు ఉండాలండీ నిరంతరం గానూ! మీరు రెరగరులెండి. నె నర్శించీ అల్లానే వస్తోంది. వాదన క్రియ తెలిసినంత హూత్రాల్ని ప్రతివాళ్లోనూ వాదనకి చోరపడడమేనా! తగ్గండి.

గో—అల్పాహారం పెట్టించండి. అంతావస్తారు.

ఉ—ఇదా తమ సలహా! వేరే అడగక్కర్లేదు.

నే—చందావసూళ్ళు నిత్యఖర్చుకి చాలక ఛస్తున్నాం. మూకజనానికి అల్పాహారాలు కుడానా?

గో—అయితే తమరే సెలవివ్వండి.

గో—దిగ్దంతుల్లాంటి శాస్త్రపండితులున్నారు. వార్ని సశరీరంగా రమ్మని పిలిపించి జనానికి బోధ చెయించండి.

నే—అంతమందిలో బోధ ఎల్లాగండీ? ఒక మూర్ఖుణ్ని కూచోపెట్టి బోధించేటప్పుడే గురువు చెవ్వుత్తూంపి చేతులో పెడ తాడుగదా, సలబై మందిని కూచోపెట్టి బోధ చెయ్యడం

చూస్తున్నాంగదా, ఒకే క్షణంలో మహాప్రజకి బోధ చెయ్యడం ఎలా ? బోధనవాసన కొట్టగానే వక్తని దిగు దిగు అని లేచి డీ కొడతారు.

గో—అయినా సరే సమస్థుల్ని తెచ్చి బలవంతాన్న ఉపన్యాసాలు చెప్పించి మూర్ఖసభ్యుల అజ్ఞానం పోగొట్టి దేశం యొక్క, అనగా నగరం యొక్క, అనగా ఆసభ యొక్క సాంఘానిక జ్ఞానాభ్యున్నత్తిం లేపగొట్టాలి. ఉపన్యసించేవాడు వేదికమీంచి దిక్కుపోతే సరీ!

నే—దక్కపోతే ధరా సేస్తారు.

గో—పోనీ, మరి ఇతర ఆకర్షణాలు ఏమిటీ? మీరూహా కళలా?

నే—అవును. లలిత కళ లున్నాయి. కాని వాటిల్లో చెవికి తగిలే కళలు మాత్రమే సభకి మరీ తాజా!

గో—మన తర్జనభర్జన సోదరుల గానం పెట్టించండి.

నే—వాళ్ళ గాలిపాట సభకి చాల్తుందా?

గో—చాలకపోతే చందా వెయిద్దాం.

నే—అది కాదయ్యా! వీళ్ళపాట సామాన్యప్పాట! అది తెగ ఎరుగుదురు గనక సభ్యులు ఆ గానం మెచ్చకపోతే?

గో—పోలీసుల్ని కాపలా వేసి, మెచ్చుగునేటట్టు లాటీలతో తాళం వెయింతాం.

నే—జనం లేచిపోతే?

గో—ఆవరణ గోడ దాటి వెళ్ళిపోడానికి అణా అణా

టిక్కెట్లు పెడదాం.

నే—ఇంతే మీ సలహాలు.

ని—గాత్రపాటా, యంత్రమా మీరనేది?

నే—యంత్రమయేది గాత్రమయేది లోగడ ఎంతో కొంత మందిని ఆకర్షించి ఉన్నవాడు— ఎంతో మొహమాటం ఉంటే గాని ఊరు కేరాడు. ఉల్నాగా వస్తేగాని మనకి 'జయప్రదం' కాదు. పోనీ వార్తకుణ్యానికే వచ్చి పాడేవాళ్ళని ఒప్పిగుందాం అంటే, అప్పుడుకూడా మద్దెల ఫిడేళ్ళలాంటి పరికరాలకి బోలె డివ్వాలి; వచ్చిన జనాని కందరికీ 'క్లోరోఫారం' ఇవ్వాలి.

ని—అయితే ఈ మధ్య భరతనాట్యం ఊరేగింపులు పెట్టించండి.

నే—అందునిమిత్తంకూడా ఖర్చు తప్పదు. అదీ కుదరదండీ!

గో—ఏదీ కుదరకపోతే, ఎందుకయ్యా నీకీ కార్యదర్శిత్వం? శ్రమ మరోళ్ళకీ పేరు నీదీనా? ఏ ఖర్చూ కూడదూ? నీసొమ్మా కాదే. సంఘావసరమైన ప్రజ్ఞగల వ్యక్తిని సంఘం పోషించక పోవటం అట్లా ఉండగా, ఆప్రజ్ఞ నేర్చినందుకు శాశ్వతంగా త్యాగంకూడా వాడే చెయ్యాలనా ఆ రెండూ లేనివాళ్ళ వాదన!

నే—కార్యదర్శికష్టాలు తెలుసుగుని మరీ మాట్లాడండి. మీరు కానీ వసూలు ఇవ్వలేదు సరికదా,...

గో—చిత్తం చిత్తం. తమరు అప్రస్తుతాలు రానీకండి. చాలామట్టుకి వెళుతుంది.

ఉ—స్వామీ, అసలుసంగతి చూడండి. నాకు అర్జెంటు పనుంది. పోతాను.

గో—నాకు అర్జెంటుపని ఎంతమాత్రం లేదుగాని, నేనూ పోతాను. మొదట కాఫ్యూ పట్టుకోను, తరవాత నేరూ జార్రుకోను.

(అని వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. మహాజనుడుగారూ, పరంజనం గారూ, నేనూ మిగిలాం.)

నే—ఏమయ్యోయ్, మీరేనా ఉండి ఈ సృష్టికార్యక్రమ నిర్ణయం తుదనెగ్గించాలి.

మ—పోనీ మనవాళ్ళచేత ఏదేనా నాటకం ఆడించండి, జనం విరగబడివస్తారు.

ని—నిజమేనండి. మనం విద్యావంతులంగనక, చక్కటి సంస్కృతనాటకం కట్టించండి. బరువుకి బరువూ ఉంటుంది, ప్రతిష్టకి ప్రతిష్టా ఉంటుంది, ఆనందానికి ఆనందమూ ఉంటుంది, ఒకవేళ మన యత్నం పాడై ప్రదర్శనం ఎంతో ఏడిసినట్టున్నా సరే 'శాకుంతలం' లాంటిది ఆడాలంటాను. చావు తప్పనప్పుడు సరియైనవాడి చేతులో చావమన్నాడు.

నే—నిజమేగాని, మనకి మాటలు తెలియద్దూ, నోరు పెగలద్దూ ?

మ—అందుకని, అభినయం ఎక్కువచేసేసి, మాటలు భాషా తగ్గించేసి, ఆ కాసినీ తెలుగు లిపిలో రాసేనుగుంటే! మూణ్ణిమిషాల్లో ఆడచ్చు ?

నే—ఆడచ్చు. మీరు దుష్యంతుడు వేస్తారా?

మ—బాబో, అదేమిటండోయి, నేను మాఅమ్మాకి ఒక్కణ్ణే కొడుకునిగుడాను.

నే—సంస్కృతనాటకాలు రెండుమూడు హృద్యంగా ఉండేవి ఉన్నా అసలు సైం లేదండీ! విన్నారా! అదే అసలు ఇబ్బంది. అగోటీనూ, ఇంకా తంటాలుపడి మనం చివరదాకా ఆడినా, నూటికి సామాన్యుడికి అది తెలియదు.

గ—అయితే, మనం ఇంగ్లీషువాళ్ళం గనక ఆంగ్ల నాటకం కడితే, చుట్టుపక్కలనించి ఆంగ్లేయులుకూడా వస్తారేమో!

నే—మహాశిగా వస్తారండీ, వచ్చి మరి నెళ్లగుకడానూ! కాని మనకి మాతృభాషాభిమానం లేదని ఎవరేనా అనుకోగల్రు గనక ఇంగ్లీషు మనం మానాలి. సత్తా లేక కాదు, టకటకలాడించెయ్యగలం! తెలుసుగోలేని వాళ్ళుకూడా మెచ్చుకుని నారీ పోతారు.

ని—మన కెవరికీ హిందీకూడా రాదుగనక. పోనీ, తెలుగు నాటకం ఏదేనా తియ్యండి, మరి గత్యంతరం లేదు.

నే—అదే నాకు తోస్తోంది. ఒక వెయ్యి తెలుగునాటకాలున్నాయికాని నాబోటిగాడు వేషం వేద్దాంఅంటే మంచిది ఒకటీ లేదండీ.

గ—పోనీ ఒఖ్ఖ ఆదర్శనాటకం మీరు రాసిపారేసి, తయారుచేసిపారేసి, ఆడేసిపారేసి, ఊరుకోకూడదూ?

నే—నిమిషం. నేను నాటకం పుర్రకాల్తో రాసేస్తాను. కాని

యుద్ధం మూలాన్ని సందేహిస్తున్నాను.

మ—అదే చిక్కొచ్చింది. పోనీ రాయద్దు. పాతది ఏదేనా తియ్యండి. పద్యాలూ రాగాలూ లేకపోతే ఆ నాటకాన్ని తంపతెయ్యాలి, చూసి మరీ తియ్యండి. మీరు పాడగల్రుగా అన్నట్టూ!

నే—పాడతానుగానండీ, కళాదృష్టితో పాడతాను, వినేవాళ్లు కళాయిదృష్టితో విని, మన్ని నృత్తినటుల్తో పోల్చి, హేళన చేసి చెప్పులు గిరవేస్తారు.

ని—ఒఖనాటికి గిరవెయ్యరు. ఇప్పుడు చెప్పులు చాలా ఖరీదు. తెలుసునా?

మ—అయితే మన సభ్యులింకేమందున్నారు. ఒఖ్ఖ రాగ నాటకమేనా ఆడలేరుటండీ! రాగనాటకం లేకపోతే జనం ఛస్తే రారు. సుప్రసిద్ధ రాగనటుల్ని వచ్చి, ఉచితంగా, ఒక్క అరగంట, ఏదేనా ఆడిపొండన్రా అంటే రారూ?

నే—వస్తారు. మీరు ఎన్ని వందలు ఇస్తారు పెట్టుబడికి?

మ—నేను ఉచితం అన్నాను.

నే—నేనూ అంతే అంటున్నాను. వందలు రాకపోకల ఖర్చుల నిమిత్తంమాత్రమే! ఆడేది ఉచితంగానే!

ని—పోనీ వచననాటకం ఆడిచూస్తేనండీ!

నే—తద్దినంలా ఉంటుంది.

ని—అందుకనే! వార్షికం అన్నా తద్దినమేగా!

నే—ఇన్ని కళలు తెలిసినవాళ్ళం, మనం వచననాటకం ను

తరామూ ఆడకూడదు, మన పవిత్రసమాజంగడ్డమీద అటు వంటి పని జరగనివ్వకూడదు. తెలుగు వచనమ్మోహానికి నాటకం ఏమిటండీ, బోడికి పిగ్గులాగా!

మ—పోనీ ఏదేనా పొట్టినాటకం ఆడితే!

నే—మనం అంతా పొడుగేగా! పైగా, జనం ఇంకా పొడుగు ఎగిరితే గాని పొట్టినాటకం అనుకోలేరు. పొట్టినాటకాని కిప్పటి జనం బలాదూర్!

ని—కార్యదర్శీ! నువ్వే సమర్థుడవయ్యా! ఏదో కార్యక్రమం చూడు. జనాన్ని ఆకర్షించడానికి ఏవేనా ఉపన్యాసాలు పెట్టిస్తే!

నే—పెట్టించానచ్చు, పద్యాలు చదివించావచ్చు.

మ—వెనక పీష్వానారాయణరావుప్పుంటివి ఉండేవి, అటువంటి ఫార్సు ఏదేనా ఆడిస్తే! ముతగరకంఫార్సులు లక్ష ఉంటాయి వెధవ్వి!

నే—నే చెప్తాను వినండి. ఉపన్యాసమూ, కావ్యపఠనమూ ఫార్సూ—ఈ మూడూకూడా మాటలతో పన్లే అనగా విలువ శూన్యంగా గలవి, గనక మనకి ఖర్చు లేనివి. దేశంలో ఉపన్యాసకులు రకరకా లున్నారు. శూన్యవిషయంమీద ప్రసంగించేవాళ్ళూ, నియమితవిషయం పుచ్చుగుని అది తప్ప తక్కిన, లోకమంతా ముచ్చటించేవాళ్ళూ, విషయం నిమిత్తమాత్రంగా పెట్టుగుని స్వంతదస్తరం విప్పేవాళ్ళూ, తమరు చెప్పే గొప్పవిషయాన్ని స్వీకరించిన సభని చూసి కోపగించేవాళ్ళూ—ఇల్లాగా.

వీళ్ళలో అనుభవం అయినవాళ్లు రైలుఖర్చులు ముందు పంపిస్తే గాని రారు. తెలివిలేని కార్యదర్శులు అల్లా చేస్తూంటారు. నేను అల్లాంటి పని చెయ్యను.

ని—మరి?

నే—"నీవంటివాడు ఆంధ్రంలోనూ, భూమిమీదా కూడా లేడూ! నీ ఉపన్యాసం మాఊరిదాకా ప్రవహించింది. మేం అందులోనే స్నానం రోజూనూ! నువ్వు వచ్చేదాకా ఈ ఊరంతా ఉపోష్యాలుంటారు. పాపం మూటకట్టుకోకు!" అని అతడిమీద కవిత్వం చెబుతూ రాస్తాను. వచ్చేస్తాడు.

ని—వచ్చి ఖర్చుసొమ్ముకి పేచీ పెడితే?

నే—పెట్టడు. వాడూ చదువుకున్న ఆసామీ కదా! మనంత బరితెగి వీధిని పడతాడా? లోపల ఏడుచుగుంటూ, పని చేసి పోతాడు. ఒకవేళ నోరుచెడి అడిగినాగానీ "ఉత్తరంలో రైలుఖర్చు ఇస్తామని ఉందిటయ్యా! బుద్ధిలేదుటయ్యా నీకూ? ఈమాత్రం త్యాగం లేందే ఎవడికొచ్చాలయ్యా నీ చవటోపన్యాసం. ప్రజ్ఞ నీకు ఉందని నువ్వు కనిపెట్టడంతోటే సంఘం నిమిత్తం అది ధారపొయ్యద్దుటయ్యా! నే చెప్పినతరువాతేనా నేర్చుకోవచ్చునే స్వార్థత్యాగమూ!" అని మనం కొంచెం జోరు చేస్తిమా, నోరు మూసుకుని రోడ్డుచ్చుకుంటాడు. వాణ్ణి మరి పిలవం. ఇల్లా పడగొట్టేగా వందలాది మైళ్లనించి నేను మొత్త మొత్తటి ఉపన్యాసకుల్ని మన సమాజానికి తోలుకొచ్చింది! కాని, యిప్పుడు, గట్టివాళ్ళు ఖర్చులు లేందే వచ్చి చేతిచమురు

భాగోతం కట్టరు.—అనగా ఉపన్యాసం కక్కరు.

ని—సరే. ఎవర్ని స్థిరపరుస్తారూ!

నే—నా దృష్టిలో ఇద్దరున్నారు. వాళ్ళిద్దరుకూడా కొత్తగిత్తలే. ఒకడు ఖండాంతర పరిశ్రమలగురించీ, రెండోవాడు లోకాంతర కవిత్వం గురించీ 'గంభీరోపన్యాసాలు' 'జయప్రదంగా' ఇస్తామని ఊటలూరుతున్నారు. వాళ్ళకి ఛాన్సు ఇద్దాం.

ని—సరే. కావ్యపఠనం?

నే—ఒకతను రాత్రివచ్చాడు. తొమ్మిదణాలకాపీకి బేరం స్థిరపడచ్చు.

ని—తొమ్మిదణాలు ఏమిటి?

నే—అతని పద్యాలు పావుగంటసేపు మన బహిరంగ సభలో అతనే చదవడానికి మనం తొమ్మిదణాలు ఇస్తే, ఆంగ్లకవి ఒకడన్నట్టు, అతను మన సమాజానికి అర్థరూపాయి బహుమతి ఇస్తానన్నాడు.

ని—మీరేమన్నారు?

నే—తొమ్మిదణాలు ఇమ్మన్నాను.

ని—ఎందుకూ?

నే—నిర్వాహకసభ్యుల్లో ఒక్కొక్కడికి ఒక అణా తేలిగ్గా పంచడానికి వీలుపడుతుంది. అతడు ఒప్పుకున్నాడు.

మ—ఇంకా ఎవరైనా అల్లాంటి పద్యకర్తల్ని తనతో తీసుకురమ్మనండి. పోనీ ఆ రేటుచొప్పునే సమ్మానిద్దాం, వాళ్ళని కూడా!

ని—అతడు పాడతాడా?

నే—ఆ. కాని ఆ పాట వినపడ్డంతమేర గ్రహబాధలు తొలగుతాయి అని భయం!

ని—అయితే పద్యస్వారస్యం యావత్తూ ఒక్క దెబ్బకి జనానికి తెలుస్తుం దంటారా?

నే—తెలియదు. అందుకనే, అటువంటికే, ఆంధ్ర మహాజనం మెచ్చడం అని చెప్పానుకదండీ. ఈ మహాజనానికి అల్లా మెచ్చడం అలవాటైపోయింది.

ని—దానికేం ఫర్వా? అటువంటి అభిప్రాయం జనంలో కలిగించవలసింది?

నే—ఉండే అభినయమేమిటీ—అందుకు వార్తిరుంది. అనగా తెలియకుండానే మెచ్చడం. అదే నవీనమైన ఒక ఆంధ్రకళ!

ని—తెలుసుకునే కూడా మెచ్చుకుంటారే నేనూ! అప్పుడుగాని మెప్పేమిటీ!

నే—తెలుసుకునా? నా ధారణసభ్యుణ్ణి ఎవణ్ణేనా పెట్టుకుని "ఏమిటి ఈ పద్యతాత్పర్యం" అని అడుక్కోండి. "నాయిష్టం నువ్వెవడవ్, కనుక్కోడానిక్!" అంటూ కోప్పడతాడో లేదో! సభలో అల్లా అడగకుండా అని ప్రతివాడికీ ధైర్యం. 'ఓహో' అంటే తీరిపోతుందని మెచ్చుకుంటున్నారట, దెబ్బలా ఏందుకని— నేను చాలామందిని తరవాత కనుక్కుంటే చెప్పారు.

ని—తేగభోజనం పెట్టేవాడు భోక్తల ఎదటికి స్వయంగా వచ్చి 'పదార్థాలు' ఎట్లా ఉన్నాయండీ అంటే, "దివ్య చకోరం

గా ఉన్నాయి, స్వర్గతుల్యంగా ఉన్నాయి, ఫస్టుక్లాసుగా ఉన్నాయి" అంటూ రేగాని, తింటూ మరోమోస్తరుగా మాట్లాడతారా? అదే పూటకూళ్ళ సనిండి—అనగా టిక్కట్టు పెట్టండి, అప్పుడు యోజనాలు అడగాలడగడు, అడక్కపోయినా భోక్తలు ఊరుకోరు!

మ—అబ్బ! చాలా ఆలస్యం అవుతోంది. ఠక్కుమూలి ప్రహసనం ఏదేనా ఓటి ఆడిస్తూనూ, అక్కడితో సభ విరగడై పోతుంది, తీరిపోతుంది!

ని—ప్రహసనం నీచం కదా! అందులో పాషండులూ చోరులూ పాత్ర లుండాలిగావునే! అప్పుడుగాని నవ్వు వస్తుందా మరి? ఏమబ్బా, కార్యకర్త!

నే—మీరు చెప్పేది 'సంస్కృత' ప్రహసనంగావును! అది కాదుగా ఇప్పుడూ!

మ—ఏమైతేం, నవ్వు వచ్చేది ప్రతీదీ నీచమే అంటాను! మీరు ప్రహసనాల్లో వేషం వేశారుగా! మీరే అభ్యాక్తి ఏటిలో చెప్పండి.

నే—చిత్తం. నేనన్నమాటేమిటి, అడ్డమైనవాళ్ళూ ప్రహసనంలో వెయ్యొచ్చునండి. నీచత్వానికి తయారీ ఏం కావాలి?

ని—అంత వీలా?

నే—అవునండి. ఇందులో పాట అవసరంలేదు, కవిత్వంలేదు, తాళంలేదు, మేళంలేదు, వేషంలేదు, పాట్టు రానక్కర్లేదు.

ని—అదేమిటీ! మరెల్లా?

నే—పద్యాలైతే మనం మధ్యమధ్య ముక్క సర్దలేంగాని, ప్రహసనంలో మన స్వంతముక్కలూ స్వంతపైత్యమూ, మనం హాస్యం అనుకున్న వికారచేష్టలూ తిట్లూ, సంబోధనలూ కలిపేసి మాటలసంపుటి అప్పటిదో, పూర్వపుదో తెలియకుండా మొత్తంమీద పనిచెయ్యడానికి అవకాశా లున్నాయి. ప్రతీచోటికి కర్తఛస్తాడా! ప్రహసనం పట్టిచ్చిందా, మనదే ప్రయోజకత్వం. పోయిందా, కర్తని తిట్టిస్తాం.

మ—ఎవడేనా ప్రహసనం రాయడంలో టే నీచుడు. సత్తా ఉంటే గొప్ప వేమన్నా రాయాలిగాని, అశ్లీలపు తుక్కుముక్కలు పోగుచెయ్యడానికి తుంటరి ఎవడైనా సరిపోతాడు.

ని—అల్లాంటి ముక్కలన్నీ కంఠతా పట్టి రెండుమూడు సార్లు మన కార్యదర్శిగారే వేషం వేశారుట, అట్టే తిట్టకండి. వీరు అంతకంటె నీచులని అర్థం అవుతుంది.

నే—ఎంతమాత్రం కాదు. నేను ఆకర్తతో చెప్పకుండా గుప్తదానం మంచిదిగనక, అతని ప్రహసనాల్లో వేసింతరవాత కర్తముక్కలయొక్క నీచత్వం పోయి, నామూలాన్ని గౌరవం హెచ్చింది ఆముక్కలకి.

ని—కదందిక్కు ఏదీ లేకపోడంవల్ల జనాన్ని ఆకర్షించడానికి మనం ప్రహసనం తీసుగుంటున్నాంగనక, మరి యాగీ మాని, ఆ ప్రయత్నం ఏదో చెయ్యండి. జనానికి గానమేనా ఉండాలి, హాస్యమేనా ఉండాలి. సార్వత్రికమైనవి మరి అట్టే లేవు.

నే—గానానికి డబ్బు పొదుపు లేం. దిక్కుమాలి హాస్యానికి సామాన్యగౌరవం లేదు. మనం విద్యాధికులం దాన్ని చేపట్టడమే దాని జన్మకి మహాదశ! మనం ఇస్తున్న గౌరవమే దానికి వెయ్యి వేలు.

మ—సరే. కొందరు ఉపన్యాసాలూ, కాన్వకేషనమూ, ఒక నీచపు హాస్యా—ఇవన్నీ మాట జనాన్ని ఆకర్షించడానికి మనం నిర్ణయించుకున్న శబ్దకళలు.

నే—చిత్రం.

మ—సరి సరే. కార్యక్రమం పూర్తిచేసి, అచ్చుకి పంపెయ్యండి.

నే—సరే. అప్పుడేనా. అధ్యక్షుడి మాట తేల్చుకుని మరీ యిస్తాను.

తరవాత సంచి కంగారు యావత్తూ నాదే అయింది. అల్పాహారాల ఏర్పాటు, డిన్నర్ ఖంజాయింపు, సభలో కూర్చోడానికి కట్టుదిట్టాలు, అధ్యక్షుడి వసగుంచీ, ఆశ్రయించిన కన్యల్ని ఉపన్యాసకుల్ని ప్రణాళికలో జొనపడాన్ని గురించి తంటాలు— ఇల్లాంటివన్నీ నామీదే నిల్చిపోయాయి. ఇవన్నీ ఓ ఎత్తూ, ఆ మాయధారిప్రహసనం ఓ ఎత్తూ అయింది. నేనందులో వెయ్యక తప్పింది కాదు. ఆడవేషానికి మొగాడు కుదరక స్త్రీవచ్చే ప్రహసనం పోనుకుని అయిదారు వేషాలుండే ఓ తుక్కుప్రహసనం తీశాం. మా బృందాన్ని కేకేశాం. నామనట్టు, నటయోగి, హాస్యార్ణవం, హాస్యవానరం, నవ్వురేడు మొదలైనవాళ్లని. వీళ్లకి

నాకూగుడా ఫార్సులో ఉండగల తుక్కు మాటలతో లెక్క లేదు. నా మాహాత్మ్యం వల్ల జనం నవ్వేస్తారు. నాయనట్టు హాస్యకర్త గాసిన వంకరమాటలకి తగిలిణిపట్టి నుసుపుచేసి నవ్వించే జీనియస్ కాసి, ప్రాప్త గాదు, చేష్ట లేదు, చేత కాదు. నటయోగిది యావత్తూ ఇంగ్లీషునవ్వులట, అతడు పల్లెటూళ్ళన్నీటా పట్రలన్నీటా పడి ఫార్సు ముక్కలు మాటొట్టుగుని కప్పలూ నుడెల్లూ లాగే శాడు. హాస్యార్ణవం ఎప్పుడూ ఇవతలకూడా నవ్వించే మాటలు చెబుతాడుగనక, అతనికి హాస్యే అక్కర్లేదు. హాస్యనానగం మొహంకేపి చూస్తే వొత్తిప్పుడుకూడా నవ్వుతూన్నట్టు కనిపించడం వల్లనున్నా, అతనికి కోపం వచ్చేటట్టు మనం తిట్టినప్పుడు అతడికి మరీ నవ్వుమొహం పుట్టడంచేతనున్నా, అతణ్ణి తెగతిట్టడానికి ఒక మనిషిని పెడితే చాలు అతడి దంతా నవ్వే. నవ్వు గేషు ఎంత మాత్రం గానం రానివాడవడంచేత, హాస్యానికి నిధి అని పేరు పొందాడు. ఇంకా ఇవతల నిత్యకృత్యంలో బూతులు మాట్లాడేవాళ్లనీ, తోరణాలు తెంపేవాళ్లనీ మేం అవసరాన్ని బట్టి ఉపయోగించుకోడానికి నియమించుకుని, ఎంతమంది కూడితే అంతమందితో రిహార్సల్సు వేస్తూ, పేలవంగా ఉన్నట్టు మాకు తోచినచోట్ల మాటలు లాగేస్తూ చాలాశ్రమ పడ్డాం! నాకు వీలైనప్పుడల్లావెళ్ళి నేను మా అధ్యక్షుడితో పరిస్థితి చెబుతూండే వాణ్ణే గాని, మా కార్యనిర్వాహక వర్గం మళ్లీకలియలేదు. కార్యక్రమం వెయించేశాను. లండన్ దిగుమతీ అయినడాక్టర్ అఖండ్ గారు అధ్యక్షుడు, ఎ. బి. ఘున్, సి. డి. ఖర్ లు ఉపన్యాసకులు,

సవాంక బిరుదకవిగారి కావ్యపఠనం, చివరకి ఫలానా ఫార్సు అని
మాత్రం రాశాం-ఆ పేరుతో ఎవ్రైనా సరే ఆడెయ్యచ్చునని.]

వార్షికంరోజు వచ్చింది. 'జయప్రదంగా' జరిగిపోయింది.
జనం చాలామంది వచ్చారు. చోటు చాల్లేదు. అబ్బో! స్త్రీలూ
వచ్చారు. నాటకాలు పోయాయికాదూ! ఇక్కడ మేం తేరగా
ఆడేవాళ్లం దొరికాంగా! మొదట కార్యక్రమం ముసుగుముసుగు
గా ఉందికాని, క్రమేపీ తెరిపిచ్చింది. ప్రహసనం రాకుండానే
నవ్వుతోచ్చారు. అసందర్భాలు జరిగినప్పుడు నవ్వేశారని మా
అయిష్టులు అంటారుకాని, రాబోయే ప్రహసనాన్ని తల్చుగుని
అని నే నంటాను. నాకు ఓ మెడ లిచ్చారు. వద్దంటే విన్నారు.
కారు. నటయోగికి నామీద కోపం వచ్చింది. నామనట్టు ఉరేట్టు
గుంటానన్నాడు. అయినాసరే నాకు మెడల్ ఇచ్చారు. మొర్నా
డుఊళ్లో ఒక మహారాజు ఈ ప్రహసనంలో అశ్లీలా లున్నా
యి, మర్యాదస్తులువినచ్చునే గాని ఆడకూడ దన్నాడు. అశ్లీలా
లెక్కడ అని అడిగాం. అంతటా అన్నాడు. నమస్కరించాం.
తనురాలేదు, అల్లాఅని విన్నా నన్నాడు. కొన్నిచోట్ల చప్పగా
ఉందని మా మేలుకోరేవా రన్నారు. హాస్యకర్త ముక్కలవే అని
మేం అనేశాం. కొన్నిచోట్ల జోరుగా ఉందన్నారు. ఆ స్థలాలన్నీ
మా స్వరచనే అని చెప్పేశాం. తరవాతరోజు పత్రికలో డాక్టర్
అఖండ్‌గారి అధ్యక్షతకింద మా సమాజవార్షిక సభ 'జయప్రదం
గా' జరిగిందని పడింది. అంతటితో అయిందనుకున్నాను. ఒక్కొ
క్కటిచొప్పునే వస్తూండే బిల్లులు చెల్లించుగుని బయటపడడం

ఎల్లానా అని చూస్తూండగా, ఒక ఉత్తరం వచ్చి, నా మనశ్శాంతి అంతా పాడుచేసింది. నానాశ్రమలూ పడి, మేం, పోనీ అని జాలి పడి ఓ ఫార్సు ప్రదర్శించాం అన్నానే, ఆ కర్త దగ్గిర్నించి! తన ఫార్సుట, తనకే హక్కుందిట, ఇంతోటి హక్కూ తనతో చెప్ప కుండా పబ్లిగ్గా అది ఆడి మేం భంగపరిచాంట, మాది నేరంట ! మొదణ్ణించీ అనుకుంటూనే ఉన్నాను. ఆ ఫార్సు అసలు తుక్కు రకం. కడంవాళ్లు పట్టిస్తారుగాని, లేకపోతే, అంత నాసిరకం నేను తలపెట్టను. ఎంతమంది ఫార్సుగాళ్లు నాకాళ్లమీద పడ్డారూ త మవి ఆడమనీ! వాళ్ల పేరు నిలిచేటందుకు వాళ్లవి మానేసి' నాకు నచ్చినవాళ్లవి వాళ్లతో చెప్పేదేమిటని ఆడేసి- ఈరీతిగా రచయి తల్ని అందర్నీ నిత్యముగౌరవిస్తూనే ఉంటాను. వీడికేం వచ్చిం దో ! ఈ మాటు కార్యక్రమంలో వెయ్యకుండా పబ్లిగ్గా ఆడిస్తా ను, ఎవడు చూడొచ్చాడూ వీడివి ఆడద్దని ప్రచారం చేస్తాను. దూరపు ఊళ్లల్లో ఆడొస్తాను! వెనకాలే వస్తాడా? పాండిత్యం లేని ఈ మాటలు వాడి ముత్తాతమూటట: పైగా, మేం ఏమి బావు కున్నాం చెప్పండీ, ఇంకోళ్లని ఆనందపరచడానికేకదా మేం తీసు గుంటూ, అతడికి ఇంత ఏడుపెందుకు చెప్పండీ ! మేం ఏమీ లాభం పొందలేదే: నీచత్వంఅంటే ఇల్లా ఉంటుంది. కష్టపడి ఉన్నానేమో నాకు ఒళ్లు మండి పోయింది. తక్షణం మాసటప్రం దాన్ని, మహాజనుణ్ణే కేకేశాను. అప్పుడే నిరంజనంకూడా వచ్చాడు. ఆ ఉత్తరం అందరికీ చూపించాను.

ని—ఇది చిక్కేనండీ! అతడికి రాయకపోయారా.

నే—ఇదోటా ! నేను లోగడ మూడుసార్లు ఆడాను. అప్పుడు ఏమయ్యాడు వీడూ !

ని—ఆ సంగతి అతనికి తెలియదేమో!

నామ—నేను గోలెడుచోట్ల వాక్యాలు దిద్ది వాటికి మెరుగు పెట్టి అందులో ఏ కోశాన్నీ స్ఫురించని హాస్యచేష్టలు చేసి, చచ్చి చెడి జనాన్ని నవ్వించాను. అంత శ్రమా పడితే నాట నేరమా? వీడా అల్లా అనడం !

నట—నేను ఇదే ఆడి మెడల్పుకూడా పుచ్చుకున్నాను. ఇల్లా అని తెలిస్తే ఈ దిక్కుమాలి ముక్కలు కంఠతా పట్టక పోదునే? ఛీ, జిహ్వా కాలిపించుగుంటా !

ని—తొందరపడకు. ఎక్కడని కాలిపిస్తావ్ ! నీపెదివి మొదలు గుండెవరకూ ఆ దిక్కుమాలిన ముక్కలు వ్యాపించిఉన్నాయి.

నట—ఏడిశాయి.

నే—ఆ రచన అతనిదిట.

నట—ఏడిసింది ! ఇందులో ప్రతిముక్కా చెత్తరకపు నిఘంటువులోకుడా ఉంది. రచన వాడిదేమిటే ?

నామ—చాలామాటలు నిఘంటువులోకుడా లేవు. కుళ్ళిపోయిన పాతఫక్కీ బజారు సరుకు. అధముడుకుడా ఇంతకంటె అరిందాగా రాయచ్చు.

నామ—నే నల్లాంటి ఫార్సులు యాభైరాస్తాను ఎడంచేత్తో.

నట—నేను రాసి ఎవళ్ళకీ చూపించను, లాగేస్తారు.

నామ—అసలు ఇతర ప్రహసనాలు లక్ష ఉన్నాయి. ఇదే

ఫార్సు. బోడిఫార్సు !

ని—అల్లాంటప్పుడు, ఈ చవటమాటల ఫార్సే దిక్కుగా మీ రెందుకు బయల్దేరారయ్యా ?

నాయ—మా మంచితనం కొద్దీనూ ! వాడిపేరు కొంచెం ఈ ప్రాంతాల మూఢుల్లో ప్రచారంచేసిపెడదాం, అహోరిస్తున్నాడని.

ని—మీతో అహోరించాడా ?

నట—లేదు. మేం జాలివెయ్యగానే, ఆగలేం ! వెంటనే సత్కరిస్తాం ! మేం ఏమీ విలువ కోరలేదే ? వాడిదేగా పేరూ ?

నే—ఆ పేరు అందరికీ తెలుసునుగదా, ఇంకా వేస్తే ఓఘాయిత్యం, పైగా కాగితంకరువురోజుల్లో జాగా కుశలం అని చెప్పేసి కార్యక్రమ పత్రాల్లోకుడా అతని పేరు మేం రానియ్యందే ! జనం ఒక వేళ ఆటని తిడితే, అతడిపేరు మరుగ్గా ఉండడం మూలంగా అతడికి ఎంత నయమో తెలుసా !

ని—అతనికి మీరు మొదటే రాయవలిసింది. మనం అర్హులమో అనర్హులమో అతనికి తెలియద్దూ! పాడైతే?

నే—అందుకనే కాదుటయ్యా, అతని పేరు లాగేసింది ! ఎవడేనా ఆ బుక్కు చదివి వస్తాడేమో అనేభయంచొప్పునా !

ని—హక్కు పోదులుకోమనడం న్యాయమా !

నే—ఉందని స్పష్టంగా అతడేడవ వద్దుటయ్యా! ఆమాటల అస్తి వాడిదనీ !

ని—అల్లా ఉంటుందే !

నే—లేందే !

ని—మీరు చదువుకున్న వాళ్లు గదా అని ఊరుకుని ఉంటా రు. "సర్వ స్వామ్యసంకలితం" అని ఉంటుంది.

నే—ఓరి దాని మొహంమండా! దాని అర్థం ఇదా !

ని—అయిఉండాలి కొంతవరకు. నేరాలూ శిక్షలూ ఎందుకు, మీరు కృతజ్ఞతకోసం కూడా తెలియపరచవచ్చును గదా— అనుభవం గల విద్యావంతులు!! కర్త మాటలవల్ల నటుడు పుడతాడు. మీరు ప్రత్యక్షం చేసే ఆనందం గురించి వినడానికి కర్త తగడా ?

నే—సరే, యిప్పు డేమిటంటారు ?

ని—మామూలుప్రకారం చేసెయ్యండి. ఊరుకోమనండి. ఖర్చులేని పనేగా !

నే—సరే. మీరు రాయండి. చెప్తాను క్షమాపణ.

ని—రాస్తాను. "కర్తకు—' జమే. మీరు ఏడవవద్దు. ఏం చేస్తాం? మీకు గౌరవం తేవాలని మేం పడ్డ శ్రమకి మీకు చూ పిన కృతఘ్నతవల్ల రోజులు ఎల్లాంటివి వచ్చాయో మీరు చూ పించారు! ఇష్టులమీద ఎవడేనా ఈ పని చేస్తాడా? మీ యందు ఎంతఅభిమానం ఉండడంచేత మీ పేరు నోటీసులో లేకుండాచే శామో మీకేం తెలుసూ !కొద్దివాళ్ళ పేర్లుమాత్రమే అందులో వేసి, గొప్పవాళ్ళవన్నీ తీశేశాం. అందుకని మీ పేరు దాన్లో లేదు. అదికాక, మాకు మరో దిక్కు—లేక మీ దిక్కు—మాలిమాట లు ఆడుతున్నాం అని మొదట్లోనే మీకు రాసి ఉండవలిసిందే.